RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :213 ఆదివారం , సెప్టెంబర్ 23, 2025, పేజీలు -20 వెల :5/-



# పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది



-కవులు, కళాకారులతోనే తెలంగాణ సాకారం
-ఉద్యమకారులను నాటి పాలకులు విస్మరించారు
-చదువుకోని అందెశ్రీ రాష్ట్ర గీతం అందించిన ఘనుడు
-ఆయన లేకుండా తెలంగాణ ఉద్యమసభలు లేవు
-అందెశ్రీ సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వారే ముందుండి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకుని వెళ్లారని అన్నారు. వారు లేకుంటే తెలంగాణ లేదని అన్నారు.




హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన అందెశ్రీ సంతాప సభలో సీఎం ప్రసంగించారు. ఉద్యమానికి కవులు, కళాకారులు ఇచ్చిన ఊపుతోనే తెలంగాణ సాకారమైందని, ఇది ఎవరూ కాదనలేని నిజమన్నారు. అంతేగాకాకుండా వారే తెలంగాణ ఉద్యమాన్ని భుజాన వేసుకుని మోసారని అన్నారు.. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ అద్భుతమైన జయజయహే తెలంగాణ పాట రాశారు. బడికి వెళ్ళని అందె శ్రీ రాసిన జయ జయ హే తెలంగాణ గీతం రాసిన చరిత్ర తెలంగాణకు ఉంది అని రేవంత్ తెలిపారు. బాధతో.. ఉద్వేగంతో చెప్తున్నా..తెలంగాణ రాష్ట్ర ప్రజలు జయ జయ హే తెలంగాణ పాటకు గౌరవం దక్కాలని కోరుకున్నారు. ఉద్యమంలో ప్రతి నాలుక మీద, ప్రతి వేదిక మీద జయ జయ జయహే తెలంగాణ పాట నిలిచించింది.. తెలంగాణ గీతం స్ఫూర్తి నింపిన కవులు, రచయితలను కించపరిచే విధంగా గత పాలకుల చర్యలు ఉన్నాయని సీఎం రేవంత్ అన్నారు.అందెశ్రీ పాట లేకుండా తెలంగాణ ఉద్యమంలో ఒక్క సభ కూడా జరగలేదని గుర్తు చేశారు. -మిగతా2లో

### తెలంగాణలో డిసిసి అధ్యక్షుల

# నియామకాలు

ఎమ్మెల్యేలకు పలుచోట్ల పార్టీ అధ్యక్ష బాధ్యతలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతోంది. ఖాళీగా ఉన్న డిసిసి పదవులను భర్తీ చేసింది. క్షేత్రసత్యాయిలో ప్రజలను సమీకరించేందుకు ఎమ్మెల్యేలకు పలుచోట్ల బాధ్యతలు అప్పగించింది. ఈ క్రమంలో తెలంగాణ డీసీసీలకు కొత్త అధ్యక్షులను ఏఐసీసీ ప్రకటించింది. 30 జిల్లాలకు డీసీసీ -మిగతా2లో

## రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులుగా సంగీతం శ్రీనివాస్

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అధికారిక ప్రకటన!



**తెలంగాణ పత్రిక సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులుగా సీనియర్ నేత, టీపీసీసీ సభ్యులు సంగీతం శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ నియామక ఉత్తర్వులను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, ఎం.పి. అధికారికంగా జారీ చేశారు. ఈ నియామకంతో జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. -మిగతా2లో

## అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి



ఫల్మ్, మీడియాలో విద్యార్థుల సృజనాత్మకతకు ఫిదా

అక్కినేని నాగార్జున దంపతుల పట్టుదలకు అభినందన

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** 2047నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈ లక్ష్యంలో చిత్ర పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తుంది. ఈ భవిష్యత్తును నిర్మించడంలో చిరంజీవి, అక్కినేని నాగార్జున వంటి సీనియర్ సినీ దిగ్గజాల మద్దతు కోసం మేము ఎదురుచూస్తున్నామని అన్నారు.మంగళవారం అన్నపూర్ణ కాలేజ్ ఆఫ్ ఫిల్మ్ / మీడియాను సందర్శించి విద్యార్థుల సృజనాత్మకతను ప్రశంసించారు. 1970లో కనీస మౌలిక సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపించారో, -మిగతా2లో



## నగర ప్రజలను అలరించిన సాంస్కృతిక వైభవం

మూడు రోజుల పాటు సాగిన నార్త్ ఈస్ట్ స్టేట్స్ ఫెస్ట్

గవర్నర్, సిఎంల రాకతో మరింత శోభ



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణాకు ఈశాన్య రాష్ట్రాలకు మధ్య పటిష్టమైన సాంస్కృతిక సామీప్యత, చారిత్రకంగా, సామాజిక సామీప్యత చాలా ఉంది. ప్రధానంగా తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరాం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం లలో వైవిధ్యమైన సాంస్కృతిక ఆచారాలు, ఉత్సవాలు,నృత్య రీతులు, భాషల మధ్య అత్యంత సాన్నిహిత్యం కనిపిస్తుంది. ప్రధానంగా తెలంగాణా రాష్ట్ర సాధనకై జరిగిన సుదీర్ఘ పోరాటం తో 2014లో ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటైనది. అదేవిధంగా, స్వయంపాలన,2లో

### 9మంది నాన్ కేడర్

# ఎస్పీల బదిలీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో తొమ్మిది మంది నాన్ క్యాడర్ ఎస్పీలను ప్రభుత్వం శనివారం బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటెలిజెన్స్ ఎస్పీలుగా పీ కరుణాకర్, ఎస్వీఎన్ శివరామ్, ఆర్ జగదీశ్వర్‌రెడ్డిని బదిలీ చేసింది. సైబరాబాద్ ఎస్‌బీ డీజీపీగా వైవీఎస్ సుధీంద్ర, సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీగా సాయిశ్రీ నియామకమయ్యారు. -2లో

## స్థానిక ఎన్నికల్లో 50-శాతం మించకుండా రిజర్వేషన్లు

పంచాయితీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు రేవంత్ సర్కార్ తెర దింపింది. తాజాగా ఇందుకు సంబంధించిన జీవోను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. -2లో



## రాష్ట్రంలో మహిళలకు నాణ్యమైన చీరలు

ఇందిరమ్మ చీరల పంపిణీలో మంత్రి శ్రీహరి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మక్తల్ పట్టణంలో మహిళలకు శనివారం ఇందిరమ్మ చీరలను రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వం మహిళలను నాణ్యమైన చీరలు అందజేస్తుం దన్నారు. ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. -మిగతా2లో



### పుట్టపర్తి చేరుకున్న

# ఉపరాష్ట్రపతి



ఘనంగా స్వాగతం పలికిన సిఎం, మంత్రులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. పుట్టపర్తిలో సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రాష్ట్రపతి, ప్రధాని నరేంద్ర మోదీ సహా అనేక రంగాల ప్రముఖులు హాజరవుతున్నారు. శనివారం ఉదయం వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. -మిగతా2లో

### పోలీసుల విచారణలో

# సహకరించని రవి

విదేశీ సంస్థలపై సంబంధాలపై మౌనం

మూడోరోజు ముగిసిన విచారణ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సినిమాల పైరసీ కేసులో ఐ బొమ్మ ఇమంది రవి పోలీసుల విచారణ శనివారం మూడో రోజు ముగిసింది. ఐదు రోజుల కస్టడీలో భాగంగా ఇమంది రవికి ఏజెంట్లు, గేమింగ్ యాప్‌ల నిర్వాహకులతో ఉన్న సంబంధాలపై పోలీసులు ఆరా తీశారు. పైరసీకి ఎవరు సహకారం అందిస్తున్నారు-2లో

## సైబర్ నేరాలపై అవగాహన

-సైబర్ నేరగాళ్ల బెదిరంపులకు లొంగవద్దు
-హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జన్నార్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సైబర్ నేరాలను అడ్డుకునేందుకు సరికొత్త కార్యక్రమానికి హైదరాబాద్ సీపీ సజ్జనార్ శ్రీకారం చుట్టారు. చార్మినార్ వద్ద నేరాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీపీ మీడియాతో మాట్లాడుతూ..చారిత్రాత్మక చార్మినార్ -మిగతా2లో

## మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

-వరుస ఎన్‌కౌంటర్ల తరవాత 37మంది లొంగుబాటు
-లొంగిపోయిన వారిలో కేంద్రకమిటీ సభ్యులు ఆజాద్
-గణపతి తదితరులంతా అజ్ఞాతం వీడి రావాలన్న డిజిపి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి** మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. వరుస ఎన్‌కౌంటర్ల తరవాత తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో-2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## తెలంగాణలో డిసిసి అధ్యక్షుల నియామకాలు

-మొదటిపేజీ **తరువాయి:** 30 జిల్లాలకు డీసీసీ అధ్యక్షులను నియమించి వారి పేర్లను విడుదల చేసింది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని జిల్లాల కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ వారి పేర్లు వెల్లడించింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడి ఆమోదం మేరకు ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఇందులో ఆదిలాబాద్ – డాక్టర్ నరేష్ జాదవ్,ఆసిఫాబాద్ – ఆత్రం సుగుణ, భద్రాద్రి కొత్తగూడెం –దేవి ప్రసన్న, భువనగిరి – బీర్ల ఐలయ్య, గద్వాల – రాజీవ్ రెడ్డి, హన్మకొండ – ఇనిగాల వెంకట్రామి రెడ్డి, హైదరాబాద్ – సయ్యద్ ఖలీద్ సహిపుల్ల జగిత్యాల – నందయ్య, జనగాం – ధన్వంతి, జయశంకర్ – భూపాల పల్లి కరుణాకర్,కామారెడ్డి – మల్లికార్జున ఆలెలను నయిమించారు. ఇందులో కొందరు కార్పోరనేషన్ ఛైర్మన్లు కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

## 9మంది నాన్ కేడర్ ఎస్పీల బదిలీ

-మొదటిపేజీ **తరువాయి:** హైదరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీగా వి అరవింద్ బాబు, వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీగా ధార కవిత, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్గా ఎం రవీందర్‌రెడ్డి, సీఐడీ ఎస్పీగా ఎన్ అశోక్ కుమార్ బదిలీ నియామకమయ్యారు. ఇదిలా ఉండగా శుక్రవారం ప్రభుత్వం 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేసిన విషయం తెలిసిందే. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఉన్నతాధికారుల బదిలీలు చేపట్టింది. 32 మంది అధికారులను బదిలీ చేస్తూ సీఎస్ రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## రాష్ట్రంలో మహిళలకు నాణ్యమైన చీరలు

-మొదటిపేజీ **తరువాయి:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. హాస్టల్ పిల్లలకు డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. డిసెంబర్ ఒకటిన రూ.4,500 కోట్ల బడ్జెట్‌తో మక్తల్– నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని వివరించారు. మక్తల్– నారాయణపేట 4 లేన్ ల రహదారికి, నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాలకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల విచారణలో సహకరించని రవి

-మొదటిపేజీ **తరువాయి:** తెర వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారనే విషయాలపై పోలీసులు ప్రశ్నించారు. సైబర్ నేరాలకు ఐ బొమ్మ సైట్‌ను నేరగాళ్లు వేదికగా మలుచుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సినిమాల సేకరణ, సైట్‌లో అప్‌లోడ్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. అయితే, విచారణలో పోలీసులకు రవి సహకరించడం లేదని సమాచారం. పోలీసులు అడిగిన ప్రశ్నలకు పొంతనలేని సమాధానాలు చెబుతున్నాడని తెలిసింది. యూజర్ ఐడీ, పాస్‌వర్డులు అడిగితే గుర్తు లేదు.. మరిచిపోయానని రవి సమాధానం చెప్పినట్లు సమాచారం. ఎథికల్ హ్యాకర్ల సహాయంతో హార్డ్‌డిస్క్‌లు, పెన్ డ్రైవ్‌లను పోలీసులు ఓపెన్ చేస్తున్నారు. ఫ్రాన్స్, నెదర్లాండ్‌లో మెయిన్ సర్వర్లు ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. బ్యాంక్ ఖాతాల విషయంలోనూ రవి నోరువిప్పలేదని.. రవి అకౌంట్ల వివరాలు ఇవ్వాలని పలు బ్యాంకులకు పోలీసులు మెయిల్ పంపారు. ప్రతీరోజూ 20 రోజులకు ఒక్కో దేశానికి రవి వెళ్లాడని.. దీనిపై ప్రశ్నిస్తే తనకు విదేశీ పర్యటనలంటే ఇష్టమని.. అందుకే వెళ్లాలని రవి చెప్పినట్లు తెలియవచ్చింది. రవి పర్యటించిన దేశాల్లో పైరసీ లింకుల కూపీ లాగుతున్నారు పోలీసులు.

## సైబర్ నేరాలపై అవగాహన

-మొదటిపేజీ **తరువాయి:** చారిత్రాత్మక చార్మినార్ వద్ద ప్రతి శని, మంగళవారం గడపగడపకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. చార్మినార్ వద్ద సైబర్ క్రైమ్‌పై అవేర్‌నెస్ కార్యక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించే ప్రయత్నం చేశామన్నారు. అవగాహన లేక చాలామంది సైబర్ నేరాల బారిన పడుతున్నారని తెలిపారు. ఒక్క హైదరాబాద్‌లోనే ప్రతి రోజు కోటి రూపాయలు సైబర్ నేరాల్లో పోగొట్టుకుంటున్నారని వెల్లడించారు. ఓటీపీ ఇన్వెస్ట్‌మెంట్, డిజిటల్ అరెస్ట్ అంటూ సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సైబర్ నేరాల పట్ల అందరూ అవగాహన, అప్రమత్తత కలిగి ఉండాలని సూచించారు. సైబర్ నేరస్తులు కాల్ చేసి బెదిరిస్తే భయపడ వద్దన్నారు. భయపడితే అది సైబర్ నేరస్తుల బలం అవుతుందని చెప్పుకొచ్చారు. ప్రైవేట్ ఫోటోలు సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయవద్దని.. అలా చేస్తే మిమ్మల్ని ట్రాప్ చేసి మోసం చేసే అవకాశం ఉందన్నారు. సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ సింబా పేరిట వాలంటరీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చామని.. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీపీ సజ్జనార్ పిలుపునిచ్చారు.

## పుట్టపర్తి చేరుకున్న ఉపరాష్ట్రపతి

-మొదటిపేజీ **తరువాయి:** తాజాగా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు పుట్టపర్తికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేరుకున్నారు. సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేశ్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సవిత, అధికారులు పుట్టపర్తి విమానాశ్రయం వద్ద ఉపరాష్ట్రపతికి ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి పూర్ణచంద్ర ఆడిటోరియం వద్దకు చేరుకున్నారు. శ్రీసత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ 44వ స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్, శ్రీ సత్యసాయి సెంట్రల్ టెస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలను తిలకించారు. సత్యసాయి బాబా మహా సమాధిని ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ దర్శించుకున్నారు.

## యాంటీబయోటిక్స్ వాడవద్దు

-వైద్యులు సూచిస్తేనే వాడాలి

-ఆదిలాబాద్‌లో రిమ్స్ ఆధ్వర్యంలో అవగాహనా రాలీ

తెలంగాణ పత్రిక ఆదిలాబాద్,నవంబర్22:

అతిగా యాంటీ బయోటిక్స్ వాడితే ప్రమాదమని వైద్యులు హెచ్చరించారు. తమకు తెలిసిన మందులను వైద్యుల సలహా లేకుండా వాడరాదన్నారు. ఇది ఇతర వ్యాధులకు దారితీస్తుందని అన్నారు. 'ప్రపంచ యాంటీ మైక్రోబయల్ రెసిస్టెన్స్ అవగాహన వారం' ను పురస్కరించుకొని శనివారం రిమ్స్ మైక్రో బయాలజీ విభాగం, వైద్యశాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ.. రిమ్స్ నుంచి కలెక్టరేట్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ మాట్లాడుతూ.. యాంటీబయోటిక్స్ వాడకం వల్ల ఏర్పడే దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహించామన్నారు. అధికంగా యాంటీబయోటిక్స్ వినియోగంతో ప్రజల ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపుతుందన్నారు. వైద్యుల సూచనల మేరకు వాటిని వినియోగించాలన్నారు. అయితే ఇది తెలియక ఎవరికి వారుత తమకు తోచిన మందులను వాడేస్తున్నారని అన్నారు. ఇది ప్రమాదమో తెలుసుకోవాలన్నారు. ఈ ర్యాలీలో రిమ్స్ డిప్యూటీ సూపరింటెండెంట్ దీపక్ పుష్కర్, ఎన్‌సీడీ కార్యక్రమాధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్నే కదాని తృణీకరిస్తే గన్నై కూల్చింది

-మొదటిపేజీ **తరువాయి:** ఊరూరా పాటలతో అందెశ్రీ ఉద్యమానికి ఊపిరిలూదారని అన్నారు. కానీ, తెలంగాణ సాకారమైన తర్వాత ఆ పాట మూగబోయింది. ఆయనను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పాలకుల దృష్టిలో పదేళ్లు మూగబోయి ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల గుండెల్లో నిత్యం గానమై నిలిచిందన్నారు. . తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిని కనుమరుగు చేసే ప్రయత్నం ఆనాడు జరిగిందన్నారు. కవి రాసే పెన్నుల మీద మన్ను కప్పితే.. అవి గన్నులై మొలకెత్తుతాయ్.. మీ గడీలను కుప్పకూలుస్తాయ్ అన్న నినాదాన్ని అందెశ్రీ నిజం చేశారని సిఎం రేవంత్ అన్నారు. ప్రజలు కోరుకున్న జయ జయహే తెలంగాణను.. రాష్ట్ర గీతంగా ప్రకటించడమే కాకుండా.. ప్రతి బడిలో పాడాలి, పాఠ్య పుస్తకాల్లో రాయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎంత అమాయకంగా కనిపిస్తారో.. అంత చైతన్యవంతులని తెలంగాణ ఉద్యమమే రుజువు చేసిందన్నారు.ఈ గడ్డ మీద ప్రజలు అహంకారాన్ని, అధిపత్యాన్ని సహించలేరని, అందుకు నడుస్తున్న చరిత్రే సాక్షాత్కారమని అన్నారు. ఎన్ని వజ్రాలు ఉన్నా.. కోహినూరు వజ్రం ప్రత్యేకం. అలాగే ఎందరు కవులు ఉన్నా.. డా.అందెశ్రీ ప్రత్యేకంఅని సీఎం అన్నారు. తెలంగాణ ప్రాంతం ఎంత ప్రేమ చూపిస్తుందో.. అంతే పోరాటాన్ని కూడా చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు, కవులు, కళాకారులూ ఎన్నో పోరాటాలు చేశారు.. గతంలో నిజాం సర్కార్ వాళ్ళను సైతం ఎదురొడ్డి పోరాడిన చరిత్ర తెలంగాణకు ఉందని సీఎం చెప్పారు. గద్దర్, గోరేటి వెంకన్న వంటి ఉద్యమకారులు తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని రూపకల్పన చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం జయ జయ హే తెలంగాణ పాటను ప్రభుత్వం గుర్తించింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన రావాలని అందె శ్రీ, గద్దర్ అన్న లాంటి వాళ్ళ స్ఫూర్తి తోనే ఏర్పడింది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు అండగా నిలవాలని నిర్ణయం తీసుకున్నాం. వారి కుటుంబాలకు ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరం 9 మంది ఉద్యమ కారులను గుర్తించడం జరిగింది. అంతేకాకుండా రాబోయే రోజుల్లో ఫ్యూచర్ సిటీలో వారి కుటుంబానికి ఇళ్లను నిర్మించి అండగా నిలుస్తాం. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో పోరాటాలు చేసిన చరిత్ర తెలంగాణ ఉద్యమ కారులది. దేశంలో ఎస్సి వర్గీకరణ అమలు చేసిన చరిత్ర తెలంగాణ రాష్ట్రానిది. వర్గీకరణ అనేది ప్రభుత్వంలో భాగస్వామ్యం అయ్యేలా ఉండాలి.. అలాగే సమాజాన్ని ముందుకు నడిపించాలానే ఉద్దేశంతో నిర్ణయం తీసుకున్నాం. రాష్ట్రమంత్రి వర్గంలో దళితులకు పెద్ద పీట వేయడం అనేది సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ఆకాంక్షల మేరకే నిర్ణయాలు తీసుకున్నాం.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో ఎన్ని వజ్రాలు ఉన్నా కోహినూర్ వజ్రనిదే అసలైన గొప్పతనం.. అలాగే కళాకారులు ఎంతమంది ఉన్నా అందె శ్రీ అన్న.. కోహినూర్ వజ్రంలా నిలుస్తాడు అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ఆచార్య కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు పలువురు కవులు, గాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందెశ్రీ చిత్రపటం వద్ద అందరూ నివాళి అర్పించారు. జయజయహేతో సభ మార్మోగింది. అందెశ్రీ అమర్ రహే అన్న నినాదాలు మిన్నంటాయి.

## రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులుగా సంగీతం శ్రీనివాస్

-మొదటిపేజీ **తరువాయి:** పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంలోనూ, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలను ఉధృతం చేయడంలోనూ సంగీతం శ్రీనివాస్ గత సేవలను, ఆయనకున్న అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుంది.సంగీతం శ్రీనివాస్ గతంలో సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌గా పనిచేశారు. సిరిసిల్ల నియోజకవర్గంలో పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక పోరాటాలను, ఆందోళన కార్యక్రమాలను ముందుండి నడిపించారు. నిరంతరం ప్రజా సమస్యలపై గళమెత్తడంలో, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటంలో ఆయనకు మంచి పేరుంది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్ సంతకంతో ఉత్తర్వులు వెలువడగానే, జిల్లా నాయకత్వం, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. గతంలో డీసీసీ అధ్యక్ష పదవికి రేసులో పలువురు నేతలు ఉన్నప్పటికీ, శ్రీనివాస్ వైపు అధిష్టానం మొగ్గు చూపడం జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. కొత్త అధ్యక్షుడి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రానున్న రోజుల్లో మరింత దూకుడుగా పనిచేసి, స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు కీలక పోరాటాల్లో విజయాలు సాధిస్తుందని కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ, "నాపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన సోనియా గాంధీకి, రాహుల్ గాంధీకి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్కి, టీపీసీసీ అధ్యక్షుడికి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు నా కృతజ్ఞతలు. జిల్లాలోని ప్రతీ కాంగ్రెస్ కార్యకర్తను కలుపుకొని పోయి, పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తాను" అని అన్నారు.

## అన్నపూర్ణ స్టూడియోను సందర్శించిన భట్టి

-మొదటిపేజీ **తరువాయి:** 1970లో కనీస మౌలిక సదుపాయాలు లేని ఈ ప్రాంతంలో దిగ్గజ అక్కినేని నాగేశ్వరరావు అన్నపూర్ణ స్టూడియోలను ఎలా స్థాపించారో, అప్పటి నుండి అది హైదరాబాద్‌లోని అత్యంత ముఖ్యమైన సాంస్కృతిక మరియు సినిమాటిక్ ల్యాండ్‌మార్క్‌లలో ఒకటిగా ఎలా ఎదిగిందో గుర్తుచేసుకుంటూ, సంస్థ యొక్క గొప్ప వారసత్వాన్ని భట్టి విక్రమార్క ప్రశంసించారు. అన్నపూర్ణ కళాశాలలో ప్రపంచ స్థాయి చలనచిత్ర విద్య ద్వారా ఈ దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో నాగార్జున అక్కినేని, అమల అక్కినేని విజన్ ను ఆయన అభినందించారు. అన్నపూర్ణ కళాశాల విద్యార్థులు రూపొందించిన రోల్ నంబర్ 52ని నేను చూశాను. నాకు ఎంతగానో నచ్చింది, మనసుని హత్తుకునే మంచి సినిమా తీసినందుకు దర్శకుడిని వారి టీమ్ ను అభినందిస్తున్నాను. అన్నపూర్ణ కళాశాలలో ఎందరో ప్రతిభావంతులు, వారి ప్రతిభ గురించి అక్కినేని నాగార్జున స్వయంగా నాతో మాట్లాడారు, అదే నన్ను ఇన్స్పైర్ చేసింది. మీ అందరిని కలవడానికే ఇక్కడికి వచ్చానని అన్నారు. అక్కినేని నాగార్జున మాట్లాడుతూ ' నా తండ్రి తెలుగు చిత్ర పరిశ్రమను చెన్నై నుండి హైదరాబాద్‌కు తరలి వచ్చినపుడు ఆయన విజన్ కు అనుగునంగా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించబడింది. నేడు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో భారతదేశంలోని అత్యుత్తమ సంస్థలలో అన్నపూర్ణ స్టూడియోస్ ఒకటిగా నిలిచింది. అన్నపూర్ణ కళాశాల భవిష్యత్ కథకులను పెంపొందించాలనే తన కలను కొనసాగిస్తోంది. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ రోజు మా స్టూడియోస్ ను సందర్శించడం మాకు గౌరవంగా ఉంది. ప్రపంచ సినిమాలో తెలంగాణ వృద్ధికి మద్దతు ఇవ్వడానికి మేము ఎప్పుడు రెడీగా ఉంటామమని అన్నారు. అనంతరం డిప్యూటీ ముఖ్యమంత్రి అన్నపూర్ణ స్టూడియోస్, సౌండ్ / విజన్ భారతదేశంలో మొట్టమొదటి డాల్బీ ఫెసిలిటీ సినిమాను కూడా సందర్శించారు. ప్రపంచ స్థాయి సౌకర్యాలు మరియు అత్యాధునిక సాంకేతికత వివరాలు అడిగి తెల్సుకుని నాగార్జునను మెచ్చుకున్నారు.

## నగర ప్రజలను అలరించిన సాంస్కృతిక వైభవం

-మొదటిపేజీ **తరువాయి:** అదేవిధంగా, స్వయంపాలన, సంస్కృతి పరిరక్షణ, ఆత్మగౌరవ పాలనకై ఈశాన్య రాష్ట్రాలు కూడా ఉద్యమాలు చేశాయి. ఫలితంగా నాగాలాండ్ 1963 లోనూ, మేఘాలయ 1972లో ఏర్పాటయ్యాయి. ఇక్కడి జానపదాల కళలు, చేనేతలకు మధ్య కూడా దగ్గరి సామిప్యత ఉంది. ఈశాన్య రాష్ట్రాలలో దేశంలోనే అత్యధిక గిరిజన జనాభా ఉండగా తెలంగాణలోనూ ఆదివాసీ, లంబాడీ, గోండు, యానాది తదితర గిరిజన తెగలున్నాయి. అయితే, ఈ ఇరు ప్రాంతాల మధ్య కళా, సాంస్కృతిక, చారిత్రక, క్రీడా, వ్యవసాయ సంస్కృతిక బంధం మరింత పటిష్ట అయ్యే విధంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, హైదరాబాద్‌లో మొట్టమొదటిసారిగా తెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్, టెక్నో-కల్చరల్ ఫెస్టివల్ కు రూపకల్పన చేయడమే కాకుండా, తెలంగాణ ప్రభుత్వ సహకారంతో అద్భుతంగా నిర్వహించారు. నవంబర్ 20 ,21 ,22 తేదీల మధ్య జరిగిన ఈ తెలంగాణ నార్త్ ఈస్ట్ ఫెస్టివల్ నభూతో, నా భవిష్యత్ మాదిరిగా జరిగింది. కర్త, కర్మ, క్రియ అన్నీ తానుగా పర్యవేక్షించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈ ఫెస్టివల్ విజయానికి పరోక్ష కారకులయ్యారు. తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఈశాన్య రాష్ట్రాల గవర్నర్లు పాల్గొన్న ప్రారంభ సమావేశంతో మొదలైన ఈ మూడు రోజుల కళా, సాంస్కృతిక, క్రీడా, సామాజిక ఉత్సవం 22వ తేదీన ముగిసింది. ఫైన్ ఆర్ట్స్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్, లిటరేచర్, విమెన్ ఎంపవర్మెంట్, ఫిలిం ఫెస్టివల్, స్పోర్ట్స్ రంగాల్లో ఇరు ప్రాంతాల మధ్య ఉన్న బంధాన్ని తెలియచేసేవిధంగా అద్భుతమైన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానంగా ఫైన్ ఆర్ట్స్ రంగంలో ఇరు ప్రాంతాలకు చెందిన పెయింటింగ్స్, ఫోటో ప్రదర్శనలు, ఫ్యాషన్ షోలు,సాహిత్య చర్చలు నిర్వహించారు. లిటరేచర్ లో సాహిత్య అకాడమీ గ్రహీతలైన గోరటి వెంకన్న, అలక్ నంద దాస్ గుప్త, అంపశయ్య నవీన్,అనిందయో రాయ్, గీతా రామస్వామి లాంటి ప్రముఖులు పాల్గొన్నారు. మహిళా సాధికారత, స్పోర్ట్స్, ఫిలిం ఫెస్టివల్ లను అద్భుతంగా నిర్వహించారు. ప్రధానంగా, ఐమాక్స్ లో నిర్వహించిన ఫిలిం ఫెస్టివల్ లో త్రిపుర, సిక్కిం,అస్సామ్,మేఘాలయ, మణిపూర్ రాష్ట్రాల ప్రముఖ సినిమాలతోపాటు తెలంగాణాకు చెందిన బలగం, పొ÷-టటెల్, నా బంగారు తల్లి, మల్లేశం లాంటి సినిమాలను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ నటులు ప్రియదర్శి, దిల్ రాజు, తమ్మారెడ్డి భరద్వాజ, ప్రియాంక, ఈశాన్య రాష్ట్ర నటులు, దర్శకులు పాల్గొన్నారు.తెలంగాణా– ఈశాన్య రాష్ట్రాల క్రీడలపై చర్చా గోష్టులు, ఫుట్ బల్ ప్రదర్శన మ్యాచ్ లు అద్భుతంగా జరిగాయి. ప్రధానంగా, ఇరు ప్రాంతాలకు చెందిన సృజనాత్మకతను ప్రతిబింబించేలా నిర్వహించిన ఫ్యాషన్ షో హైలెట్ గా నిలిచింది. నవంబర్ 22 న హైటెక్స్ లో జరిగిన ముగింపు సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ లు పాల్గొనడంతో ఈ మూడు రోజుల కార్యక్రమాలు అద్భుతంగా ముగిశాయి. తిరిగి, రెండవ విడత కార్యక్రమాలు నవంబర్ 25 వ తేదీ నుండి 27 వరకు హైదరాబాద్ లో జరుగనున్నాయి.

## స్థానిక ఎన్నికల్లో 50శాతం మించకుండా రిజర్వేషన్లు

-మొదటిపేజీ **తరువాయి:** రిజర్వేషన్ల ఖరారు కోసం పంచాయతీ రాజ్ శాఖ జీవో విడుదల చేసింది. పంచాయతీరాజ్ జీవో ప్రకారం రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. 50శాతం రిజర్వేషన్లు దాటకుండా ఎస్సీ , ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో ప్రకారం బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి. ఇదిలావుంటే వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉత్సాహపరుస్తున్నాయి. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజు ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తున్న నేపథ్యంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున రెండు రోజుల విరామం అవసరమని స్పష్టం చేశారు.

## మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్

-మొదటిపేజీ **తరువాయి:** వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వంటి పలువురు అగ్రనేతలు ఉన్నారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకె47లు, భారీగా బు÷-లలెట్స్ స్వాధీనం చేసుకున్నారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర ఉన్నట్లు డీజీపీ వెల్లడించారు. మిగతా 34 మంది మావోయిస్టులంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారని తెలిపారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు ఉన్నట్లు చెప్పారు. అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వీరంతా జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చినట్లు డీజీపీ వెల్లడించారు. లొంగిపోయిన వారంతా తమ ఆయుధాలను కూడా అప్పగించినట్లు తెలిపారు. 37 మందికి తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షల రివార్డు ఉంది. వీరితోపాటు లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని వారికే అందజేస్తాం అని తెలిపారు. తెలంగాణకు చెందిన వారికి ప్రభుత్వం ఇస్తున్న పునరావాస ప్యాకేజీ అందిస్తాం. మిగతావాళ్లు కూడా తొందరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అన్నారు. తెలంగాణకు చెందిన మరో 59 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. వారిలో ఐదుగురు కేంద్ర కమిటీ సభ్యులు ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణెళిశ్,బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ఉన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీలో 10 మంది ఉన్నారు. వీళ్లంతా వీలైనంత త్వరగా లొంగిపోవాలని సూచిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. మావోల లొంగుబాటు సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు. ఏ రకంగా బయటికి వచ్చినా.. మావోయిస్టులను అన్ని విధాలుగా ప్రభుత్వం చూసుకుంటుందని డీజీపీ అన్నారు. మీడియా ద్వారా వచ్చినా, ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా వచ్చినా, రాజకీయ నాయకుల ద్వారా వచ్చినా తాము స్వాగతిస్తామని డీజీపీ పేర్కొన్నారు. మావోయిస్టులు పార్టీ పరంగా విబేధాలు, ఆరోగ్య కారణాలు, ఇలా అనేక కారణాలతో బయటికి వస్తున్నారని డీజీపీ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఆజాద్ 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నాడు. ములుగు జిల్లాకు చెందిన ఆజాద్ మీద రూ.20లక్షల రివార్డ్ ఉంది. అప్పాసి నారాయణ మీద రూ.20లక్షలు రివార్డ్ ఉంది. మిగతా వారికి రూ.25 వేలు చొప్పున ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. 11 నెలల్లో 465మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 59మంది తెలంగాణకు చెందిన వారని డీజీపీ వెల్లడించారు.

# జాతీయ స్థాయిలో రిసోర్స్ పర్సన్‌గా జిల్లా ఉపాధ్యాయుడుగా వడ్లూరి రాజేష్ ఎంపిక

వాంకిడి, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):-

జాతీయ విద్యా విధానం-2020 అమలులో భాగంగా పాఠశాల స్థాయిలో లింగ సంబంధిత సమస్యల పై అవగాహన పెంపొందించేందుకు జాతీయ స్థాయికీ రిసోర్స్ పర్సన్‌గా వాంకిడి మండలం కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రావు కాలనీకి చెందిన ఉపాధ్యాయుడు, రాష్ట్ర స్థాయి ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు గ్రహీతవడ్లూరి రాజేష్ ఎంపికయ్యారు. ఆసిఫాబాద్ మండలం జన్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రాజేష్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జెండర్ స్టడీస్, జాతీయ విద్యా శిక్షణ పరిశోధన సంస్థ (ఎన్ సి ఈ ఆర్ టి)ఆధ్వర్యంలో నవంబర్ 18 నుంచి 21వరకు న్యూఢిల్లీ లో నిర్వహించిన జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెండర్ స్టడీస్ విభాగాధిపతి ప్రొఫెసర్ మోనా యాదవ్ చేతుల మీదుగా శిక్షణ సర్టిఫికెట్‌ను అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం ఐదుగురు ఉపాధ్యాయులకే లభించిన ఈ అవకాశంలో వడ్లూరి రాజేష్ ఒకరిగా నిలవటం విశేషం. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులకు లింగ వివక్ష, లింగ సమానత్వం, ట్రాన్స్జెండర్ విద్యార్థుల సమస్యలు వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం, పాఠశాలల్లో లింగ సమానత్వాన్ని బలోపేతం చేయడం రాజేష్ బాధ్యతగా ఉంటుంది. ఉపాధ్యాయుడు రాజేష్ ఈ ఎంపికతో రాష్ట్రం మరియు జిల్లాకు, మండలానికి గౌరవాన్ని తీసుకు వచ్చారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమబాల, మండల విద్యాశాఖాధికారి రాథోడ్ సుభాష్, సహ ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.




Department of Gender Studies
National Council of Educational Research and Training (NCERT), Sri Aurobindo Marg, New Delhi-110016

CERTIFICATE OF PARTICIPATION

This is to certify that Mr./Ms. Vadluri Rajesh from ZPSS Janakapur, Komaram Bheem Asifabad, Telangana has participated in the four days "Capacity Building of KRPs On Gender Concerns in Education including Transgender Concerns in the light of National Education Policy 2020" from 18th to 21st November 2025 at Department of Gender Studies, NCERT, New Delhi.

Prof. Mily Roy Anand, Head, DGS, NCERT | Dr. Shweta Tanwar, Programme Coordinator | Dr. Amlesh Kumar, Programme Coordinator

# సమయపాలనలో అలసత్వం: మండల వ్యవసాయాధికారుల పై రైతుల ఆగ్రహం

వాంకిడి, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):-

మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం నుంచే పత్తి విక్రయం, పంట సమస్యలు, ఇతర అవసరాల కోసం కార్యాలయానికి వెళ్లే రైతులు, అధికారులు తమకు ఇష్టం వచ్చిన సమయానికి వచ్చి సాయంత్రం నాలుగు గంటలకే కార్యాలయం మూసివేస్తున్నారని ఆరోపిస్తున్నారు. శనివారం ఉదయం 11 గంటలు అయినా కూడా కార్యాలయం తాళాలు వేసి ఉండటం పై రైతులు ప్రశ్నించారు. వ్యవసాయ పనుల కోసం కూలీలు దొరకడం కష్టంగా ఉండగా, కార్యాలయానికి వెళ్లినా అధికారులు అందుబాటులో లేకపోవడం తమకు ఇబ్బంది పెడుతోందని రైతులు తెలిపారు. వ్యవసాయాధికారులు మండల కేంద్రంలోనే నివాసం ఉండి, కార్యాలయానికి సమయానికి హాజరై, రైతులకు అందుబాటులో ఉండాలని వారు కోరుతున్నారు. అధికారులు తమ విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకోవాలని రైతులు సంబంధిత ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.






# రసాయన శాస్త్రంలో అదుర్తి సూర్యకుమారికి పీహెచ్డీ

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 22 తెలంగాణ పత్రిక

గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని అదుర్తి సూర్యకుమారి పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించారు. ఈ విషయాన్ని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చితలూరి సుధాకర్ శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పరిశోధకురాలు 'పైనారో పైరజోల్స్, ట్రయాజోల్ పొందుపరచిన బెంజోక్సాజోల్-ఆక్సాజోల్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, లక్షణం' అనే అంశంపై తన సిద్ధాంత వ్యాసం సమర్పించారు. తేలికపాటి పరిస్థితుల్లో పునర్వినియోగించదగిన పాలీస్టైరిన్ పారా టోలుయెన్ సల్ఫోనిక్ యాసిడ్ ఉత్ప్రేరకాన్ని ఉపయోగించి పైరానో,స్పిరో-పైరజోల్‌ల తయారీకి సమర్థవంతమైన సింథటిక్ పద్ధతులను అభివృద్ధి చేయడం ఆమె పరిశోధనలో ప్రధాన భాగమని డాక్టర్ సుధాకర్ తెలిపారు. సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే తక్కువ కాలంలోనే ప్రతిచర్యలు పూర్తవడం, అధిక దిగుబడి లభించడం, పర్యావరణానికి అనుకూలంగా ఉండడం ఈ గ్రీన్ కెమిస్ట్రీ విధానంలోని ప్రత్యేకతలని వివరించారు. పరిశోధన తదుపరి దశలో సూర్యకుమారి క్లిక్ కెమిస్ట్రీ సాయంతో కొత్త ట్రయాజోల్ ఆధారిత బెంజోక్సాజోల్, ఆక్సాజోల్ ఉత్పన్నాలను రూపొందించి సంశ్లేషణ చేశారు. అనంతరం వాటి క్యాన్సర్ నిరోధక సామర్థ్యాన్ని అంచనా వేసినట్టు తెలిపారు. అనేక సమ్మేళనాలు మానవ క్యాన్సర్ కణాల పై గణనీయమైన నిరోధక ప్రభావం చూపడంతో, ఇవి భవిష్యత్‌లో కొత్త క్యాన్సర్ నిరోధక ఔషధాల అభివృద్ధికి దోహదం చేసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. సూర్యకుమారి పీహెచ్డీ అర్హత సాధించిన సందర్భంగా గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగంతో పాటు పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.




## మీనాక్షి నగర్ లో రోడ్డు పనులను పరిశీలించిన చర్లపల్లి డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు నేమురి మహేష్ గౌడ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 22 తెలంగాణ పత్రిక

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ పరిధిలోని మీనాక్షి నగర్ లో సీసీ రోడ్ పనులను పరిశీలించిన డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నేమూరీ మహేష్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్ని విధాలా కృషి చేస్తున్నారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సీసీఎస్ ప్రెసిడెంట్ పద్మ రెడ్డి కాలనీ అధ్యక్షులు సురేష్ గుప్తా నర్సింగ్ రావు శ్రీనివాస్ రెడ్డి గంపా క్రిష్ణ నర్సింహా రెడ్డి సిద్దులు రాఘవ్ రెడ్డి మహిపాల్ రెడ్డి పరుశురాం గౌడ్ శ్రీనివాస్ నాయక్ ప్రసాద్ రెడ్డి వెంకటేష్ సాయిబాబా ముకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# బోయినపల్లి కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

-మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాల్ని
-విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాల్ని
-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

బోయినపల్లి, నవంబర్ 22, తెలంగాణ పత్రిక

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులు పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో 6వ, 9 వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులందరూ చదువుపై శ్రద్ధపెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు. పీ హెచ్ సీ తనిఖీ బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని, నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.



# అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలి

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 22 తెలంగాణ పత్రిక

అయ్యప్ప ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు శనివారం కుషాయిగూడ లో గల హనుమాన్ కాలనీ లో ఏర్పాటు చేసిన అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు నేమూరీ మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తా

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 22 తెలంగాణ పత్రిక

డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. శనివారం డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ లో అలాగే ఏపీ II సి కాలనీ లో 34 లక్ష రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన యూజీడీ పనులకు ఎమ్మెల్యే స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, డీజీఎం సతీష్ ఏ ఈ అలేఖ్య బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందా రాజు స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

-స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన విప్



సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 22, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ గోవిందారాజుల స్వామి వారిని శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు..

# ఆదర్శ ఉద్యోగులను అభినందించిన

-నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ



నర్సంపేట నవంబర్ 22 తెలంగాణ పత్రిక :

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ చేతుల మీదుగా విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబర్చి డిపో ఆధాయానికి కృషి చేస్తున్న ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మిగతా ఉద్యోగులు అందరూ కష్టపడి పనిచేసి సంస్థకి డిపో కి మంచిపేరు తీసుకురాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన రామంతపూర్ బి ఆర్ ఎస్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 22 తెలంగాణ పత్రిక

బిఆర్ఎస్ రామంతాపూర్ డివిజన్ నాయకులు శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ పార్టీ పదవులలో తగిన ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యే ను వారు కోరారు. కాగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పార్టీ కోసం అంకితభావం తో పని చేసే కార్యకర్తలకు తప్పకుండా తగిన ప్రాధాన్యత కల్పిస్తానని, అన్ని కోణాలలో అలోచించి తగు నిర్ణయం తీసుకుంటానని హామీనిచ్చినట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే ను కలిసిన వారిలో బిఆర్ఎస్ నాయకులు పాలకూరి శ్రీకాంత్ గౌడ్,సంబెటి నరేష్, సూరం శంకర్, చాంద్ పాషా, ఆపిల్ శ్రీను, మారుతీ జాదవ్,తుఫాన్, రామకృష్ణ, శరత్(చిట్టిబాబు), పెయింటర్ శ్రీను, సుధాకర్, శివ, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ. ఏక చక్రపుర అయ్యప్ప స్వామి ఆలయం భీముని గుట్ట బోధన్



తెలంగాణ తెలుగు దినపత్రిక. బోధన్. నవంబర్.22.

నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని భీముని గుట్టలో అయ్యప్ప స్వాములు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది. కార్యక్రమంలో కార్యక్రమంలో పడిపూజ అనంతరం ప్రతిరోజు మధ్యాహ్నం రెండు గంటలకు స్వాముల అన్నదాన కార్యక్రమం అనంతరం సివిల్ స్వాములకు కూడా అన్నదానం పెట్టడం జరుగుతుంది. అయ్యప్ప సేవ ట్రస్ట్ అధ్యక్షులు శివ నారాయణ అయ్యప్ప సేవ ట్రస్టు కార్యదర్శి ఐ ఆర్ చక్రవర్తి. అన్నదాన నిర్వాహకులు కోశాధికారి కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ గురుస్వామి బ్రహ్మయ్య గౌడ్ మాటూరి ప్రసాద్ పావులూరు వెంకటేశ్వరరావు గురు స్వామి నీలప్ప రమేష్ తదితరులు ఇట్టి అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

## ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి బ్రహ్మరథం పట్టిన వైరా ప్రజలు



(తెలంగాణ పత్రిక నవంబర్ 22 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

వైరాలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు శంకుస్థాపన చేసేందుకు వచ్చిన ఉపముఖ్యమంత్రి కి అడుగడుగునా జననీరాజనం కాంగ్రెస్ జెండాలతో నిండిపోయిన వైరా ప్రధాన రహదారి ఒకవైపు పటాసుల మోత.. మరోవైపు అభిమాన పూలవర్షంలో తడిసి ముద్దైన డిప్యూటీ సీఎం ఉపముఖ్యమంత్రిని చూసేందుకు రహదారికి ఇరువైపులా బారులు తీరిన వైరా ప్రజలు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల కాంగ్రెస్ శ్రేణులు

దేవరుప్పుల, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):



మండలంలోని బంజారా గ్రామానికి చెందిన ధారావత్ సీతమ్మ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి శనివారం మండల కాంగ్రెస్ శ్రేణులు ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, బంజారా గ్రామ శాఖ అధ్యక్షుడు దేవర వీరస్వామి, మండల సీనియర్ నాయకులు తోటకూరి పాండు కృష్ణ, కా డబోయిన వెంకన్న, బోనగిరి యాకస్వామి. రామచంద్రు నాయక్, గూగులోత్ నరేందర్, చింత నిఖిల్, కోటిరామ్, గడ్డం పరంధాం, దరావత్ హరిసింగ్, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు బ్యాడ్జెస్, బెల్టులు టై ల పంపిణీ

**-విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలి**

**-లయన్స్ క్లబ్ ఆత్మకూరు అధ్యక్షులు ఎరుకొండ రవీందర్ గౌడ్**

ఆత్మకూర్: నవంబర్ 22, (తెలంగాణ పత్రిక):





విద్యార్థులు బాగా ఇష్టంతో కష్టపడి చదువుకొని పైకి రావాలని, తద్వారా విద్య ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుందని లయన్స్ క్లబ్ ఆత్మకూరు శాఖ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు .శనివారం ఎంపీపీఎస్ ఆత్మకూరు (గొల్లవాడ) పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ వారిచే బెల్టులు, బ్యాడ్జెస్, టైలు మరియు క్లాత్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ ఆత్మకూరు అధ్యక్షులు ఏర్కొండ రవీందర్ గౌడ్ ,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నిర్మల కుమారి గార్లు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు , చదివించలేని నిరుపేదలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక ప్రోత్సాహకాలు ఇస్తున్నామని అన్నారు. విద్యార్థులు చదువు మధ్యలో మానివేయకుండా ఉన్నత చదువులు చదవాలని పేదరికం అడ్డు కాకూడదని అన్నారు. మరో ముఖ్య అతిథి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల కుమారి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా బెల్టులు, టైలు ,బ్యాడ్జెస్ పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు .ప్రభుత్వ పాఠశాలలో అనేక వసతులు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో అనేక వసతులు ఉన్నాయని ,శిక్షణ పొందిన నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయుల పని చేస్తున్నారని, విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చాప్టర్ ప్రెసిడెంట్ ,మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ ,మా స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి నాగబండి శివప్రసాద్ ,లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి ,సీనియర్ పాత్రికేయులు రాజేష్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు నరసింహ స్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల మండల పరిధిలో ఆధ్యాత్మిక ఉగ్ర-నరసింహా స్వామి దర్శించిన పల్లవి ప్రశాంత్

**-అద్భుత స్వయంభూ క్షేత్రం సంగినేనిపల్లి శ్రీ ఉగ్ర నరసింహ స్వామి**

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా నవంబర్ 22:





వీపనగండ్ల మండలం సంగినేనిపల్లి గ్రామం కొండ మీద పవిత్ర స్థలంలో శ్రీ ఉగ్ర నరసింహ స్వామి స్వయంగా హిరణ్యకశ్యపుని సంహార సమయంలో తన పాదమును మోపినారని విశ్వసించబడుతుంది. స్వామి పాదం మోపిన ఈ స్థానంలోనే ఆయన శిలారూపంలో ప్రతిష్ఠితుడై దర్శనమిస్తున్నాడు. అనంతరం ఆయన సతీమణులు శ్రీ చెంచు లక్ష్మి మరియు శ్రీ అద్ది లక్ష్మి దేవియలు కూడా ఇక్కడే శిలారూపం ధరించి భక్తులను అనుగ్రహిస్తూ క్షేమంగా కాపాడుతున్నారు. ఈ ఆలయం సహజసిద్ధంగా ఏర్పడిన పెద్ద పెద్ద బండరాళ్లతో గోపురం ఆకారంలో నిర్మితమై ఉంది. ఆ గోపురం క్రింద ఉన్న గుహలో శ్రీ ఉగ్ర నరసింహ స్వామి వారు శ్రీ లక్ష్మీ దేవితో సమేతంగా స్వయంభూ రూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారు ఎనిమిది చేతులతో హిరణ్యకశిపుని సంహరిస్తూ ఉన్న ఉగ్రరూపంలో వెలసి, భక్తుల కోరికలను తీర్చుతూ క్షేమంగా కాపాడుతున్నారు. ఈ విధమైన అరుదైన స్వయంభూ నరసింహ స్వామి దర్శనం మొత్తం తెలంగాణ రాష్ట్రంలో మరెక్కడా లభించదు. అందుచేత ఈ దేవాలయం అత్యంత పవిత్రమైనదిగా, భక్తులకు అపారమైన ఆధ్యాత్మిక శక్తి ప్రసాదించే స్థలంగా పరిగణించబడుతుంది. సంగినేనిపల్లీ గ్రామానికి చెందిన కొంతమంది యువకులు భక్తి భావంతో కలిసి "శ్రీ ఉగ్ర నరసింహ స్వామి సేవా సొసైటీ"ని స్థాపించి, సొసైటీ ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహుని సేవలో నిత్యం నిమగ్నమై ఉన్నారు. ప్రతి అమావాస్య రోజున భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ప్రాచీన దేవాలయంగా ప్రసిద్ధి పొందిన శ్రీ ఉగ్ర నరసింహ స్వామి దేవాలయాన్ని బిగ్‌బాస్ సీజన్ 7 విజేత పల్లవి ప్రశాంత్ అమావాస్య రోజు సందర్శించారు. శ్రీ ఉగ్ర నరసింహ స్వామి సేవా సొసైటీ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆయన ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంలో సొసైటీ సభ్యులు ఆలయ చారిత్రక నేపథ్యం, స్వయంభూ స్వరూప విశిష్టత, గుహలో సహజ రాతి రూపంలో వెలసిన చెంచు లక్ష్మీ, ఆది లక్ష్మీ సమేత ఉగ్ర నరసింహ స్వామి వారి మహిమను వివరంగా తెలియజేశారు. ఎనిమిది చేతులతో హిరణ్యకశ్యపుని సంహరించిన స్వామి వారి రూపం సహజ రాతి గుహలో స్వయంగా ఏర్పడినది అనే విషయం వినిపించగా పల్లవి ప్రశాంత్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆలయంలో సహజసిద్ధంగా ఏర్పడిన శిలా రూపాలు, ప్రకృతి మహిమ, ఆధ్యాత్మిక శక్తి కలసి ఉన్న విధానం చూసి పల్లవి ప్రశాంత్ భావోద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి అద్భుతమైన దేవస్థానం ఇక్కడ ఉందని నాకు తెలియదు. ఇది ఎంతో పవిత్రమైన, అరుదైన సహజోద్భవ స్వయంభూ క్షేత్రం. ఆలయ అభివృద్ధికి నాకు ఉన్నంత సహకారం తప్పకుండా అందిస్తాను. అని తెలిపారు. సందర్శన అనంతరం సొసైటీ సభ్యులు పల్లవి ప్రశాంత్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

(తెలంగాణ పత్రిక నవంబర్ 22 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)





ఖమ్మం : తిరుమలాయపాలెం మండలానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరటగా సీఎంఆర్ఎఫ్ సహాయం అందింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేశారు. మొత్తం 49మంది లబ్ధిదారులకు రూ.19.84 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. "కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు సీఎంఆర్ఎఫ్ ప్రజలకు రక్షణ కవచంలా నిలుస్తోందని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి చొరవతో గత ప్రభుత్వం కంటే త్వరగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్, కొప్పుల అశోక్, ఉన్నం రాజశేఖర్, జడల నగేష్ గౌడ్, సైపుద్దీన్ , విక్రమ్ రెడ్డి, ముక్కపాటి నాగేశ్వరరావు, సిరిగద్దె ఉపేందర్, చీమ్లా నాయక్, తవడబోయిన కృష్ణ, సురేష్, రంగాపురం వీరన్న గౌడ్, లక్ష్మయ్య, రమేష్, గణేష్, వెంకట్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో-ఎంపీఓను సన్మానించిన పీఆర్టీయూ ప్రతినిధులు

దేవరుప్పుల, నవంబర్ 22 తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండల ఎంపీడీవో మేనక పౌడెల్, ఎంపీఓ వెంకటేష్ ను శనివారం మండల పీఆర్టీయూ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ – 1 పరీక్షలో ఉత్తీర్ణత సాధించి దేవరుప్పుల మండల నూతన ఎంపీడీవోగా నియామకం పొందిన మేనక పౌడేల్ తో పాటు గ్రూప్ – 2 ద్వారా ఎంపీ ఓగా నియామకం పొందిన వెంకటేష్ లకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గెజిటెడ్ ఆఫీసర్స్ సర్వీస్ బుక్ (SB)ను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలోఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందన్నారు. ఉపాధ్యాయులందరూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గోలి తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వోడపల్లి ప్రవీణ్ కుమార్, రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు, కార్యవర్గ సభ్యులు దోసపాటి శ్రీనివాస్, మదన్ మోహన్ రెడ్డి, రామన్న, రాజు, ఎండి కాజా, మాలతీలత, సుహాసిని, ప్రతాప్ రెడ్డి, దిలీప్ రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# 500 కట్టు.. రెస్టారెంట్ పట్టు! - ఒక వినూత్న ఆలోచన కథ

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 22 తెలంగాణ పత్రిక

వ్యాపారం చేయాలని మనసుంటుంది... కానీ పెట్టుబడి మాట వచ్చిందే గుండె దెప్ప వెంటనే ఆగిపోతుంది. ఎంతో మంది కలల్లోనే రెస్టారెంట్ యజమాన్యం% కొత్త వ్యాపారం... పెద్ద ఆశలు. కానీ ఆ మొదటి అడుగు వేయడానికి కావాల్సిన డబ్బే చాలామందికి పెద్ద అడ్డంకి. అయితే ఈ సమస్యకే ఇప్పుడు ఒక చిన్న ఆశ వెలుగుతోంది... అది కూడా కేవలం 500 రూపాయలతోనే! సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ నుంచి కిష్టారెడ్డిపేటకు వెళ్లే 100 ఫీట్ల రోడ్డుకి ఆనుకుని గోపాల్ రెడ్డి అనే వ్యక్తి గత కొన్నేళ్లుగా విజయవంతంగా నడుపుతున్న టీకేఆర్ రెస్టారెంట్, ఇప్పుడు ఎవరో ఒకరి కలను నిజం చేయబోతోంది. ఎలా అని అనుకుంటున్నారా? గోపాల్ రెడ్డి ఒక కొత్త ఆలోచనతో ముందుకొచ్చారు.




"500 కట్టు... రెస్టారెంట్ పట్టు" అంటూ లక్కీ డ్రా ప్రకటించారు. వ్యాపారం చేయాలనుకుంటూ అవకాశం కోసం ఎదురుచూస్తున్న వాళ్లందరికీ ఇది ఒక కొత్త ఆశ. కేవలం 500 కూపన్‌తో ఈ లక్కీ డ్రాలో పాల్గొంటే, అదృష్టం కలిసొస్తే 30 లక్షల విలువైన టీకేఆర్ రెస్టారెంట్ యజమానిగా మారే అవకాశం! రెండో బహుమతిగా 10 గ్రాముల బంగారం, మూడో బహుమతిగా అర కిలో వెండి కూడా ప్రకటించారు. ఈ లక్కీ డ్రా 2026 జనవరి 14 వరకు కొనసాగుతుంది. అదే రోజు సాయంత్రం 7:15కు, మొత్తం ప్రక్రియను లైవ్‌లో అందరి ముందే నిర్వహించి విజేతను ప్రకటిస్తామని గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పారదర్శకంగా, ఎలాంటి అనుమానాలు లేకుండా మొత్తం కార్యక్రమం జరుగుతుందని భరోసా ఇస్తున్నారు. కూపన్లు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి రాత్రి 11:30 వరకు అందుబాటులో ఉంటాయి. ఫోన్‌పే, గూగుల్ పే, పేటీయం ద్వారా చెల్లింపులు పంపవచ్చు. లక్కీ డ్రా రోజు వాట్సాప్ ద్వారా పంపిన కూపన్‌ను చూపించాలి. మరిన్ని వివరాలకు: 80749 44612 99511 12191 కేవలం 500తో ఎవరి జీవితం మారిపోతుందో చూడాలి మరి...

# టీచర్లు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

సంగారెడ్డి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)ప్రతినిధి......

సంగారెడ్డి లోని ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాలలో శనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విద్యాసాగర్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులు తమకు ఇస్తున్న శిక్షణను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని సూచించారు. నేటి బాల బాలికలే రేపటి భావితరాలకు ముందుంటారని ఆయన తెలిపారు. ఇట్లాంటప్పుడు ఉపాధ్యాయులు విద్యాధికారులు అందరు కలిసి ఉపాధ్యాయులకు



ఇస్తున్నటువంటి శిక్షణను పూర్తి సద్వినియోగం చేసుకోవాలని బోధన అంటే ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా బోధన చేయాలని ఈ సమావేశంలో తెలిపారు. అలాంటప్పుడు ప్రతి విద్యార్థికి అర్థమయ్యేలా బోధన చేయడంతో విద్యార్థుల యొక్క భవిష్యత్తు బాగుపడి అవకాశాలు ఉంటాయని లేదంటే విద్యార్థులకు మార్కులు రాకుండా ఏమాత్రం పని చేయకుండా ఉంటారని ఆయన తెలిపారు. డి ఈ ఓ చెప్పిన రీతిలో వందకు వంద మార్కులు 100% రిజల్ట్ రావాలని చెప్పిన మాటలను ఉపాధ్యాయులు నిజం చేయాలని ఆయన తెలిపారు ప్రతి విద్యార్థులు పాఠశాలతో చదివి ముందంజలో ఉండాలని ఆయన వివరించారు.

## బోయినపల్లిలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

-అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తాం

-మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలి

-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

బోయినపల్లి, నవంబర్22, తెలంగాణ పత్రిక

అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.బోయినపల్లి రైతు వేదికలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి కింద ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండో రోజు నుంచే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు వారి పేరిట ఇస్తున్నామని వివరించారు. జిల్లాలోని సిరిసిల్లలో ఇందిరా మహిళాశక్తి చీరలు తయారై రాష్ట్ర మంతా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాల నుంచి ఎస్ హెచ్ జీ ల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలిపారు. స్కూల్ యూనిఫాం వారితో కుట్టించామని పేర్కొన్నారు.సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని వెల్లడించారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు. 200 యూనిట్ ల ఉచిత విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, నూతన రేషన్ కార్డులు ఇస్తున్నామని సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఎక్కడైతే మహిళలు



సంతోషంగా ఉంటారో ..ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఆ దిశగా ప్రభుత్వ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. మహిళలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ పర్సన్ ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు సురేందర్ రెడ్డి, దుర్గారెడ్డి, డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ జయశీల, ఏపీఎం, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీర వనిత ఝల్కారి బాయి జయంతి

వాంకిడి,నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):-

1857 సైనిక తిరుగుబాటులో వీరోచితంగా పోరాడిన దళిత వీర వనిత ఝల్కారి బాయి 195వ జయంతిని వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో ఘనంగా నిర్వహించారు. ఝాన్సీ రాణి లక్ష్మీబాయికి సమాన ప్రతిరూపంగా, గెరిల్లా యుద్ధ నైపుణ్యంతో 1857 మొదటి స్వాతంత్ర సంగ్రామంలో ఝల్కారీ బాయి కీలక పాత్ర వహించిందని సిపాయి తిరుగుబాటులో ఆమె



ధైర్యసాహసాలు భారత స్వాతంత్ర పోరాట చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించాయని బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ తెలిపారు. దళిత - బహుజన సమాజ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన యోధురాలు ఝల్కారీ బాయి అని అన్నారు.ఆమె ఆదర్శాలను నేటి తరాలు అనుసరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఉప్రే రోషన్, సమాజ అధ్యక్షులు శ్యాంరావు లహుజి దుర్గే, కోశాధికారి నాగసేన్ ఉప్రే, నాయకులు రమేష్ డోంగ్రే, భీమ్‌రావు చునార్కర్ సిద్ధార్థ యువజన సంఘం నాయకులు దుర్గం మనోజ్, కమలాకర్, నూతన్ హాజరయ్యారు.

## మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలంలో రూ.400 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు

-శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు.

(తెలంగాణ పత్రిక నవంబర్ 22 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరా మహిళ డైరీ గ్రౌండ్ లెవెలింగ్ మరియు గ్రౌండ్ బ్రేకింగ్ పనులకు భూమి పూజ నిర్వహించారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గిరిజన సమీకృత భవనం, %=డీ% విభాగం మరియు పంచాయతీ రాజ్ శాఖ



పరిధిలో పలు రహదారి పనులకు శంకుస్థాపనలు జరిపారు. మహిళా



సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## వనజీవి రామయ్య బయోపిక్ హీరో బ్రహ్మాజీ నీ

-సన్మానించిన కాంపాటి రమేష్

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం నగరం: వనజీవి రామయ్య బయోపిక్ సినిమా హీరో బ్రహ్మాజీ ఖమ్మం నగరంలోని వనజీవి షూటింగ్ నేపథ్యంలో ఖమ్మం వచ్చిన సందర్భంగా ఖమ్మం అర్బన్ మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన కాంపాటి రమేష్ బ్రహ్మాజీ ని కలిసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మొక్కలు అంటే గుర్తుకు వచ్చే పేరు ఏదైనా ఉందంటే పద్మశ్రీ అవార్డ గ్రహీత వనజీవి రామయ్య బయోపిక్ సినిమా తీయడం ఖమ్మం జిల్లా అదృష్టమని రామయ్య సేవలను గుర్తించి వారి పేరు మీదుగా బయోపిక్ తీయడం అభినందనీయమని హీరో బ్రహ్మాజీని రమేష్ అభినందించి ఘనంగా సన్మానించారు.



## కిక్ బాక్సింగ్ క్రీడా అసోసియేషన్ ఇన్చార్జిగా అడ్డంకి విజయ్ కుమార్



తెలంగాణ దినపత్రిక : నవంబర్ 22:

నిజామాబాద్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ వారి తరపున అడ్డంకి విజయ్ కుమార్ ఎడపల్లి , బోధన్ మండల ఇంచార్జిగా ఎంపికయ్యారు మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ నాగయ్య, మండల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విజయ్ కుమార్ ని ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విజయ్ కుమార్ బాల్యం నుండి క్రమశిక్షణతో కిక్ బాక్సింగ్ క్రీడలో నైపుణ్యతని పొందినారు. మండల పాఠశాల విద్యార్థులకు.ఈ క్రీడని శిక్షణ ఇవ్వడానికి ఉత్సవంగా ఉన్నారని తెలిపారు. భవిష్యత్తులో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉన్నత క్రీడా పదవి బాధ్యతలు చేపట్టి ముందుకు వెళ్ళాలని విజయ్ కుమార్ ని మండల విద్యాధికారి నాగయ్య , అభినందించారు.

## ఆర్ఎస్ఎస్ జనజాగరణ అభియాన్ ప్రారంభం

వేములవాడ, నవంబర్,22 తెలంగాణ పత్రిక.

రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో ఆర్ ఎస్ ఎస్ జనజాగరణ అభియాన్‌కు శనివారం ప్రారంభించారు. పట్టణంలోని మార్కండేయ కాలనీలో ఉన్న అంబా భవాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వయం సేవకులు ఇంటింటికీ వెళ్లి జనజాగరణ కార్యక్రమాన్ని చేపట్టారు.సంఘ్ సిద్ధాంతాలు, సేవా కార్యక్రమాలు, సమాజ నిర్మాణంలో సంస్థ పోషిస్తున్న పాత్రను సేవకులు ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటిని సందర్శిస్తూ కుటుంబ విలువలు దేశభక్తి గురించి, సంఘ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సహ కార్యవాహ్ కోపల్ల రాజన్న, కోనం పుల్లారెడ్డి, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డి పోలీసులకు ఫిట్నెస్ పరీక్ష కీలకం

## ఎస్పి పరితోష్ పంకాజ్

సంగారెడ్డి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో శనివారం వీక్లీ పరేడ్ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ మాట్లాడుతూ, పోలీసులకు ఫిట్నెస్ అనేది చాలా కీలకమని వారి ఆరోగ్యం కోసమే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వహించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. పోలీసులంటేనే ఎవరు భయపడకుండా నేరుగా వారి బాధలను చెప్పుకోవాలని ఆయన తెలిపారు. ప్రజల గూడా ఇలాంటి మోసాలకు పాల్పడకుండా ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా పోలీసులు ఫిట్నెస్ గా ఉండి తమ డ్యూటీలను సక్రమంగా చేసుకుని క్రమశిక్షణతో విధులు నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు.



# విద్యార్థిపై సుష్మ టీచర్ దండన. బోధన్ ప్రభుత్వపాఠశాల. రాకసిపేట్



తెలంగాణ తెలుగు దినపత్రిక. బోధన్ నవంబర్. 22.

నిజామాబాదు జిల్లా బోధన్ ప్రభుత్వ వసతి గృహ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి పై సుష్మా అనే టీచర్ విద్యార్థిని దండించడం జరిగింది ఇద్దరు విద్యార్థులు కొట్టుకుంటుండడం చూసి టీచర్ మందలించి సందాయించడంలో విద్యార్థుల వినకపోవడంతో కర్రతో దండించడం జరిగింది అయితే ఆ విద్యార్థి చేర్చి ఈ బలమైన గాయం అవడం వలన ఆ విద్యార్థికి హాస్పిటల్కి తీసుకెళ్లి ట్రీట్మెంట్ చేయించడం జరిగింది ప్రభుత్వ ఉద్యోగి అయిన సుష్మా టీచర్ తప్పు అని తెలిసి కూడా కొట్టడం జరిగింది. ఇలాంటి ప్రభుత్వ టీచర్ అయినటువంటి సుష్మ పైన మండల విద్యాశాఖ అధికారి గాని లేదా జిల్లా విద్యాశాఖ అధికారి అయినా సరే కఠినమైన చర్య తీసుకోవాలి పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# "సన్నాలకు బోనస్ చెల్లింపు.. సీఎం చిత్రపటానికి పాలాభిషేకం...



సదాశివనగర్, నవంబర్22(తెలంగాణ పత్రిక):

రైతులకు బోనస్ డబ్బులు చెల్లించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సదాశివనగర్ మండలం వజ్జెపల్లి తండాలో రైతులు సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.తండాలో కాంగ్రెస్? పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం రైతులు మాట్లాడుతూ..ప్రకృతి వైపరీత్యాలు..అకాల వర్షం వల్ల రైతన్నలకు సరిగా దిగుబడి రాక ఇబ్బందులు పడుతున్న తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి సన్నాలకు బోనస్? ఇవ్వడం హర్షదాయకమన్నారు.కాంగ్రెస్? ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని రైతులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్,నాయకులు సర్దార్ నాయక్,భోజ్యానాయక్,సరిచంద్,రాంచంద్,బలిరామ్,ధూమనాయక్,బావుసింగ్,గోవింద్,హీరా,లాల్ సింగ్,మంగ్య,లక్ష్మణ్,కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# "అభివృద్ధికి ఆమడ దూరం.. అందుబాటులో లేని ప్రభుత్వ భవనాలు!



సదాశివనగర్, నవంబర్22(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండల పరిధిలోని సజ్జానాయక్,పూర్యనాయక్,వజ్జెపల్లి,యాచారాం,లక్ష్మినాయక్ తండాలో అభివృద్ధి పనులు అంతంత మాత్రంగానే జరుగుతున్నాయి.తండాలో సరైన డ్రైనేజీ వ్యవస్థ రోడ్ల వ్యవస్థ లేకపోవడంతో అపరిశుభ్ర వాతావరణం కనిపిస్తుంది.ఒక్కో తండాలో 8 నుంచి 10 వార్డులు సుమారు 1000లకు పైచిలుకు జనాభా ఉన్నప్పటికీ అభివృద్ధికి ఆమడ దూరంలో తండాలు ఉందనడంలో సందేహం ఏమీ లేదు.ఇక గ్రామంలో పంచాయతీ కార్యాలయ భవనం లేక ప్రభుత్వ పాఠశాలలో,కమ్యూనిటీ హాలులో పంచాయతీ కార్యాలయాలు ఏర్పాటు చేశారు.తండాలో అంగన్వాడి భవనం పూర్తి కాకపోవడంతో అంగన్వాడీ కేంద్ర లక్ష్యం నీరుగారుతుంది.అధికారులు స్పందించి తాండల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తండా ప్రజలు కోరుతున్నారు.

# రాయికోడ్ పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం విజయవంతంగా

-విద్యార్థుల అభ్యాస ఫలితాలను బలోపేతం

సంగారెడ్డి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా మండల రాయికోడ్‌లోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల రాయికోడ్ పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. అన్ని కాంప్లెక్స్ పాఠశాలల నుండి ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ఈ సమావేశంలో చురుకుగా పాల్గొని, విద్యార్థుల అభ్యాస ఫలితాలను బలోపేతం చేయడానికి అవసరమైన కీలకమైన విద్యా కార్యక్రమాలను చర్చించారు. సమావేశానికి ప్రధాన అతిథిగా హాజరైన శ్రీ టి. మాణయ్య గారు పాఠశాలల్లో జరుగుతున్న అభ్యాస కార్యక్రమాలు, బోధనా ప్రభావం, విద్యార్థుల అభివృద్ధి, హాజరు శాతం పెంపు వంటి అంశాలపై స్పష్టమైన



మార్గదర్శకాలు అందించారు కాంప్లెక్స్ చైర్‌పర్సన్ శ్రీమతి ఐ. సంగీత గారు, శ్రీ కె. నాగేష్ గారు, సీనియర్ టీచర్ శ్రీ సయ్యద్ ఖైరత్ అలీ గారు, LFL HM శ్రీ బి. శ్రీనివాస్ గారు సమావేశంలో పాల్గొని, ఉపాధ్యాయులకు పాఠశాల స్థాయి ప్రణాళికలు, బోధనలో వినూత్న పద్ధతులు, విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తి పెంపు వంటి అంశాలపై విలువైన సూచనలు అందించారు అలాగే కాంప్లెక్స్ RPలు తులసి, లావణ్య, మౌనిక, సౌజన్య గారు వివిధ విద్యా కార్యక్రమాల అమలు, , డిజిటల్ టూల్స్ వినియోగం, తరగతి గది నిర్వహణ, మరియు శిక్షణా విధానాలపై ఉపాధ్యాయులకు సమగ్ర మార్గనిర్దేశం చేశారు.వారి ఉనికి, సూచనలు, విద్యా దిశానిర్దేశం మొత్తం సమావేశానికి గొప్ప ప్రేరణనిచ్చాయి. ఈ కాంప్లెక్స్ సమావేశం సమగ్రంగా, ఫలవ్యాప్తంగా జరిగి, ఉపాధ్యాయులలో ఉత్తేజాన్ని నింపింది.

# సామాజిక సేవలో లయన్స్ క్లబ్ ది ప్రత్యేక పాత్ర

తెలంగాణ పత్రిక చారకొండ

సామాజిక సేవలో లైన్స్ క్లబ్బది ప్రత్యేక పాత్ర అని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ జూలూరు రమేష్ బాబు, తహసిల్దార్ ఉమా, ఎస్సై వీరబాబులు అన్నారు. శనివారం చారకొండ మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి, లైన్స్ క్లబ్ ఆమనగల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత దయాబెటిక్ శిబిరాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను అభినందించడంతోపాటు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. శిబిరంలో 265మందికి ఉచితంగా



దయాబెటిక్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు

నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కల్వకుర్తి అధ్యక్షుడు చిగుళ్ల పల్లి శ్రీధర్, జోన్ చైర్మ న్ జూలూరి లింగయ్య, చార్టర్ ప్రెసిడెంట్ కల్మచర్ల రమేష్, ప్రచార కార్యదర్శి గణేష్, మేకల శ్రీనివాస్, గందె రవి, క్యాంపు చైర్మన్ వాడకట్టు సంపత్ కుమార్. నిర్వాహకులు శ్యాంసుందర్, రాముని రామనాథం మాజీ జెడ్పిటిసి వెంకట్ గౌడ్, మాజీ ఎంపిటిసి బలరాం, గజ్జె యాదయ్య, మండల ఆర్య సంఘ అధ్యక్షుడు రాచమల్ల చంద్రశేఖర్, లక్ష్మణ్, జెసిబి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులను ఘనంగా సత్కరించారు.

## ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో హౌసింగ్ ప్యానెల్ ఎన్నికల సమావేశం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 22 తెలంగాణ పత్రిక

ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ కో–ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వర్యంలో రామచంద్రాపురం భారతి నగర్ డివిజన్ పరిధిలోని ఒక ఫంక్షన్ హాల్‌లో నాలుగు లేఅవుట్ల హౌసింగ్ ప్యానెల్ ఎన్నికలపై అవగాహనా సమావేశం జరిగింది. 1982లో నారాయణరావు లేఅవుట్‌లో ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు సహా తెల్లాపూర్, కొల్లూరు, అమీన్పూర్, పటాన్‌చెరు పరిధుల్లోని బాధితులు ఈ సమావేశానికి హాజరయ్యారు. నాలుగు లేఅవుట్లకు సంబంధించిన బాధితులందరూ ఒకే ఉద్యమంగా, ఒకే యూనియన్‌గా ఏర్పడటం ద్వారా సమస్యల





పరిష్కారం సాధ్యమవుతుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. ఈ నెల 24వ తేదీన నాలుగు లేఅవుట్లకు హౌసింగ్ ప్యానెల్ ఎన్నికలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రతి బాధితుడు పాల్గొని కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ సహకారంతో నాలుగేళ్లుగా



ఎదురుచూస్తున్న తమ ప్లాట్ల సమస్యలు పరిష్కారం దిశగా కదిలేందుకు ఈ యూనియన్ కృషి చేస్తుందని, లేఅవుట్లలో ఉన్న ప్రతి ఒక్క బాధితుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు లేఅవుట్లకు చెందిన బాధితులు, సభ్యులు భారీగా పాల్గొన్నారు.

# సాంస్కృతిక సేవలో శాలివాహన వంశీయుల గొప్పగాధ

-సినీ నటుడు వనజీవి రామయ్యకు ఘన సన్మానం

(తెలంగాణ పత్రిక నవంబర్ 22 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సైన్యపతి మరియూ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలివాహన వంశీయుల ఐక్యత, సాంస్కృతిక పరిరక్షణ, యువతకు జాతీయ భావజాలం పట్ల అవగాహన కల్పించే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రముఖ సినీ నటుడు, వనజీవి రామయ్య జీవితచరిత్రను తెలుగులో తెరక్కెక్కిస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని సంఘ ప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఖమ్మం జిల్లా కోటి మొక్కల ప్రాంగణంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా, మండలానికి చెందిన శాలివాహన వంశీయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. శాలివాహన సమాజం నుండి సినీ రంగానికి సేవలందించిన వనజీవి రామయ్య



జీవితం, ఆయన సాధించిన గుర్తింపు, ప్రజలకు అందించిన సందేశాలు యువతకు ఆదర్శంగా నిలుస్తాయని ఈ సందర్భంగా పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. రామయ్య జీవితచరిత్ర ఆధారంగా రూపొందుతున్న ఈ బయోపిక్ ద్వారా శాలివాహన కులపురాణం, వంశములోని గొప్పతనం, సమాజం ఎదుర్కొన్న సమస్యలు, సాధించిన విజయాలు విస్తృతంగా ప్రజల్లోకి చేరతాయని నిర్వాహకులు తెలిపారు. చంద్రమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో సమాజ చరిత్రను ప్రతిబింబించే కీలక ఘట్టాలు ఉంటాయని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధికి, యువత సాధనకు, సాంస్కృతిక పరిరక్షణకు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ కీలకపాత్ర పోషిస్తోందని, ఈ కార్యక్రమం కూడా ఆ దిశగా తీసుకున్న ప్రముఖ ఆలోచన అని నాయకులు అభినందించారు. భవిష్యత్తులో శాలివాహన వంశీయుల ప్రతిభను వెలికితీసేందుకు, వారి సాంప్రదాయాలను ప్రజల్లో విస్తరించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వారు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, జిల్లా నాయకులు, కానుగుల రాధాకృష్ణ తిగుళ్ల వెంకటరమణ దరిపెల్లి కిరణ్ కాంపాటి రమేష్ మొగిలిచర్ల వెంకటేష్ విలాసాగరపు ప్రసాద్ చాదరాశి పల్లి చందు యువత, అభిమానులు పాల్గొని వనజీవి రామయ్యను ఘనంగా సన్మానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## బుల్లెట్ వాహనాల మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగించి జరిమానా విధించిన ట్రాఫిక్ పోలీసులు

(తెలంగాణ పత్రిక నవంబర్ 22 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)

మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి.. వింత శబ్దం, అగ్ని మంట వచ్చే వాటిని అమర్చి, రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయడం,





ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం జరుగుతున్న నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు 20 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ. 1,000 జరిమానా విధించారమని తెలిపారు. ఇప్పటికే సుమారు1000 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకు తొలగించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్ఐ అప్పలనాయుడు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్,బీజేపీ కుట్రలు

**-ఈ ఫార్ములా రేస్ తో హైదరాబాద్ కు ప్రపంచ ఖ్యాతి**
**-విచారణ పేరిట కేటీఆర్ కు ఇబ్బందులను గురి చేస్తే సహించం**
**-కంచర్ల రవి గౌడ్ ఆరోపణ**

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్ 22, తెలంగాణ పత్రిక




కార్ రేస్ వ్యవహారంలో ఎలాంటి అవినీతి జరగకపోయినా, ఈ కేసును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టడానికి కాంగ్రెస్%-%బీజేపీ కలిసి కుట్రలు పన్నుతున్నాయని కంచర్ల రవి గౌడ్ ఆరోపించారు. సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కేటీఆర్ ప్రజల తరపున నిరంతరం పోరాటం చేస్తున్నారని, అదే కారణంగా ఆయనను టార్గెట్ చేస్తూ విచారణ పేరిట వేధింపులకు తెగబడుతున్నారని విమర్శించారు. గత రెండు సంవత్సరాలుగా ఈ కేసును పట్టుకుని కేటీఆర్‌ను ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరుగుతూనే ఉందని ఆయన తెలిపారు. కారు రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే తెలిసినా, విచారణ పేరుతో కాలయాపన చేయడం రాజకీయ కక్షసాధన తప్ప మరేమీ కాదని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ పటంలో నెంబర్ వన్ నగరంగా నిలబెట్టాలనే లక్ష్యంతో కేటీఆర్ తీసుకువచ్చిన ఈ రేసును ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా మలచుకోవడమే లక్ష్యమని రవి గౌడ్ పేర్కొన్నారు. కేటీఆర్‌ను చూసి కాంగ్రెస్ ఎందుకు భయపడుతోందో ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజల కోసం నిలబడి పోరాడే నాయకుడిపై ఎన్ని కేసులు పెట్టినా ఆయన వెనుకడరని చెప్పారు. కావాలనే కేటీఆర్‌పై కక్ష కట్టి ఇబ్బంది పెడితే తెలంగాణ యువత, విద్యార్థులు ఊరుకోరని, రాష్ట్రం అగ్నిగుండం అవుతుందని కంచర్ల రవి గౌడ్ హెచ్చరించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, కాంగ్రెస్%-%బీజేపీ కలిసి ఆడుతున్న ఈ నాటకం ఇక సాగదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు మట్టే శ్రీనివాస్ అనిల్ శ్రీనివాస్ సాయి వెంకటేశం శ్రీకాంత్ మహేష్ అరవింద్ రాముల ప్రతాప్ పాల్గొన్నారు

## జి గురుస్వామి ఆధ్వర్యంలో శబరిమలకు అడుగడుగున స్వామియే శరణం అయ్యప్ప అంటూ పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప స్వాములు

నిర్మల్ మండల్ రూలర్ నవంబర్ 22( తెలంగాణ పత్రిక)





నిర్మల్ మండల కేంద్రంలో హిందూ పంచాంగం ప్రకారం, కార్తీక మాసం నుంచి మకర సంక్రాంతి వరకూ శబరిగిరుల్లో శివకేశవుల కుమారుడు శ్రీ మణికంఠుని అయ్యప్ప మాల ధరించి దర్శించుకుంటారు. 41 రోజుల పాటు కఠినమైన నియమ నిష్టలు, భక్తి శ్రద్ధలతో అయ్యప్ప దీక్షను కొనసాగిస్తారు. దీక్షలో భాగంగా కటిక నేలమీద పడుకోవడం, 41 రోజుల పాటు చల్లని నీళ్లతో స్నానం వంటి కఠిన నిబంధనలను పాటిస్తారు. ఇంతటి కఠిన నిబంధనలను పాటిస్తూ ఓ భక్తుడు మహా పాదయాత్ర చేపట్టడం విశేషం. సుమారు 1550 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టి తన భక్తి భావాన్ని చాటుకుంటున్నాడు. నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన జి గురుస్వామి.....తొలుత 11 మంది అయ్యప్ప స్వాములతో ప్రారంభమైన మహా పాదయాత్ర అంచలంచెలుగా ఎదిగి నేడు 52 మంది అయ్యప్ప స్వాములతో కొనసాగుతుంది. ఎముకలు కొరికే చలిని సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేపట్టడం పట్ల తన మిగిలిన జీవితానికి ఆదర్శంగా నిలుస్తుంది అంటున్నాడు. జిగురు స్వామి. అయ్యప్ప దీక్ష కాలంలో ఎలాంటి హంగు, ఆర్భాటాలు, లేకుండా సామాన్య జీవన గడపడం అలవడుతుందని, అయ్యప్ప మాలను ధరించిన వెంటనే ప్రతి ఒక్కరిలోనూ నేను అన్న భావన తొలగిపోతుందన్నారు జి గురుస్వామి

# విద్యార్థులచే వందేమాతర గీతం ఆలపించిన బిజెపి







**-దేవరుప్పుల చౌరస్తా వద్ద బాలయేసు విద్యార్థుల మానవహారం**
**-అణువణువునా దేశభక్తిని చాటేందుకే ఉత్సవాలు**
**-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి**

దేవరుప్పుల, నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల చౌరస్తా వద్ద మండల బిజెపి అధ్యక్షుడు బస్వ భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం బాలయేసు పాఠశాల విద్యార్థులచే వందేమాతర గీతం ఆలపించారు. స్వాతంత్ర్య సంగ్రామ రణనినాధం -వందేమాతరం.. బ్రిటీష్ తెల్లదొరల చేతిలో బంధి అయిన భరతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచే సిన వందేమాతరం గీతం 150ఏళ్ళు పురస్కరించుకుని శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద విద్యార్థులతో మానవహారం చేపట్టి ప్రజలతో కలిసి సామూహికంగా వందేమాతరం గీతం ఆలపించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ చేతిలో పురుడోసుకున్న వందేమాతరం లక్షలాదిమంది ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచేసి స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ముందుండి పోరాడే విధంగా స్ఫూర్తిగా నిలిచిందన్నారు. లక్షలాది మంది యువత దేశ మాత విముక్తి కోసం తమ తన్,మన్,ధన్ సర్వస్వాన్ని త్యాగం చేయడానికి వందేమాతర గేయం ప్రేరణ కల్పించిందన్నారు. భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహానుభావులు వందేమాతరం స్పూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం తెగించి కొట్లాడారన్నారు. అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారన్నారు. ఇంతటి స్పూర్తి వంత మైన రణనినాదం వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అందరిలో మరొక సారి దేశభక్తి ని పురిగొల్పే విధంగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో నివసిస్తున్న ప్రజలుగా మన యొక్క స్పూర్తి గీతం, జాతీయ గీతం అయిన వందేమాతరం గీతం ప్రతీ ఒక్కరూ విధిగా ఆలపించాలన్నారు. స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో దేశ మాత విముక్తి కోసం బలిదానాలు చేసుకున్న అమరవీరులకు నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చింత సృజన్, మండల ప్రధాన కార్యదర్శి పన్నీరు రాజు, మండల ఉపాధ్యక్షులు భాస్కర్, సీనియర్ నాయకులు గోలి ఉప్పల్ రెడ్డి, బాలయేసు పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలు కాల్చకండి

**మండల వ్యవసాయ అధికారి కె.యోగిత**

కథలాపూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 22



జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని గంభీర్ పూర్ గ్రామంలో ని మ్యాకల రవికుమార్,ఏనుగుల రాజేశం, కమల్ల రాజేశం పొలంలో వరి కొయ్యలు కాల్చకుండా రోటవేటర్ సహాయం తో నేలలో దున్నే లిఆదర్శ వ్యవసాయవిధానంలిని గమనించడం జరిగింది. పంట అవశేషాల దహనం వలన భూసారం తగ్గుతుంది భూమిలో ఉండేటటువంటి అన్ని రకాల సూక్ష్మక్రిములు, వానపాములు లాంటి రైతు నేస్తం అయినటువంటి జీవులు దహించబడతాయి దీనివలన పంటలకు మేలు చేసేటటువంటి సూక్ష్మజీవులు చనిపోతాయి మరియు భూమిలో ఉండే పోషకాలు నిరుపయోగంగా మారుతాయి, పర్యావరణం దెబ్బతింటుంది. పంట అవశేషాలకు నిప్పు పెట్టినప్పుడు చాలా రకాలుగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది విద్యుత్తు సరఫరా జరిగే లైన్లో కింద పంట అవశేషాలను కాలబెట్టడం వల్ల ఎన్నో రకాల ప్రమాదాలు గతంలో జరిగి ఉన్నాయి. సారవంతమైన మృత్తిక ఏర్పడాలంటే ఎన్నో వేల సంవత్సరాల సమయం పడుతుంది. అలాంటి నేలను రైతు సోదరులు కేవలం పంటల అవశేషాలను కాల్చడం వల్ల వెంటనే మృత్తిక క్రమక్షయం జరుగుతుంది. ఉష్ణోగ్రతలు ఎక్కువ కావడం వలన వేసిన పంట ఎదుగుదల మీద ప్రభావం చూపెడుతుంది. రైతు సోదరులు పంట అవశేషాలను కాల్చకుండా పంటను రోటవేటర్ సహాయంతో చిన్న చిన్న ముక్కలుగా విచ్చిన్నం చేసి ఒక తడి నీరుపెట్టి ఎస్ ఎస్ పి కలియ దున్నడం వలన మరియు వేస్ట్ డీకంపోజర్ లాంటివి వినియోగించి కలియదున్నినప్పుడు తొందరగా పంట అవశేషాలు కుళ్ళిపోయి తర్వాత పంటకి కావలసినటువంటి పోషకాలు అన్ని అందుతాయి దీని వలన రసాయనిక ఎరువుల వినియోగం చాలావరకు తగ్గించుకోవచ్చు. మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని,అదేవిదంగా ప్రతి ఒక రైతు ఇటువంటి రైతులను ఆదర్శం గా తీసుకుని వరి కొయ్యలు కాల్చకుండా, నేల అరోగ్యన్ని కాపాడుతూ ముందు తరాలకు మంచి సారవంతమైన నేలలను అందించాలని తెలియచేయడం జరిగింది.

## సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు సిఐటియు ధర్నా




సంగారెడ్డి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

నాలుగు లేబర్ చట్టాలపై కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదలకు నిరసనగా సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం నోటిఫికేషన్ పత్రాలను దహనం చేశారు. జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ, 29 లేబర్ చట్టాలు రద్దుచేసి నాలుగు లేబర్ చట్టాలు తీసుకురావడం సరికాదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి నోటిఫికేషన్ 29 లేబర్ చట్టాలు ఎక్కడ నాలుగు లేబర్ చట్టాలు ఎక్కడ అనే ప్రశ్నకు సరైన జవాబు దొరకకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పని ఏదానికి పొత్తు లేకుండా ఉందని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పొట్ట కొట్టే ప్రయత్నంలో కార్మికులలో ఇలాంటి ఉత్సవం లేకుండా చేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం విధానాలు కార్మికులను దీనస్థితికి చేర్చేలా చేస్తుందని మండిపడ్డారు. ఈ యొక్క ధర్నాలో నాయకులు మాణిక్యం, యాదగిరి మల్లేశం పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో ప్రతి పల్లె పల్లె నా గులాబీ జెండా ఎగురవేయడం ఖాయం

**(( రైకోడ్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూతి నగేష్ ))**

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్ :నవంబర్ 22న్యూస్



రానున్న స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి విజయం సాధించుకోవాలి. కెసిఆర్ సంక్షేమ పథకాలు విజయానికి దోహద పడతాయి. స్థానిక ఎన్నికల్లో బి ఆర్ఎస్ విజయ డంక మోగడం ఖాయమని రైకోడ్ మండల్ బి ఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు భూతి నగేష్ తన అభిప్రాయాన్ని తెలంగాణ పత్రిక ద్వారా తెలియపరచడం జరిగింది.

## ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభించిన..

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్**



నర్సంపేట నవంబర్ 22 తెలంగాణ పత్రిక

నర్సంపేట మండలం లక్నెపల్లి గ్రామ%శీ%లో మహిళాసంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఐ కె పి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి. శ్రీనివాస్ .ఈ యొక్క కార్యక్రమంలో నర్సంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్ గౌడ్, నర్సంపేట సొసైటీ మాజీ వైస్ చైర్మన్ పాలాయి, రవికుమార్ , లక్నపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు అయిలోని, అశోక్, కత్తి రాజు, కత్తి వేణు విక్రమ్, ప్రభుత్వ అధికారులు మహిళా సంఘం నాయకురాల్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలి..

## కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్లు వెంటనే రద్దు చేయాలి...

**స్థానిక ఆఫీస్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ.. బస్టాండ్ ముందు నోటిఫికేషన్ కాపీలు దగ్ధం..**

**-సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్...**

సదాశివపేట,నవంబర్ 22,(తెలంగాణ పత్రిక )

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ అమలు చేస్తామని విడుదల చేసిన నోటిఫికేషన్ తక్షణమే రద్దు చేయాలని , కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు ఆఫీస్ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ కాపీలను నేడు దగ్ధం చేయడం జరిగింది.. ఈ సందర్భంగా వి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుంది అన్నారు. అనేక సంవత్సరాల క్రితం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడుదాలకు అనుకూలంగా తయారు చేసింది అన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మార్చింది అన్నారు. కార్మికుల యొక్క శ్రమ శక్తిని పెట్టుబడుదారులకు దారాదత్తం చేయడానికి పెట్టుబడుదారుల లాభాల కోసమే కార్మిక చట్టాలను మార్చింది అన్నారు.. యూనియన్ లేని స్థలంగా ఉండాలని యూనియన్లను నిర్వీర్యం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది.. కార్పొరేట్ సంస్థల వ్యాపారం కోసమే వారి అభివృద్ధి కోసమే కార్మిక హక్కులను మొత్తం కాల రాస్తుంది అన్నారు.. తక్షణమే కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలని లేదు ఎడల పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ నాయకులు నర్సింలు,కృష్ణమూర్తి,హరికృష్ణ,మోహన్ చారి, శ్రీనివాస్ మూర్తి, నాగరాజు చౌదరి, మనిష్, రుక్కమ్మ, లక్ష్మి, మొగులమ్మ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్

GENERAL NEWS

## బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



ముధోల్:22నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షమీమ్ గారి తమ్ముడి భార్య అనారోగ్య కారణంతో ఇటీవలే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గడ్డి గారి విట్టల్ రెడ్డి శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి,కష్ట సమయంలోనే ధైర్యంగా ఉండాలని భరోసాను ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే వెంట ఏఎంసీ వైస్ చైర్మన్ ఎండి ఫారుక్ అహ్మద్, మాజీ ఎంపీపీ ఎజాజోద్దీన్,మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మగ్దూమ్, సమీ, బషీర్, అబిద్, ఏఎంసి డైరెక్టర్ అరుణ్ తో పాటు కార్యకర్తలు ఉన్నారు.

## గంగాధర మండల క్రికెట్ అసోసియేషన్ జట్టుకు టీ-షర్టులు పంపిణీ



గంగాధర నవంబర్ 22 (తెలంగాణ పత్రిక) :

గంగాధర మండల క్రికెట్ అసోసియేషన్ జట్టు క్రీడాకారులకు అయిన కొత్త జైపాల్ రెడ్డి టీ-షర్టులను స్పాన్సర్ చేయగా యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ సర్పంచ్ నాగారపు సత్యం యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులకు టీ-షర్టులు పంపిణీ చేశారు. గత పదిహేను రోజులుగా గంగాధర మండల కేంద్రంలో కొనసాగుతున్న ఉమ్మడి జిల్లా క్రికెట్ గ్రేస్ బాల్ టోర్నమెంట్‌లో భాగంగా కరీంనగర్ క్రికెట్ అసోసియేషన్ జట్టు, సోఫా అకాడమీ మధ్య జరిగిన హోరాహోరి మ్యాచ్‌లో కరీంనగర్ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి యువ నాయకులు ఠాగూర్, చెక్కబండి ప్రశాంత్ రెడ్డి, మోతె శ్రీహరి రెడ్డి, గుర్రం మనోజ్ సాయి కృష్ణ, క్రికెట్ కోచ్ గంట విజయ్, లవకుమార్, ప్రణయ్, ఉపేందర్, రాసురి సంజీవ్, హరి పటేల్, అలషి, వేణు, హరీష్ తదితరులు హాజరయ్యారు.

## జగిత్యాల బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సామూహిక వందేమాతర గీతాపాలన లో పాల్గొన్న రామగుండం ఇంచార్జి కందుల సుధారాణి.



జగిత్యాల జిల్లా నవంబర్ 22 తెలంగాణ పత్రిక

ఈరోజు భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షులు కొక్కు గంగాధర్ గారి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతినీ పురస్కరించుకొని స్థానిక ఓల్డ్ హైస్కూల్లో సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సుధారాణి. బిజెపి జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు గారు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ . సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు దేశానికి చేసిన సేవలు కొనియాడుతూ ప్రతి విద్యార్థి గుండెల్లో దేశభక్తి నింపుకోవాలని వారు పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్. ప్రధాన కార్యదర్శులు ఆముద రాజు .సిరికొండ రాజన్న. బిజెపి జిల్లా మరియు పట్టణ నాయకులు. రాగిళ్ల సత్యనారాయణ. దశరథ రెడ్డి. పెద్ద గంగారం. ఇట్నేని రమేష్. కళావతి. ఇట్యాల రాము. గాదాసు రాజేందర్. కొప్పు భాస్కర్. జున్ను సంతోష్. పవన్ సింగ్. మేడిపల్లి పుష్ప రెడ్డి. కదర్ల లావణ్య. గుండేటి గోపి. పిండేరు భానుప్రియ. సోమలక్ష్మి. సింగం పద్మ . మేకల లక్ష్మి. మామిడాల కవిత. కాయతి శంకర్. రాపర్తి రాజు. తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడి పూజ భక్తి శ్రద్ధలతో

-అయ్యప్ప ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కాంగ్రెస్ పార్టీ యువనేత కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్ష..

-అయ్యప్ప స్వామి అనేది నమ్మకం, నియమం, నియంత్రణలకు ప్రతీక. భారతీయ జనతా పార్టీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, నవంబర్ 22, (తెలంగాణ పత్రిక)





చందానగర్ పీ.జే.ఆర్ ఎంక్లైవ్ లోని అపర్ణ గార్డెనియా కాలనీలో శనివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు అయ్యప్ప మహా పడి పూజ ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ధర్మపథంలో నడచే అయ్యప్ప భక్తులకు ప్రత్యేకమైన ఈ పడి పూజను గురు స్వాములు పురోహితులు వేద మంత్రోచ్చారణ శరణు ఘోషల మధ్య ఆచారప్రకారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన భారతీయ జనతా పార్టీ శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ యువ నాయకులు రవి కుమార్ యాదవ్, భక్తజనుల మధ్య ప్రసంగిస్తూ, అయ్యప్ప స్వామి అనేది నమ్మకం, నియమం, నియంత్రణలకు ప్రతీక. ఆయన ఆశీస్సులు ప్రతి కుటుంబంపై, ప్రతి ఇంటిపై ఎల్లప్పుడూ వర్షించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను, సమాజంలో శాంతి సౌభ్రాతృత్వం నెలకొని ప్రజలు ఐక్యతతో ముందుకు సాగాలని ఆశిస్తున్నాను అని అన్నారు. తదనంతరం కట్ల చంద్రశేఖర్ రెడ్డి, మాట్లాడుతూ, సమాజ సేవలో ధార్మిక కార్యక్రమాల పాత్ర ముఖ్యమని, ఆధ్యాత్మికత మనసుకు ప్రశాంతతను, కుటుంబాలకు శ్రేయస్సును తీసుకువస్తుందని పేర్కొన్నారు. కాలనీ లలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు తరచూ నిర్వహించడం శుభపరిణామాలకు దారితీస్తుందని అన్నారు. కార్యక్రమంలో చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ గణనీయంగా పాల్గొనగా, పడి పూజ అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. సంగీత బృందం నిర్వహించిన భక్తిగీతాలు కార్యక్రమానికి మరింత భక్తి వాతావరణాన్ని కలిగించాయి. అయ్యప్ప మాలదారులు, స్థానిక యువత ప్రత్యేక పడి ప్రదర్శన ఇవ్వగా, భక్తులు హరిహర సుతుని నామస్మరణలో తేలిపోయారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, చందానగర్ డివిజన్ నాయకులు, వివిధ కాలనీల వాసులు, మహిళాలు ప్రతినిధులు, అయ్యప్ప సేవాసంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కాలనీ కమిటీ సభ్యులు సమన్వయం తో సహకరించి విజయవంతం చేసినందుకు గాను పడిపూజ నిర్వాహకులు కాట్ల చంద్రశేఖర్ రెడ్డి, వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు..

# రైతులకు ఆయిల్ ఫామ్ సాగు ఎంతో మేలు.

-ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాస్, అసిస్టెంట్ రిజిస్టర్ ఇందిరా, పతాంజలి డివిజనల్ అధికారి వెంకట్

కోదాడ : నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)



రైతులకు ఆయిల్ ఫామ్ సాగు ఎంతో మేలు అని యర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, అసిస్టెంట్ రిజిస్టర్ ఇందిరా, పతాంజలి డివిజనల్ అధికారి వెంకట్ అన్నారు. శనివారం మండల పరిధిలోని యర్రవరం పిఎస్ఈఎస్ కార్యాలయంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. పంట సాగులో పాటించవలసిన నీటి యాజమాన్యం,ఎరువుల యాజమాన్యం మూడు సంవత్సరాలు దాటినా కాపుకి వదిలిన ఆయిలపామ్ తోటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు క్రొత్తగా వేయదలచిన రైతులకు ప్రభుత్వం అందించే రాయితీ గురించి వివరించారు.ఆయిలపామ్ పంటకు ప్రభుత్వం డ్రిప్, మొక్కలకు,నాలుగు సంవత్సరాల వరకు అందిస్తున్న సహకారాన్ని,ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభలను దృష్టిలో ఉంచుకొని ఆసక్తి ఉన్న రైతులు ఆయిలపామ్ పంట వేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు నలజాల రామయ్య, నలజాల గోవర్ధన్, రావుల వెంకటేశ్వర్లు, మందాది శ్రీను, అన్వేష్ కుమార్, సీఈవో మౌలాలి, ఎస్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళ శక్తి చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

గంగాధర నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):




గంగాధర మధురానగర్‌లో జరిగిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలకు నాణ్యమైన చీరలను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. 31 మంది లబ్ధిదారులకు రూ. 31,03,596 విలువైన కళ్యాణ లక్ష్మీ చెక్కులు, అలాగే 34 మంది లబ్ధిదారులకు రూ. 8,57,500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ,మహిళల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. "మహిళలే కేంద్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ప్రతి ఆడపడుచు ఆత్మగౌరవాన్ని పెంచేలా నాణ్యమైన చీరలు పంపిణీ చేస్తున్నాం," అని తెలిపారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేలా ఇందిరా మహిళా శక్తి చీరల తయారీ ఆర్డర్లు ఇచ్చినట్లు చెప్పారు. చొప్పదండి నియోజకవర్గంలోని ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీర అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. "రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం," అని పేర్కొన్నారు. చీరలను స్వీకరించిన మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, ప్రధాన కార్యదర్శి దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, బూరుగు గంగన్న, రేండ్ల రాజిరెడ్డి, గుజ్జుల బాపురెడ్డి, మంత్రి మహేందర్, గరిగంటి కరుణాకర్, బొంగని సాయన్న, వంగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల గౌరవంతోనే ఇందిరమ్మ చీరల పంపిణీ -ఎమ్మెల్యే జారె

(తెలంగాణ పత్రిక నవంబర్ 22 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)





దమ్మపేట అన్నపురెడ్డిపల్లి మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిర మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి దమ్మపేట కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు స్వయంగా చీరలను అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్థితి బలపడాలని వారి కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు ప్రతి మహిళకు గౌరవం దక్కాలానే ఆలోచనతో ఇందిరమ్మ చీరలు పేరుతో ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు అదేవిధంగా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో కలిసి స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరలను పంపిణీ చేశారు గ్రామీణ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా వివరించారు..

# బీరంగూడ త్రివేణి స్కూల్‌లో సాలడ్ మేకింగ్ కార్యక్రమం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 22 తెలంగాణ పత్రిక



రామచంద్రాపురం బీరంగూడ కమాన్ వద్ద ఉన్న త్రివేణి స్కూల్‌లో గురువారం తల్లిదండ్రుల సమక్షంలో సాలడ్ మేకింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యకరమైన ఆహారం ప్రాముఖ్యతను విద్యార్థులకు అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని పాఠశాల నిర్వహించిందని నిర్వాహకులు తెలిపారు. తల్లిదండ్రులు-పిల్లలు కలిసి పౌష్టికాహారంతో కూడిన వివిధ రకాల సాలడ్లు తయారు చేసి తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్థానిక పోరుకు సై అంటున్న యువత

-సర్పంచ్ గా పోటీ చేసేందుకు యువత ఆసక్తి
-ప్రశ్నించే గొంతుగా ఉంటామని ప్రజలకు భరోసా

నార్సింగి నవంబర్ 22 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని అన్ని గ్రామాల్లోని యువకులు స్థానిక ఎన్నికల పోరులో పోటీ చేసి తమ సత్తా ఏమిటో చూపించాలనే కుతూహలంతో ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై గ్రామ యువత ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గ్రామాల్లో సమస్యలపై ప్రశ్నించే గొంతుకలుగా మారుతున్నారు. అన్ని రాజకీయ పార్టీల్లోని యువకులు రాజకీయ నాయకులుగా ప్రజాప్రతినిధులుగా మారాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా రాజకీయ పార్టీల నుండి పార్టీ అభ్యర్థిగా గుర్తింపు కోసం నిరీక్షిస్తున్నారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో ఎక్కువ మంది యువకులు పోటీ చేసేందుకు ఉబలాటపడుతున్నారు. చాలామంది యువకులు



డిగ్రీలు చదివి ఎలాంటి ఉద్యోగ ఉపాధి లేకపోవడంతో స్థానిక సంస్థల్లో పోటీ చేయాలని ఆలోచన చేస్తున్నారు. ఆర్థికంగా ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన యువకులు ఈ దఫా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాజకీయలో రాణించాలని ఆశ పడుతున్నారు. రాజకీయ పార్టీలు సైతం యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపు ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. దీంతో 25 నుంచి 40 సంవత్సరాల మధ్య యువకులు ప్రతి గ్రామంలో పోటీ చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. యువకులు రాజకీయాల్లోకి వస్తే 30 సంవత్సరాల పాటు స్థానికంగా ఉండి పార్టీలను పట్టుకొని ఉంటారని రాజకీయ పార్టీలో ఆలోచన. ఈసారి రాజకీయ పార్టీలు స్థానిక ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో యువకులకు పార్టీ టికెట్లు ఇచ్చి పోటీలో ఉంచే అవకాశం ఉంది. యువకులు పరిషత్ ఎన్నికలైన ఎంపీటీసీ,జడ్.పీ.టీ.సీ లకే కాకుండా పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్,వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేసేందుకు యువత పోటీ చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఈ సారి జరగబోయే పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్,బిఆర్ఎస్,బీజేపీ ప్రధాన రాజకీయ పార్టీల్లో యువతకు ఏ పార్టీ అవకాశం ఎక్కువగా కల్పిస్తుంది అనేది ఆసక్తిగా మారింది. ఆర్థికంగా ఉన్న కుటుంబాల నుంచి వచ్చిన యువకులు ఈ దఫా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాజకీయలో రాణించాలని ఆశ పడుతున్నారు.

## స్వతంత్ర ఉద్యమం కోసం జాతిని జాగృతం చేయడానికి ఉద్భవించిన వందేమాతర గీతం

- వందేమాతరం 150 సంవత్సరాల మహోత్సవం...
- ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసన సభ్యులు, జాతీయ నాయకులు మార్తినేని ధర్మారావు పాల్గొన్నారు...

నర్సంపేట నవంబర్ 22 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గం, నర్సంపేట పట్టణ కేంద్రంలోని వరంగల్ రోడ్ చౌరస్తా వద్ద మన తల్లి భూమి గౌరవాన్ని ప్రతిధ్వనించే వందేమాతరం జాతీయ గీతం 150 వ సంవత్సరం సందర్భంగా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బన్నా ప్రభాకర్ అధ్యక్షతన,భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ కుటుంబ సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులతో కలిసి వందే మాతర





గేయం ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ధర్మారావు ,రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఆనాడు స్వతంత్ర ఉద్యమం కోసం జాతిని జాగృతం చేయడానికి ఉద్భవించిన వందేమాతర గీతం ఎంతో మంది ఉత్తేజ పరిచి యువతలో దేశభక్తి నింపి తెల్లవాడిని తరిమి కొట్టి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ప్రతి వ్యక్తిలో దేశభక్తి నిండి ఉండాలని ఎక్కడున్నా దేశం కోసం భారత సంస్కృతిని కాపడం కోసం భారత ఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాపింప చేయడం కోసం పనిచేయాలని అన్నారు,నర్సంపేట నియోజకవర్గంలో జాతీయ వాద

## ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన స్థలం అన్యాక్రాంతం

-కాపాడవలసిన బాధ్యత రెవెన్యూ అధికారులది ప్రజా ప్రతినిధులది.

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 22.

స్థానిక ఎమ్మార్వో తక్షణమే చొరవ చూపి పాఠశాల కోసం కేటాయించిన స్థలానికి చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేసి కబ్జా కోర్ల నుండి స్థలాన్ని రక్షించి, పేద విద్యార్థినీ, విద్యార్థులు చదువుకునే విధంగా చొరవ చూపి పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్,కూకట్‌పల్లి మండల రెవెన్యూ పరిధిలోని అంబేద్కర్ కాలనీ సర్వే నం. 336లో ఉన్న ఎంపిపి స్కూల్ మరియు జెడ్పీహెచ్ పాఠశాలకు కలెక్టర్ కేటాయించిన 4 ఎకరాల 20 గుంటల ప్రభుత్వ స్థలంలో కొందరు ఆలయాల పేరుతో దొంగ కమిటీలు వేసి ఆక్రమించాలని చూస్తున్నారని తెలిసి స్థానిక ప్రజలు ఫిర్యాదు చేసినా అధికారులు సరిగా పట్టించుకోవట్లేదని తెలియజేయగా పాఠశాలకు కేటాయించిన స్థలాన్ని కాపాడి పాఠశాల నిర్మాణ పనులు ప్రశాంతంగా పూర్తి చేసేలా చూడాలని కోరుతూ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వీరమల్ల కేశవరావు , డివిజన్ మాజీ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి , సీనియర్ నాయకులు నర్సింగ్ యాదవ్



ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో ఎమ్మార్వో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ విజయలక్ష్మి కి వినతిపత్రం అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూకట్‌పల్లి మండల రెవెన్యూ పరిధిలోని అంబేద్కర్ కాలనీ సర్వే నం. 336లో ఉన్న ఎంపిపి మరియు జడ్పీహెచ్ఎస్ పాఠశాల నిర్మాణం సంబంధించి కలెక్టర్ 08-09-2022 LC/628/2022 ప్రొసీడింగ్స్ ద్వారా 4 ఎకరాల 20 గుంటల కేటాయించారనీ,ఆ తర్వాత జిల్లా విద్యా శాఖాధికారి, మండల విద్యాశాఖ అధికారికి ఉత్తర్వుల ప్రకారం (ప్రొసీడింగ్స్) నం. 1662/B2 2022. 15-12-2022 ద్వారా తేదీ 17-12-2022 నాడు పంచనామ చేసి అప్పగించారని తెలిపారు, గతంలో సిఎస్సార్ ఫండ్స్ ద్వారా హెచ్ ఏ ఎల్ వారు



పాఠశాలను అభివృద్ధి చేయాలని చూసినా ఆది ముందుకు వెళ్లలేదని, కానీ ఈ ప్రభుత్వ స్థలంలో కొంతమంది కావాలని ఆక్రమణలు చేపట్టాలనే 1200 గజాలలో వివిధ ఆలయాల పేరుతో కమిటీని ఏర్పాటు చేసి కోర్టులో కేసులు వేసి ఆ స్థలాన్ని కొట్టేయాలని ప్రయత్నించి, ఎల్లమ్మ బండ స్కూలు ప్రధానోపాధ్యాలు పై కూడా కేసులు వేసి ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారు, స్థానిక ప్రజలు ఫిర్యాదులు చేసిన అధికారులు సరిగా పట్టించుకోలేదనీ, ఎమ్మార్వో దీనిపై దృష్టి పెట్టీ ఆ స్థలాన్ని అప్పగించి పాఠశాల నిర్మాణ పనులు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కోరారు .ఈ కార్యక్రమంలో కృష్ణంరాజు, వెంకటస్వామి రెడ్డి, కుమార్ యాదవ్ ,రాయల్, సురేష్, ఎస్ కే చాంద్, శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆలయాలలో అయ్యప్ప పడిపూజ లో పాల్గొన్న రవికుమార్ యాదవ్

- అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలి,
- బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 22.

నియోజకవర్గ పరిధిలోనీ గోపనపల్లి రంగనాథ స్వామి ఆలయం వద్ద, వివేకానంద నగర్, విజయ నగర్ కాలనీలో, చందా నగర్ అపర్ణ గార్డెనియా గేటెడ్ కమ్యూనిటీలో మరియు తారానగర్ తుల్జా భవానీ ఆలయం వద్ద నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజా మహోత్సవ కార్యక్రమాలలో సన్నిహితులు,శ్రేయోభిలాషుల ఆహ్వానం మేరకు పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప



స్వామి దీక్షతో కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు చేకూరుతాయ న్నారు, శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహంసుతుడు అయ్యప్ప అని అన్నారు. స్వామి వారి



పడిపూజ మహోత్సవం లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. 41 రోజులు మండలం పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో, ఎన్నో నియమాలతో నిర్వర్తించే ఈ అయ్యప్ప దీక్షను చేపట్టడం వలన ఆ స్వామి వారి కృపాకటాక్షాలు ఉంటాయని హరిహరసుతుడు అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు.

## ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షుడిగా పిన్నింటి తిరుపతిరావు
- ప్రధాన కార్యదర్శిగా కోట శ్యాంకుమార్



కరీంనగర్ నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)

కరీంనగర్ కేంద్రంలో జరిగిన ఎస్టీయూ జిల్లా కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికల్లో పిన్నింటి తిరుపతిరావు జిల్లా అధ్యక్షుడిగా, కోట శ్యాంకుమార్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. సాన కిషన్ రాష్ట్ర కౌన్సిలర్‌గా, దాసరి సుభాష్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ బకాయిలను ప్రభుత్వం తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనేక బిల్లులు మంజూరు లేక నిలిచిపోవడంతో ఉద్యోగ-ఉపాధ్యాయ వర్గం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని టెట్ సిలబస్ మార్పు అంశంపై ఎస్టీయూ తరఫున సుప్రీంకోర్టులో కేసు నడుస్తోందని వివరించారు. విద్యా-ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సభ్యులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర నూతన అధ్యక్షులు, ఆర్థిక కార్యదర్శి, జిల్లా కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నారాయణ స్వామి, దాసరి శ్రీధర్, వేణుగోపాల్, రామకృష్ణ, కిషన్‌రావు, రవి, సంతోష్, సతీష్, సదానందం, శనిగరపురవి, మల్లేశం, తిరుపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఫయాజ్, దేవేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం ఎప్పటికప్పుడు తీసుకోవాలి

- హమాలీల కొరత లేకుండా చూసుకోవాలి
- పలు గ్రామాలలో కొనుగోలు కేంద్రాల తనిఖీ
- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 22

కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లర్లు ఎప్పటికప్పుడు తీసుకోవాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు గంభీరావుపేట మండలంలోని సముద్రలింగాపూర్, గజసింగవరం, గోరంటాల, గంభీరావుపేట, లింగన్నపేట, ముస్తఫానగర్ కొనుగోలు కేంద్రాల్లో శనివారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తనిఖీ చేశారు. ధాన్యం కుప్పలు, తేమ శాతం తదితర అంశాలు పరిశీలించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడారు. రైస్ మిల్లర్లు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు దించుకొని ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు అదనపు కలెక్టర్ నగేష్ తో గంభీరావుపేట తహసిల్దార్ మారుతి రెడ్డి తోపాటు అధికారులు కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులు తదితరులు ఉన్నారు.

## ఈ నెల 24న మాదిగ వనభోజన మహోత్సవమును విజయవంతం చేయండి

- మాదిగల సుప్రీం, మందా హనుమంతు

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని, రామచంద్ర డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న మామిడి తోటలో ఈ నెల 24న జరుగు మాదిగ వనభోజనాలకు మాదిగలు అధిక సంఖ్యలో పాలుగొని విజయవంతం చేయాలని కోరుతూ,పాల్వంచ లోని కత్తి శ్రీను,కి కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన మాదిగ వనభోజనాల సుప్రీం మందా హనుమంతు, మాదిగ శ్రేయోభిలాషులను కలుస్తూ, వారికి ఆహ్వాన పత్రికలు, కరపత్రాలను అందజేస్తూ మర్యాద పూర్వకంగా ఆహ్వానిస్తున్న మోదుగు జోగారావు,వేల్పుల. భాస్కర్,గద్దల రమేష్,యాకయ్య, వానపాకుల రాంబాబు, ఉలవులపుడి రాము,కటుకూరి శేఖర్, ఆల్లూరి సాంబ,పణి,కండే మహేష్, కుంపటి నాగరాజు,మురళి, తదితరులు. పాల్గొన్నారు.

## 24న జరుగు మాదిగ జ్ఞాన వనభోజనాలకు ప్రతిగ్రామం నుంచి కుటుంభ సమేతంగా హాజరు అయ్యి విజయవంతం చేయండి

– మాదిగ జ్ఞాన వనభోజన రూపశిల్పి(ప్రారంభికులు) చదలవాడ సూరి

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక )



కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని,శ్రీ రామచంద్ర డిగ్రీ కాలేజీ, ఎదురుగా ఉన్న మామిడి తోటలో ఈ నెల 24 సోమవారం జరుగు మాదిగ జ్ఞాన వనభోజన కార్యక్రమాన్ని కొత్తగూడెం నియోజకవర్గ మాదిగ కుటుంబాలు, జిల్లాలోని మాదిగలు అధిక సంఖ్యలో పాలుగొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన,మాదిగ జ్ఞాన వనభోజన రూపశిల్పి చదలవాడ సూరి. ఈ రెండవ మాదిగ వనభోజన మహోత్సవమును మాదిగల ఐక్యవేదిక ద్వారా, అన్ని సంఘాలను కలుపుకొని పెద్దల సలహాలు, సూచనలు తో ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నాము.ఈ వనభోజన కార్యక్రమానికి ముఖ్య అధితిగా మంత్రి వర్యులు శ్రీ అడ్లురి లక్ష్మణ్ కుమార్, గౌరవ అధితిగా స్థానిక శాసన సభ్యులు శ్రీ కూనంనేని.సంభశివరావు, మాజీ యస్.సి.కార్పొరేషన్ చైర్మన్ డా.పిడమర్తి.రవి, ప్రజా యుద్ధ నౌక, గాయకులు ఏపూరి సోమన్నా,ఇటుక రాజు తదితరులు హాజరు అవుతున్నారు. అధిక సంఖ్యలో మాదిగలు పాలుగొని వనభోజనాలను విజయవంతం చేయాలని చదలవాడ సూరి కోరినారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన మేడ్చల్ సిఐ మహేందర్ రెడ్డి..

– ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు...



వీణవంక ప్రతినిధి, నవంబర్ 22 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం గంగారం గ్రామంలో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి అధ్యక్షతన స్కూల్ పిల్లలకు స్కూల్ బ్యాగ్,బాటిల్ గొడుగు 10నోట్ బుక్స్,ఎగ్జామ్ ప్యాడ్స్ ను మేడ్చల్ సీఐ పింగిలి మహేందర్ రెడ్డి పంపించగా, పాఠశాల విద్యార్థులకు కుటుంబ సభ్యుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తాజా సర్పంచ్ పింగిలి కోమల్ రెడ్డి,సిఐ తండ్రి పింగిలి సంజీవరెడ్డి,తాజా మాజీ ఉపసర్పంచ్ బైరెడ్డి సాయిరెడ్డి,మాజీ ఎంపీటీసీ కాసం వీరారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ కొండపర్తి దేవయ్య, యాదవ సంఘం ప్రెసిడెంట్ మెరుగవేణి రాజు పాల్గొని అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో స్కూల్ పిల్లలకు వస్తువులు పంపించిన మహేందర్ రెడ్డి ని వాటిని పిల్లలకు అందించడానికి శ్రమించిన సర్పంచ్ కోమల్ రెడ్డి కి సిఐ తండ్రి కి పిల్లలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన

ముధోల్:22నవంబర్(తెలంగాణ పత్రిక)



మండలంలోని కారేగాం గ్రామంలో సాదాబైనామా దరఖాస్తులను తహసిల్దార్ శ్రీలత శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్న రైతులకు నోటీసులను జారీ చేశామ న్నారు. దీంతో గ్రామంలో రైతులతో మాట్లాడి నోటీసులను పరిశీలించి భూ సమస్యలను ఉన్న వాటిని పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులున్నారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్

నల్లబెల్లి నవంబర్ 22 తెలంగాణ పత్రిక



నల్లబెల్లి మండలం లోని ముచ్చింపుల రంగాపురం రేలకుంట గ్రామం లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో ఐకెపి కేంద్రాలను నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాలయి శ్రీనివాస్ ప్రారంభించినారు ఈ కార్యక్రమం లో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాలఅశోక్, ఇస్తారు శేఖర్, మండలం కార్యదర్శి జిల్లా మునిందర్, జెట్టి రామూర్తి, మాజీ మండలం అధ్యక్షులు రఘుపతి రావు, నాయకులు జంగిలి మోహన్, వెంగలేదాస్ రమేష్, రవీందర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, బోట్ల సారయ్య, వ్యవసాయ అధికారి అనురాధ, ఏపీఎం సుధాకర్, సి ఆర్ పి రాధిక, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సర్కారు భూముల్లో 'ఎర్ర' జెండాల రెపరెపలు.. ఇందిరమ్మ ఇళ్ల కోసం కదంతొక్కిన నిరుపేదలు

– పొన్కల్–గాంధీనగర్ లో తెల్లవారుజామున వెలిసిన గుడిసెలు
– నిలువ నీడ లేక.. సాగుకు భూమి లేక పోరుబాట
– తహశీల్దార్ కార్యాలయం ముట్టడి.. భారీ ర్యాలీ
– ప్రభుత్వానికి 'జనం ప్రెస్ క్లబ్' వేదికగా అల్టిమేటం

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 22:





మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో మాకు ఉండడానికి ఇల్లు లేదు.. సాగు చేసుకోవడానికి సెంటు భూమి లేదు.. ఉన్న ప్రభుత్వ భూములను మాకే పంచాలి.. కాంగ్రెస్ ప్రభుత్వం మాటిచ్చిన 'ఇందిరమ్మ ఇళ్లు' మాకే నిర్మించి ఇవ్వాలి.. అంటూ మండలంలో నిరుపేదలు కన్నెర్ర చేశారు. శనివారం గ్రామీణ నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో వందలాది మంది కదంతొక్కి పోరుబాట పట్టారు. పొన్కల్ గ్రామపంచాయతీ పరిధిలోని గాంధీ నగర్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూములను ఆక్రమించి, ఎర్రజెండాలు పాతి నిరసన వ్యక్తం చేశారు. తెల్లవారు జామున గుడిసెల నిర్మాణం.. పోలీసుల ఎంట్రీ ఏళ్ల తరబడి భూమి కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలు శనివారం తెల్లవారు జామునే గాంధీనగర్‌లోని ప్రభుత్వ స్థలాల్లోకి చేరుకున్నారు. చీరలు, ప్లాస్టిక్ కవర్లతో తాత్కాలిక గుడిసెలు (టెంట్లు) వేసుకున్నారు. ఈ భూములు తమకే కేటాయించాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. విషయం తెలుసుకున్న జన్నారం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కదంతొక్కిన మహిళలు.. తహశీల్దార్ ఆఫీస్ వరకు మహా ర్యాలీ అనంతరం తమ డిమాండ్ల సాధన కోసం నిరుపేదలు జన్నారం బస్టాండ్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎర్రజెండాలు చేబూని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.తహశీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి తమ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సంఘం రాష్ట్ర నాయకుడు నేతావత్ రాందాస్, జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య నేతృత్వంలో డిప్యూటీ తహశీల్దార్ రామ్మోహన్ రావుకు వినతిపత్రం సమర్పించారు. 'జనం ప్రెస్ క్లబ్' వేదికగా డిమాండ్ తదనంతరం జన్నారంలోని 'జనం ప్రెస్ క్లబ్' లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు మాట్లాడారు. "మండలంలో పేదలు పంట సాగు చేసుకోవడానికి భూమి లేక కూలీలుగా మారుతున్నారు. ప్రభుత్వ స్థలం ఎక్కడ ఉన్నా గుర్తించి పేదలకు రిజిస్ట్రేషన్ చేయించాలి. ఇప్పుడున్న ప్రభుత్వం ఇల్లు లేని ప్రతి పేదవాడికి 'ఇందిరమ్మ ఇల్లు' కట్టి ఇస్తామని చెప్పింది. ఆ మాటను వెంటనే నిలబెట్టుకోవాలి" అని వారు డిమాండ్ చేశారు. పేదల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## కోటిమంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

– ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
– అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తాం...
– మహిళా ఉన్నతి..తెలంగాణ ప్రగతి పథకంలో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి శ్రీకారం..

నర్సంపేట/చెన్నారావుపేట నవంబర్ 22 తెలంగాణ పత్రిక



చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా ఉన్నతి. తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా,ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని, నియోజకవర్గంలో చీరలు పంపిణీ మొట్టమొదట చెన్నారావుపేట మండలంలో ఎంపిక చేసుకున్నామని తెలిపారు.రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు.మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు.ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు.పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్,ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం,ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు,నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు.స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, నియోజకవర్గంలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివా, మండల అధ్యక్షులు సిద్దేనా రమేష్,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ( జి ఎల్ ఎస్, జేఏసీ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జేఏసీ, వైస్ చైర్మన్

– ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన, లావుడియా, ప్రసాద్ నాయక్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కేంద్రంలో కొత్తగూడెం క్లబ్ యందు లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జుంకీ లాల్ నాయక్, అధ్యక్షనాన నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో, జిల్లా జేఏసీ వైస్ చైర్మన్ లావుడియా ప్రసాద్ నాయక్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశ%శీ%లో జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, చేతుల మీదుగా,లావుడియా ప్రసాద్ నాయక్‌లి నియామక పత్రాలను తీసుకున్నారు. నాయకులు, సభ్యులు, మరియు వివిధ లంబాడి సంఘాల ప్రతినిధులు ఈ సందర్భంగా లావుడియా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ,జిల్లాస్థాయిలో లంబాడిపై జరుగుతున్న అన్యాయలను, 1/70 ఏజెన్సీ చట్టాలను పక్కట్ బందీగా తిరిగి పొందే విధంగా కృషితో సమాజాభివృద్ధి కోసం కమిటీ కార్యాచరణను మరింత బలపరిచేందుకు నూతన వైస్ చైర్మన్ గా కృషి చేస్తామని సమావేశంలో నాపై నమ్మకముతో ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని బంజారా జాతి సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ సమస్య పరిష్కారం అయ్యే దిశగా ఉద్యమాలను నిర్వహిస్తాను నియమించిన చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సెక్రటరీ జనరల్ గా బానోత్ రమేష్ నాయక్, బాధ్యత రహితంగా నడుచుకుంటామని అదేవిధంగా కమిటి సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జి ఎల్ ఎస్ %d% జేఏసీ నాయకులు జిల్లా జేఏసీ,ప్రధాన కార్యదర్శి,రాంబాబు నాయక్, దేవిలాల్ నాయక్, లాలు నాయక్, జాయిన్ సెక్రెటరీ బానోత్ శ్రీనివాస్ నాయక్, మంగీలాల్ నాయక్, లావూరి శ్రీనివాస్ నాయక్, శీను నాయక్, వెంకట్ నాయక్, జేఏసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి జిల్లా అధ్యక్షులు గోపి జన్మదిన వేడుకలు

– మండల బిజెపి అధ్యక్షులు కోడె రమేష్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 22



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి 50వ జన్మదిన వేడుకలను భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మండల కార్యకర్తలు తరలివచ్చి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడె రమేశ్ మాట్లాడుతూ ప్రభుత్వాల వైఫల్యాల పట్ల ,, రైతుల పట్ల ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేస్తూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అన్నా అంటే నేనున్నానని బరోసరిస్తున్న రెడ్డబోయిన గోపి కి శ్రీరామచంద్రుని యొక్క కృపా కటాక్షాలు ప్రసాదించాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజిత్ హుస్సేన్ నాయకులు గంట అశోక్ పత్తి స్వామి లక్ష్మీపురం రాజుగౌడ్ గుర్రం నాగరాజు గౌడ్ సత్యనారాయణ మండల ఉపాధ్యక్షులు ఎలేందర్ డాక్టర్ సత్యనారాయణ రాజు దుర్గేష్ స్వామి చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ ఇప్పుడు శ్రీనివాస్ చారి శ్రీనివాస్ మురళి గౌడ్ దేవరాజు సత్యం బాలయ్య రాకేష్ రమేష్ నవీన్ రాజేష్ తిరుపతి స్వామి తిరుపతి పుల్య నాయక్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో వర్చువల్ గా ప్రారంభించిన రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ మంత్రి కొండ సురేఖ

**– ఎంపీ కడియం కావ్య, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ఆప్కాబ్ చైర్మన్ మర్నేని రవీందర్ రావు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలతో కలసి మహిళ సంఘాల సభ్యులకు చీరల పంపిణీ.**





**ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 22 తెలంగాణ పత్రిక**

హనుమకొండలోని డిసిసి బ్యాంక్ ఆడిటోరియంలో వరంగల్ జిల్లాకు సంబంధించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం చేపట్టిన "మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి" కార్యక్రమంలో భాగంగా ఈ పంపిణీ జరిగింది. పండుగ సందడి వాతావరణం లో మహిళలు హర్షాతిరేకాలతో కార్యక్రమం సాగింది. హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయశాఖ మాత్యులు శ్రీమతి కొండా సురేఖ పాల్గొనగా, హన్మకొండ డిసిసిబి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ఆప్కాబ్ చైర్మన్ మర్నేని రవీందర్ రావు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలు మహిళ సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన అద్భుతమైన రంగుతో చీరలు తయారు చేయించినందుకు మంత్రులు సితక్క, తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మక్క సారలమ్మ త్యాగలగడ్డ ఓరుగల్లు అని, మహిళలు అనుకున్నది సాధిస్తారని అన్నారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రతి మహిళ ఉక్కు మహిళగా ఎదగాలని కోరారు. మహిళాల ధైర్యం నాయకత్వం పట్టుదల దేశాభివృద్ధికి కీలకమని అన్నారు. మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ స్వయం సహాయక కార్యక్రమాలు మహిళలను మరింత శక్తివంతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సంకల్ప దిశగా సాగుతున్నదని స్పష్టం చేశారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తోందని, మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకొనేలా ప్రోత్సహించామని, ఆర్టీసీలో వెయ్యి బస్సులను మహిళలకు యజమానులను చేశామని, వడ్డి లేని రుణాలు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ పంప్ ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ, మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామన్నారు. రాజకీయాల్లో మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారీ పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణి చేస్తున్నామన్నారు. మొదటి విడతలో గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు, పంపిణీ చేస్తున్నట్లు వచ్చే మార్చి నెలలో రెండవ విడతలో పట్టణ ప్రాంతం మున్సిపాలిటీలోని 35 లక్షల మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తామన్నారు. మహిళా సంఘాల్లో సభ్యత్వం లేని మహిళలను సంఘాల్లో చేర్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు 18 ఏళ్లు నిండిన దారిద్యరేఖకు దిగువనన్న ప్రతి మహిళకు చీర అందించాలని మంత్రి కోరారు. ఇలాంటి వివాదాలకు తావు లేకుండా పారదర్శకంగా పంపిణీకు ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను సూచించారు.

**ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ....**

దేశ ప్రగతి మహిళల అభివృద్ధిపైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరు మీదనే అమలు చేయడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించడమే కాకుండా మహిళలను పారిశ్రామిక వేత్తలు తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్లు, ఆర్టీసీ బస్సులు, చిన్న మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం తొడ్పాటు అందిస్తోందని తెలిపారు. ప్రతీ రంగంలో మహిళలను భాగస్వాములను చేస్తూ మహిళను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు మన ముఖ్యమంత్రి మహిళలకు అండగా నిలుస్తున్నారని వెల్లడించారు.

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ**

రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పన చేసుకుంటూ ముందుకెళ్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. తాము నాయకులుగా కాకుండా సేవకులుగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. మొక్కవోని ధైర్యం తో ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తున్నామన్నారు. ఆకాశ రంగును నేలకు దించుతూ మహిళలకు నీలి రంగు చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ దిశగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందన్నారు. మహిళలకు భూమాత కు ఉన్నంత ఓపిక ఉంటుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని షెడ్యూల్ ఖరారు చేసి, ప్రతీ ఇంటికీ వెళ్లి బొట్టు పెట్టి చీర సారె అందించడం జరుగుతుందని, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. నియోజక వర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 1,24,416 మంది సభ్యులు ఉన్నారని, మరో కొత్తగా 42 వేల మంది సభ్యులను చేర్పించడం జరుగుతుందని, వారికి కూడా చీరల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ చీరల స్వర్గం అనేది ఎక్కడున్న నేలపైకి దించుదాం అనే ప్రార్థన గీతాన్ని పోలిన విధంగా ఈ చీరలను తయారు చేయించడం జరిగింది... దీనిని డిజైన్ చేసిన అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మాత్యులు కొండా సురేఖ,పంచాయతీరాజ్ నీటిపారుదల శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, హైండ్లు టెక్స్టైల్ టెక్స్టైల్ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు నీలి రంగు రావి ఆకు పవిత్రతకు...పట్టుదలకు నిదర్శనంగా ఇందిరమ్మ చీరలునున్నాయని, అదే స్పూర్తి తో మహిళా సంఘాలు ముందుకు వెళ్ళాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీవో రామిరెడ్డి, డిఆర్డీఓ, సెర్ప్ అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం మార్కెట్ యార్డులో ఆధునిక వసతుల ఏర్పాటుకు శ్రీకారం

**– చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**– 55 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 22)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అన్నారు. బోయినిపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కవర్ షెడ్ల నిర్మాణం. రైతు ఎద్దుల బండి విగ్రహాల నిర్మాణం కోసం శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, తో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ రైతు సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని రైతులకు ఆధునిక వసతులతో మార్కెట్ యార్డులో పనులు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు గిట్టుబాటు ధర, సన్నబియ్యానికి బోనస్, రైతుబంధు, పథకాలు అమలు చేస్తూ రైతులను రాజులను చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి ,పిఎసిఎస్ చైర్మన్లు సురేందర్ రెడ్డి, దుర్గారెడ్డి, తాసిల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీవో జయశీల ,ఏఓ ప్రణీత, ఎంపీఓ శ్రీధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి , మాజీ ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాబు,రమేష్,సతీష్,శేఖర్ రెడ్డి,వెంకటేష్, అజయ్ ,ప్రదీప్ ,మహేష్,నాయకులు కొడగాని వెంకటేష్,



సంభ లక్ష్మి రాజం, ఏనుగుల కనకయ్య, నాగుల వంశీ,ఏమి రెడ్డి సురేందర్ రెడ్డి, జోగు రవీందర్, జంగం అంజయ్య, రామిడి శ్రీనివాస్, ఉయ్యాల శ్రీనివాస్,కొమ్మనబోయిన సువిన్ యాదవ్ ,జంగ సత్యం,నల్ల మోహన్, బోయిని పరుశురాం, బొజ్జ మహేందర్, పొత్తూరి మహేందర్, మెరుపుల జలంధర్, బోయిని లచ్చయ్య, తదితరులు ఉన్నారు,

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం

**శాస్త్రవేత్త కే మానస**

**నర్సంపేట/దుగ్గొండి నవంబర్ 22 తెలంగాణ పత్రిక**

వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం దుగ్గొండి గ్రామం లో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమంలో భాగంగా వరి విత్తన క్షేత దినోత్సవం శనివారం రోజున నిర్వహించారు . సామంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్త కె. మానస, దుగ్గొండి మండల వ్యవసాయ అధికారి జి. శ్యామ్, వ్యవసాయ విస్తరగా అధికారి .హనుమంతు, రైతులు ముప్పారపు రవిందర్, దేవరావు, సోనలబయిన రవిందర్, అశోక్, కోనుండ్ల శంకర్, పోరెడ్డి చొక్కారెడ్డి మిగతా రైతులు వ్యవసాయ క్షేత్రంలో ఈ కార్యకమాన్ని నిర్వహించారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్త రైతులకు వరి రకం WGL-44 (సిద్ది) గూంణాలను వివరించారు. తోటి రైతులు కూడా ఈ రకం చాలా అనుకూలంగా ఉందని అధిక వర్షాలు, ముంతా తుఫాన్ కి కూడా పడిపోకుండా నిలబడే ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.



# బోటి మీది పల్లె పాఠశాలకు ఉపాధ్యాయుని నియమించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం



**ఇల్లంతకుంట నవంబర్ 22 తెలంగాణ పత్రిక**

బోటి మీది పల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క ఉపాధ్యాయుడు సుమారు 30 మంది విద్యార్థులకు బోధించాల్సి వస్తోందని, దీంతో చదువు నాణ్యత దెబ్బతింటోందని వారు పేర్కొన్నారు. తక్షణమే మరో ఉపాధ్యాయుణ్ని నియమించాలని కోరుతూ గ్రామ మహిళలు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో చెట్ల పొదలు పెరిగి పాములు కనిపించే పరిస్థితి నెలకొన్నట్లు వారు తెలిపారు. చిన్న పిల్లలు భయంతో పాఠశాలకు రావడానికే వెనుకాడుతున్నారని, విద్యార్థుల భద్రత కోసం కాంపౌండ్ వాల్‌ను అత్యవసరంగా నిర్మించాలని మహిళలు డిమాండ్ చేశారు. గ్రామ మహిళల సమస్యలను విన్న మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య వెంటనే ఎంఈఓతో ఫోన్‌లో మాట్లాడి ఉపాధ్యాయుడు నియామకం, కాంపౌండ్ వాల్ నిర్మాణంపై త్వరితగతిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లేకపోవడం వల్ల చిన్నారులు కూడా ప్రభుత్వ పాఠశాలకే రావాల్సి వస్తోందని, అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాడుగులపల్లి పంపిణీకి సిద్ధంగా ఉన్న ఇందిర మహిళా శక్తి ఇందిరమ్మ చీరాలు



**మాడ్గులపల్లి/నల్గొండ/నవంబర్ 22: (తెలంగాణ పత్రిక): –**

మిర్యాలగూడ గోడౌన్ నుండి మాడుగులపల్లి మండల సమాఖ్య కార్యాలయానికి 9880ఇందిరా మహిళా శక్తి ఇందిరమ్మ చీరలు ఎమ్మార్వో సరోజ పావని,ఏపిఎం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దిగుమతి చేసుకోవడం జరిగింది. అయొక్క చీరలను ప్రతి సంఘ బంధానికి సంబంధిత అధ్యక్షుడు కార్యదర్శి కోశాధికారులు మరియు వివోఏ ల ద్వారా గ్రామాలకు పంపిణీ చేయడం జరుగుతుంది. రేపు ఆదివారం ఉదయం 7గంటల నుండి గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సెర్ప్ సీసీ, వివోఏ, వివో, ఓబి, ద్వారా ఇందిరా మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇట్టి విషయాన్ని గ్రామ ప్రజలకి తెలియజేసి సందర్భంగా వారిని అందుబాటులో ఉండాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో సిబ్బంది పాల్గొనడం జరిగింది..

# ఇందిరా మహిళా శక్తి చీరెల పంపిణీతో సంబరపడ్డ మహిళలోకం..ఎల



**వీణవంక ప్రతినిధి, నవంబర్ 22 ( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండల వ్యాప్తంగా 26 గ్రామాలలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా వీణవంక మండలానికి ఆరున్నర మీటర్ల చీరెలు 10,320,తొమ్మిది మీటర్ల చీరెలు 480 రాగ, శనివారం రెడ్డిపల్లి, మామిడాల పల్లి, ఎల్బాక, పోతిరెడ్డిపల్లి గ్రామాలతో పాటు పలు గ్రామాలలో మహిళా సంఘాల ద్వారా చీరల పంపిణీ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా జరిపారు. చీరెలు తీసుకున్న మహిళా లోకం సంతోషంలో మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రతి మహిళకు అందించే చీరెలు నాణ్యతగా ఉన్నాయని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ చీరెల పంపిణీ కార్యక్రమంలో ఎల్బాక గ్రామంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక

37.వ వార్డ్ పరిధిలో గల చింతకింది సోమయ్య గారు గత వారం క్రితం శివైక్యం చెందిన దరిమిలా రేపు వారి దినకర్మ ఉన్నందున మన వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ శ్రీమతి దిడ్డి మాధవి రాజు గారు 50 కేజీల జై శ్రీరాం రైస్ ను వారి శ్రీమతి చింతకింది వాణి గారికి కార్యక్రమ నిర్వహణ కోసం అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కూరపాటి భూమేష్ గారు, బూత్ కమిటి అధ్యక్షులు వేముల తిరుపతి గారు, పచ్చునూరి తిరుపతి గారు, గజ్జెల్లి లక్ష్మణ్ గారు పాల్గొన్నారు.

## వేములవాడ నియోజకవర్గం మొత్తంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి

స్థానిక సమస్యలు, ప్రజల మనోభావాలు బాగా తెలిసిన నాయకుడే తమ ప్రాంతానికి నిజమైన అభివృద్ధి తీసుకువస్తారన్న నమ్మకంతో వేములవాడ నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు భారీగా బ్రహ్మరథం పడుతున్నారు. స్థానికుడిగానే ప్రజల మధ్య పెరిగిన నాయకుడు కావడంతో ప్రతి గ్రామ సమస్య, ప్రజల అవసరం, అభివృద్ధి దిశ స్పష్టంగా తెలిసి ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని స్థానికులు భావిస్తున్నారు. ప్రజల అడుగడుగునా నిలిచి, అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా అమలు చేస్తున్న ఆది శ్రీనివాస్ పై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోంది.

## సామినేని వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మోతుకూరి శ్రీనివాసరావు, వీరేందర్.



ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)

ఖమ్మం నగరం: 55వ డివిజన్, బ్యాంకు కాలనీకి చెందిన సామినేని వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు వారి దశదిన కార్యక్రమంలో మోతుకూరి శ్రీనివాసరావు, పోట్ల వీరేందర్ లు పాల్గొని సామినేని వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మోతుకూరి శ్రీనివాసరావు అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి చాలా తీరని లోటు అని వారి బాధాకరమని అన్నారు.

## రెజ్లింగ్ పోటీలలో జిల్లా స్థాయిలో విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక

నర్సంపేట దుగ్గొండి నవంబర్ 22 తెలంగాణ పత్రిక





కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు ఈనెల 20వ తేదీన ములుగు జిల్లాలో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 17 ఇయర్స్ రెజ్లింగ్ పోటీలలో బి సమీరా 65 కేజీలు ఎస్ సిరి 61 కేజీలు కే మీనాక్షి 43 కేజీలు కే వర్ష 40 కేజీల విభాగంలో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం జరిగింది వీరు ఈనెల 22 23 24 తేదీలలో హైదరాబాదు బాజర్గట్లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనడం జరుగుతుంది ఇందుకుగాను జి సి డి ఓ ఫ్లోరెన్స్ మేడం ఎస్ఓ మంజుల మేడం పీఈటీ లావణ్య ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించడం జరిగింది.

# హుస్నాబాద్ జూనియర్ సివిల్ కోర్టు తరలింపును ప్రభుత్వం విరమించుకోవాలి

**- హుస్నాబాద్ ఆర్డీవో కార్యాలయ ఏఓ కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు.**

హుస్నాబాద్ నవంబర్ . తెలంగాణ పత్రిక.23

ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ కోర్టు (న్యాయస్థానాన్ని) ప్రస్తుత స్థలం నుంచి మండలంలోని అటవీ ప్రాంతంలో నిర్మించాలని ప్రభుత్వం ప్రతిపాదించగా, జూనియర్ సివిల్ కోర్టును తరలింపు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు బీజేపీ నాయకులతో కలిసి ఆర్డీవో కార్యాలయ ఏఓ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయస్థానాన్ని మండలంలోని వేరే చోటుకు తరలించాలని, ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. కోర్టు తరలింపు విషయాన్ని బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ తీవ్రంగా వ్యతిరేకేస్తుంది. గత ఎన్నో ఎండ్లుగా హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు అందుబాటులో ప్రస్తుత కోర్టు ఉందని, కోర్టును వేరే చోటుకు




తరలించి, కోత్త నిర్మాణం చేయడం తగదని, ప్రజావసరాల దృష్ట్యా కోర్టును తరలించవద్దని డిమాండ్ చేశారు. హుస్నాబాద్ పట్టణంలోని ప్రస్తుత కోర్టు స్థలం 1.33 గుంటలు విశాలమైన స్థలం ఉంది. కానీ ప్రభుత్వం సబ్ కోర్టు మంజూరు అయితే మండల శివారులోని అటవీ ప్రాంతంలో స్థల పరీశీలన చేయడం హుస్నాబాద్ ప్రాంత న్యాయ వాదులు, ప్రజలు, కక్షిదారలు ఇబ్బందులుపడి, రవాణా సౌకర్యాలు, వ్యయప్రయాసలు, దూరభారం ఉండే ఆస్కారం ఉంది. సిద్ధిపేట జిల్లా కోర్టు 27 గుంటల స్థలం, హుజూరాబాద్ కోర్టు 30 గుంటల స్థలంలో పట్టణంలోని నడిబొడ్డున తక్కువ స్థలంలో ఉన్నాయి. అక్కడ అద్భుతమైన అభివృద్ధి జరిగింది. హుస్నాబాద్ పట్టణంలోని కోర్టు వద్ద ఇప్పుడుప్పుడే అభివృద్ధి జరుగుతుంది. ఒక్కవేల సబ్ కోర్టు మంజూరైన ఇప్పుడు ఉన్న స్థలంలోనే అద్భుతమైన నిర్మాణం చేపట్టవచ్చు, ప్రజా అభిప్రాయం, ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని హుస్నాబాద్ కోర్టు తరలింపు విషయాన్ని విరమించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ని, ప్రభుత్వాన్ని బీజేపీ హుస్నాబాద్ పట్టణ పార్టీ డిమాండ్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ మండల మాజీ అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్ రెడ్డి, హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డెపల్లి లక్ష్మయ్య, అకోజు అరుణ్ కుమార్, బొప్పిశెట్టి సాయిరామ్, కోశాధికారి బుర్ర రాజు, బీజేపీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, ఆశాడపు శ్రీనివాస్, నారోజు నరేష్, లకవాత్ శారద నాయకులు బీసా శ్రీకాంత్, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధం

**- జిల్లా వారీ అబ్జర్వర్లతో కీలక సమీక్ష సమావేశం.**

**- వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్...?**

తెలంగాణ పత్రిక బ్యూరో, తెలంగాణ పత్రిక.

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా వారీ అబ్జర్వర్లతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించింది. వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉత్సాహపరుస్తున్నాయి. మరోవైపు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు




సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుమిదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ, గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజు ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తున్న నేపథ్యంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున రెండు రోజుల విరామం అవసరమని స్పష్టం చేశారు.

# రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం

**- మరణాల రేటు నివారించేలా కార్యాచరణ.**

**- ముందస్తు సమాచారం లేకుండా డీటీసీ, ఆర్టీఏ అధికారుల తనిఖీలు.**

**- రెండోసారి పట్టుబడితే వాహనం సీజ్.**

**- హెవీ వెహికల్ డ్రైవర్స్ కి పునఃశ్చరణ తరగతులు.**

**- పట్టణాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు.**

తెలంగాణ పత్రిక బ్యూరో, తెలంగాణ పత్రిక.

తెలంగాణ రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొద్ది రోజులుగా రవాణా శాఖ అమలు చేస్తున్న సంస్కరణలను మరింత కఠినతరం చేసేలా రవాణా శాఖ అధికారులు సిద్ధం అయ్యారు. రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి మరణాల రేటును నివారించే విధంగా అధికారులు పని చేసేందుకు ప్లాన్ సిద్ధం చేశారు. ఇందుకోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ వేగవంతం చేయడానికి ఇటీవల రవాణా శాఖలో 33 జిల్లా స్థాయి బృందాలు, మూడు రాష్ట్రస్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసింది. ఇందులో డీటీసీ, ఆర్టీఏ ఇతర అధికారులు నిరంతరం ఇందులో తనిఖీలు చేపడుతున్నారు. తనిఖీలు ఏ బృందం ఎక్కడ చేపడుతుంది, అనేదానిపై ముందస్తు సమాచారం లేకుండా ప్రతి రోజు ఉదయం 6 గంటలకి ఆయా బృందాలకు సమాచారం అందించి తనిఖీలు చేపట్టింది. గత 10 రోజుల వ్యవధిలో తనిఖీలు చేపట్టడం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన



వారిపైన కేసులు నమోదు చేశారు. కొన్ని వాహనాలను సీజ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్ఫోర్స్మెంట్ బృందాలు మరింత తనిఖీలు ముమ్మరం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారుల ఆదేశించారు.

**రెండోసారి పట్టుబడితే వాహనం సీజ్.**

ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు ఓవర్ లోడ్ వల్లే అధికంగా జరుగుతుండడంతో దాని మీద ఎక్కువగా దృష్టి సాధించారు. ఓవర్ లోడ్ అయిన వాహనాలు సీజ్ చేయడంతో పాటు, రెండోసారి ఓవర్ లోడ్ తో వాహనం పట్టుబడితే ఆ వాహనం పర్మిట్ రద్దు చేయడంతో పాటు, వాహనం నడుపుతున్న డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసేలా చర్యలు తీసుకోనున్నారు. అయితే ఓవర్ లోడ్ పై మైనింగ్ శాఖతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైతే వాహనాల లోడింగ్ జరుగుతుందో అక్కడే నివారించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అధికారులకు తాజా ఆదేశాలిచ్చింది.

**హెవీ వెహికల్ డ్రైవర్స్ కి పునఃశ్చరణ తరగతులు**

హెవీ వెహికల్ డ్రైవర్ కి లైసెన్సు రెన్యువల్ సమయంలో పునఃశ్చరణ తరగతులు ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేస్తున్నారు. రోడ్డు నిబంధనలు అతిక్రమిస్తున్న సమాచారాన్ని ప్రజల నుండి సమాచారం వచ్చిన వెంటనే, రవాణా శాఖ అధికారులు స్పందించేలా ప్లాన్ చేస్తున్నారు. గత సంవత్సరం నిర్వహించిన రోడ్డు భద్రత మాసోత్సవం మంచి ఫలితాలు ఇచ్చిందని ఈ సారి జనవరిలో జరిగే రోడ్డు భద్రత మాసోత్సవాలపై ఇప్పటినుంచే కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఇందులో విద్యార్థులు, డ్రైవర్లు, కార్మికులు, పోలీసులు, అధికారులు భాగస్వామ్యం ఉండేలా ఇప్పటి నుండి అవగాహన కల్పించాలని తెలిపారు.

**పట్టణాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు.**

పాఠశాల నుండి కాలేజీ వరకు వ్యాసరచన పోటీలు, రోడ్డు నిబంధనపై నాటకాలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఇందులో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండేలా చేసి ప్రమాదాలు తగ్గించి మరణాల రేటు నివారించేలా కార్యాచరణ తీసుకోవాలని రవాణాశాఖ అధికారులను ఆదేశించారు. రవాణా శాఖలో పెండింగ్ లో ఉన్న ఖాళీల భర్తీ చేయడంతో పాటు, ప్రమోషన్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పది రోజులకు ఒకసారి ఎన్ఫోర్స్మెంట్ పై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు.

# సిరిసిల్ల మార్కండేయ దేవాలయం పునర్నిర్మాణానికి నూతన శక్తి

**- దూడం శంకర్ నేతృత్వంలో పనులకు వేగమా వేగవంతం**

తెలంగాణ పత్రిక సిరిసిల్ల



సిరిసిల్లలోని శ్రీ మార్కండేయ దేవాలయం పునర్నిర్మాణ పనులు ఎప్పటిలా నెమ్మదిగా కాకుండా ఈసారి వేగం అందుకున్నాయి. పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు దూడం శంకర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆలయంలో జరుగుతున్న పనులు కళ్లుచెదిరేలా ముందుకు సాగుతున్నాయి. రోజువారీ పర్యవేక్షణ, అవసరమైన పనులకు వెంటనే నిర్ణయం, నాణ్యతకు ప్రాధాన్యం శంకర్ చేపట్టిన ఈ చర్యలు ప్రజల్లో విశేషంగా చర్చనీయాంశమయ్యాయి. ఆలయ నిర్మాణ పనుల్లో చిన్న పెద్ద సమస్యలు పరిష్కరించడమే కాక భక్తుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించడం ఆయనపై నమ్మకాన్ని పెంచుతోంది. ఇంత వేగంగా జరగడం ఇదే మొదటి సారి. దూరం శంకర్ పని మాటలు కాదు కళ్ళ ముందే కనిపిస్తున్నాయి అని ప్రశంసలు కురిపిస్తున్నారు. దూడం శంకర్ వ్యక్తిగతంగా ముందడుగు వేసి, నిధులు, కార్మికులు, నిర్మాణ సామగ్రి వంటి అంశాల్లో సమన్వయం చేస్తూ చూపుతున్న నిబద్ధత కారణంగానే దేవాలయానికి కొత్త రూపురేఖలు సాకారం అవుతున్నాయి. అని సిరిసిల్ల ప్రజలు పద్మశాలి నాయకులు ఆశిస్తున్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# చట్టబద్ధ రిజర్వేషన్లు కల్పించకపోతే అన్ని పార్టీలను బహిష్కరిస్తాం

**-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్.**

మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 22:(తెలంగాణ పత్రిక):-



తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు చట్టబద్ధంగా 42% కల్పించకపోతే జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలను బహిష్కరించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు రిజర్వేషన్ల పైన డ్రామాలాడుతున్నాయని ఒక్కో పార్టీ ఒక్కొక్క వంకతో బీసీలను మోసం చేస్తున్నాయని అన్నారు. రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లు కల్పించే ఆలోచన లేదు బీసీలను మోసం చేయడం ధ్యేయంగా పార్టీలు పనిచేస్తున్నాయని అన్నారు. అన్ని పార్టీల్లో ఉన్న బీసీ నాయకుల్లారా ఒక్కసారి ఆలోచించండి రిజర్వేషన్లు సాధిస్తే పార్టీ ఏదైనా బీసీల అధికారంలో ఉంటారని సూచించారు. ఇప్పటికైనా మేమే పార్టీలోని అగ్రకుల నాయకుల దగ్గర మోకరిల్లకుండా బీసీ రిజర్వేషన్లకు మీ నాయకత్వం పై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు సాధిస్తే భవిష్యత్తులో మీరే ప్రజాప్రతినిధిగా ఎన్నికవుతారు కావున 42% రిజర్వేషన్ల సాధనకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఇప్పుడున్నటువంటి అవకాశం చేజార్చుకుంటే భవిష్యత్తులో మళ్లీ బహుజన రాజ్యాధికారం అందని ద్రాక్షగా మిగులుతుంది అన్నారు. కాబట్టి చెత్త అబద్ధమైన రిజర్వేషన్ లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే పార్టీలకతీతంగా స్వతంత్ర అభ్యర్థులుగా బీసీలందరూ పోటీ చేయాలని పోటీ చేసిన వారికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కన్వీనర్ ఎరుకల మల్లేష్ గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు పోగుల నరసింహ, బిసి యోజన సంఘం నాయకులు సన్నీ, సంతోష్ కుమార్, కృష్ణ, గోపి తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో కృషి చేస్తే సాధించలేనిది ఏమీ లేదు

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 22:



ఖమ్మం జిల్లా, ఏన్కూర్ మండలం, కేసుపల్లి గ్రామానికి ఆదివాసి యువకుడికి ఓయూ నుండి డాక్టరేట్ చెందిన కీర్తిశేషులు సాగబోయిన కమలమ్మ,పుల్లయ్య దంపతుల మూడవ సంతానం సాగబోయిన పాపారావు 107 సంవత్సరాల చరిత్ర గల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి సోషియాలజీ విభాగంలో మొట్టమొదటి ఆదివాసి పరిశోధక విద్యార్థిగా 2018 విద్యా సంవత్సరంలో సోషియాలజీ విభాగ అధిపతి ప్రొఫెసర్ పి విష్ణు దేవ్ పర్యవేక్షణలో "ఉప ప్రణాళిక మరియు గిరిజన అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలోని ఐటీడీఏ భద్రాచలం యొక్క సామాజిక శాస్త్ర అధ్యయనం" అనే అంశంపై పూర్తిగా అధ్యయనం చేసి పరిశోధనా పత్రాన్ని యూనివర్సిటీకి సమర్పించారు. ఓయూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, పరిశోధన పర్యవేక్షకుడు, డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ల సమక్షంలో తొలి ఆదివాసి పరిశోధకుడిగా డాక్టర్ సాగబోయిన పాపారావుగా ప్రకటించడం జరిగినది. డాక్టరేట్ అవార్డు అందుకున్న సందర్భంగా సాగబోయిన పాపారావు మాట్లాడుతూ... జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, ఓయూ సోషియాలజీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆచార్యులకు పాదాభివందనం చేశారు. నిరుపేద ఆదివాసి కుటుంబంలో పుట్టి ప్రాథమిక విద్యాభ్యాసం కేసుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొనసాగించి. హై స్కూల్ విద్య ఆశ్రమ పాఠశాలలో చదివే క్రమంలో ఆర్థిక సమస్యతో అర్ధాంతరంగా చదువును ఆపి కొంతకాలం మేకల కాపరిగా కొనసాగుతూ చదువుకోవాలనే సంకల్ప బలంతో ఓపెన్ స్కూల్లో టెన్త్ క్లాస్ పూర్తిచేసుకుని పై చదువుల కోసం పట్నం వెళ్లి పార్ట్ టైం జాబులు పాల ప్యాకెట్లు డెలివరీ బాయ్ , పేపర్ బాయ్, టెలిఫోన్ బూతుల్లో పనిచేస్తూ సెకండరీ ఎడ్యుకేషన్, డిగ్రీ పూర్తి చేసి, పోస్ట్ గ్రాడ్యుయేట్ ఉస్మానియా యూనివర్సిటీలో అత్యున్నతమైన పట్టా డాక్టరేట్ పొందడం నా జన్మకు సార్థకత లభించినందుకు సంతోషంగా ఉంది. చదువుకోవాలనే సంకల్పం దృఢంగా ఉన్నప్పుడు ఎన్ని సమస్యలు ఎదురైనా అధికమించి గమ్యాన్ని చేరుకోవడం అంతిమ లక్ష్యం చేరుకుంటారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర హెరిటేజ్ ఆర్కియాలజీ మరియు మ్యూజియం డైరెక్టర్ ప్రొఫెసర్ కుతాడి అర్జున్ రావు సార్, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాసీం సార్, ఓయూ సి డి సి డీన్ ప్రొఫెసర్ రేగా రాజేందర్ సార్, మరియు ఉస్మానియా యూనివర్సిటీ దళిత, బహుజన, గిరిజన, ఆదివాసి, మైనారిటీ, నిరుద్యోగ జేఏసీ, ఓయూ జేఏసీ విద్యార్థి సంఘాల నేతలు అభినందనలు తెలిపారు.

# కేకేసి ఖమ్మం నగర అధ్యక్షులుగా కెంబసర్తి నాగేశ్వరరావు నియామకం

**-జిల్లా అధ్యక్షులు విప్లవ కుమార్ పటేల్ అధికారిక ప్రకటన**

తెలంగాణ పత్రిక నవంబర్ 22 ఉమ్మడి ఖమ్మం బ్యూరో



అఖిల భారత అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసి) ఖమ్మం నగర అధ్యక్షులుగా కెంబసర్తి నాగేశ్వరరావుని నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు సిహెచ్. విప్లవ కుమార్ పటేల్ ప్రకటించారు. ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర చైర్మన్ కౌశల్ సమీర్ చేతుల మీదుగా హైదరాబాద్‌లోని కేకేసి రాష్ట్ర కార్యాలయంలో నాగేశ్వరరావు కి అందజేశారు. ఈ సందర్భంగా కెంబసర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అంకితభావంతో పని చేస్తానని, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. అలాగే కేకేసి యూనియన్ విస్తరణకు, మరిన్ని కార్మికులను సంఘటితం చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## ప్రతి పోలీస్ సిబ్బంది పౌరులతో మర్యాద, వినయం వృత్తి నైపుణ్యంతో నడుచుకోవడం ద్వారా ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలి

**-రాబోయే స్థానిక సంస్థల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా బాధ్యతగా విధులు నిర్వహించాలి**

**-మెదక్ జిల్లా అదనపు ఎస్పి ఎస్ మహేందర్ సూచించారు**

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,22 (తెలంగాణ పత్రిక):



మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ రోజు ఉదయం పోలీస్ సిబ్బందితో పరేడ్ నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు, ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ హాజరై పరేడ్‌ను సమీక్షించారు. పరేడ్ సందర్భంగా సిబ్బంది క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, యూనిఫాం మెయింటెనెన్స్ పై అదనపు ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పరేడ్ పోలీస్ సిబ్బందిలో ఫిట్‌నెస్, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రతి పోలీస్ సిబ్బంది పౌరులతో మర్యాద, వినయం, మరియు వృత్తి నైపుణ్యంతో వ్యవహరించడం ద్వారా ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా, బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ సత్వర స్పందన చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్ , రూరల్ సీఐ జర్జ్ గారు, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్ , ఆర్ఐ రామకృష్ణ మరియు ఎసై లు, సిబ్బంది పాల్గొన్నారు.

## కులవృత్తిని నమ్ముకున్న వెంకట రాజయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు

భిక్కనూరు, నవంబర్ 22 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )




కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో గల పాత హరిజనవాడ దప్పు వెంకట రాజయ్య గత వారం క్రితం స్వర్గస్తులైనారు, వారి కుటుంబాన్ని మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు, దప్పు వెంకట రాజయ్య సుమారు 50సంవత్సరాల క్రితం సమాచారం లేని సమయంలో తన కులవృత్తిని నమ్ముకొని గ్రామంలో జరుగుతున్నటువంటి విషయాలను, గ్రామపంచాయతీ ద్వారా తెలుసుకొని ఏప్పటికప్పుడు చాటింపు(దండోరా) చేస్తుండేవాడు, దప్పు వెంకట రాజయ్య కుమారుడు దప్పు రవి ని వారి కుటుంబాన్ని ఆయన మరణించడం చాలా బాధాకరమని మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ ప్రగాఢ సానుభూతి తెలిపారు, కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తునికి వేణు, మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ వందే మహేందర్ రెడ్డి, రైతుబంధు కన్వీనర్ బాండ్ల రామచంద్రం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నడం జరిగింది.

## ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా జన జాగరణ గృహ సంపర్క అభియాన్ కార్యక్రమం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, నవంబర్, 22)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జన జాగరణ గృహ సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు బోయినిపల్లి మండల కేంద్రంలో ఆర్ఎస్ఎస్ జన జాగరణ కార్యక్రమం, విభాగ్ సహకార్యవాహ్ రాజన్న, ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా వారు ప్రజలకు తెలియజేస్తూ..నిత్యము దేశ హితం ,దేశ నిర్మాణం, కోసం పని చేసిన ఆర్ఎస్ఎస్, ఇప్పటివరకు ప్రచారాన్ని కోరుకోలేదు. సంఘం ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘ కార్యకర్తలు ప్రతి ఇంటికి సంఘం గురించి వివరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్, విభాగ్ ప్రచారక్ శివన్న, బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశు రామ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, సీనియర్ నాయకులు జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి ,రాజురీ కిరణ్ ,మెరుపుల గంగాధర్,శరత్ చంద్రారెడ్డి , స్వామి కుమార్, బ్రహ్మ ప్రసాద్, సురేష్ ,అజయ్ ,కార్తీక్ , సంఘ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీవీఎస్ ఎక్సెల్, హెూండా యాక్టివా ఢీ.. వ్యక్తి మృతి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని ఏపూరి గ్రామానికి చెందిన, ఇస్లావత్ జవహర్లాల్ తన టీవీఎస్ ఎక్సెల్ TS0 3 EH1453 వాహనంపై గూడూరు కి వచ్చి, తిరిగి తన గ్రామం వెళ్లే క్రమంలో బ్రాహ్మణపల్లి నుండి ఏపూరి వైపు ఎన్ హెచ్ 365 రోడ్డు దాటుతుండగా, ఇస్లావత్ జవహర్లాల్ కు ఎదురుగా మహబూబాబాద్ నుండి గూడూరు వైపు అతివేగంగా వస్తున్న హెూండా యాక్టివా TS26-2270 అను వాహనం అజాగ్రత్తగా నడిపి, ఢీకొనగా కిందపడి గాయాలపాలవ్వగా వెంటనే మహబూబాబాద్ లోని ధరణి హాస్పిటల్ తీసుకెళ్లి అక్కడ చికిత్స అనంతరం, మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కి తీసుకువెళ్లి చికిత్స చేయుచుండగా, నిన్న సాయంత్రం ఆరు గంటల సమయంలో మృతి చెందాడు. ఇట్టి మృతి పై మృతుడి కుమారుడు ఇస్లావత్ రాజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, వాహనము నడిపిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు, గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ బి. గిరిధర్ రెడ్డి తెలిపారు.

## ఆయిల్ పామ్ సాగుతో నిరంతర ఆదాయం

**-ఎమ్మెల్యే మాణిక్ రావు**



జహీరాబాద్ ప్రతినిధి నవంబర్ 22(తెలంగాణ పత్రిక)

ఆయిల్ పామ్ సాగుతో నిరంతర ఆదాయం పొందే అవకాశం ఉందని జహీరాబాద్ శాసన సభ్యులు కొన్నింటి మాణిక్ రావు తెలిపారు. ఈ రోజు రంజోల్ బాబానగర్ లో సత్యం ముదిరాజ్ పొలం లో మొక్క నాటి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో మంచి ఫలితాలు వస్తున్నాయని ఒక సారి నాటితే 30 నుంచి 40 సంవత్సరాల వరకు ఫల సాయం వస్తుంది. 4 సంవత్సరాల వరకు అంతర పంట సాగు చేసి అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్ , జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,మొగుడంపల్లి మండల అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,సొసైటీ చైర్మన్ మచందర్ ,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,జగదీష్, మూర్తుజ, నాగేశ్వర్ రెడ్డి, రాజు మహిపాల్ రెడ్డి మోహన్ రెడ్డి జగన్, చిన్నా రెడ్డి జగదీష్ రాథోడ్ భీమ్ రావ్,మోహన్ రాథోడ్, జిల్లా ఉద్యాన అధికారి సోమేశ్వర రావు గోద్రెజ్ కంపెనీ ప్రతినిధి కొండల్ రావు,విస్తరణ అధికారి ప్రదీప్ కుమార్ ఉద్యాన విస్తరణ అధికారి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## మంగలి చంద్రమౌళి ని పరామర్శించిన మండల ఎమ్మార్పీఎస్ నాయకులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 22



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మంగలి చంద్రమౌళి గత కొద్ది కాలంగా గుండె కిడ్నీ సమస్యలతో నిమ్స్ హాస్పిటల్ లో చికిత్సతో బాధపడుతుండగా శుక్రవారం రోజున మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరిగి భాను ఇరిగి సందీప్ తిరుపతి శనిగరపు నరేష్ వర్మ స్వామి కలసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని త్వరగా కోలుకుంటారని వారికి మనోధైర్యాన్ని కలిగించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన కొండూరి



గంభీరావుపేట తెలంగాణ పత్రిక నవంబర్ 22

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతోపాటు లింగన్నపేట ముస్తఫానగర్ గ్రామాలలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను నాఫ్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు పరామర్శించి ఓదార్చి వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించారు వారి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దవేని వెంకట్ యాదవ్ ఐలేని నర్సింగరావు నాయకులు లింగన్న గారి దయాకర్ రావు బండ రమేష్ సింగారపు నాగరాజ్ గౌడ్ రెడ్డిమల్ల రాజనర్సు గంధ్యడపు రాజు బరిగల అభిలాష్ కృష్ణమూర్తి దోసల శంకర్ దోసల రాజు పాపగారి శ్రీనివాస గౌడ్ శివరాత్రి నరసయ్య కుడుకల తిరుపతి దోమకొండ హనుమయ్య ఐలేని రాజేశ్వరరావు చెవుల మల్లేశం దండవేణి మీను గోపాల్ తదితరులు ఉన్నారు.

## మహిళా ఉన్నతి-తెలంగాణ ప్రగతి




ఇల్లంతకుంట, నవంబర్ 22 తెలంగాణ పత్రిక:

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై అర్హులైన మహిళలకు చీరలు అందజేశారు.సిరిసిల్లలో తయారయ్యే ఇందిరమ్మ చీరలు స్థానిక కార్మికులకు ఉపాధి కల్పిస్తోందని, రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యమిస్తూ పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు.జిల్లాలో 5,560 మంది మహిళలు కొత్తగా ఎస్‌హెచ్‌జీల్లో చేరడం సంతోషకరమని, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులకు యూనిఫాం చీరల పంపిణీ కూడా కొనసాగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చైతన్య, వైస్ చైర్మన్ ప్రసాద్, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఓ రామకృష్ణ, తహసీల్దార్ ఫరూక్, ఎంపీడీఓ శశికళ తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జాన్సన్ నాయక్



జన్నారం మండల ప్రతినిధి నవంబర్22(తెలంగాణ పత్రిక)

జన్నారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ జంగం రవి తండ్రి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ శనివారం జన్నారం లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మనోధైర్యం కల్పించారు. అనంతరం మహమ్మదాబాద్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రాంటెంకి శంకర్ కుమారుడు సిద్ధార్థ్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మనోధైర్యం కల్పించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## దేశాయిపల్లి బ్రిడ్జి పై గుంతలు గుంతలలో తేలిన స్టీల్ రాడ్లు

బోయినిపల్లి, నవంబర్ 22, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం దేశాయిపల్లి కెనాల్ బ్రిడ్జి పై రోడ్డు కోదురుపాక నుండి బోయినిపల్లి మీదుగా గంగాధర, వరకు కలిసి ఉన్న ప్రధాన రహదారి ఈ దేశాయిపల్లి బ్రిడ్జి పై రోడ్డు గుంతలు పడి మధ్యలో ఇనుప సలాకలు, బయటకు కనిపిస్తున్నాయి.వాహనాలు గుంతలు పై వెళ్ళినప్పుడు అ స్టీల్ రాడ్డు లు వాహనాలకు తగిలే అంత ప్రమాద కరంగా మారింది. ఈ దారి గుండా నిత్యం వేల సంఖ్యలో వాహ నాలు రాకపోకలు సాగి స్తుంటాయి. వాహనాలు రోడ్డు పై వెళ్లేటప్పుడు అ రాడ్డు బండి టైర్ కు తగిలితే ప్రాణాలు పోయే అంత ప్రమాదకరం గా మారింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగక ముందే సంబంధిత అధికారులు స్పందించి దారిని మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# విత్తన చట్టం అవగాహన కార్యక్రమం-2025

-నూతన విత్తన చట్టం ముసాయిదాపై లబ్ధిదారుల అభిప్రాయ సేకరణ...

-జిల్లా వ్యవసాయ అధికారి కే. శివప్రసాద్‌లి

సంగారెడ్డి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి......





జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని జాయింట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో నూతన విత్తన చట్టం-2025 ముసాయిదా పై అవగాహన, అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి కే. శివప్రసాద్ మాట్లాడుతూ... భారత ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న నూతన విత్తన చట్టం%-%2025 ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన విత్తనాలు, నర్సరీ మొక్కలు అందుబాటులోకి తేవడం, నకిలీ విత్తనాల నియంత్రణ, విత్తనాల దిగుమతుల సరళీకరణ, అలాగే రైతుల హక్కుల పరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చినట్లు తెలిపారు. విత్తన నాణ్యతపైన నియంత్రణ, వాణిజ్య సరళీకరణ, అలాగే ఉల్లంఘనలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా ఈ చట్టంలో పలు నిబంధనలు చేర్చినట్లు పేర్కొన్నారు. ఈ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించేముందు రైతులు, లబ్ధిదారులు, పరిశ్రమల ప్రతినిధులు వంటి ప్రయోజనకారుల అభిప్రాయాలు సేకరించి, వాటి ఆధారంగా ముసాయిదాలో మార్పులు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపాదిత చట్టంలో పది అధ్యాయాలు, 48 విభాగాలు ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం నోటిఫై చేసిన విత్తన రకాలపైనే నియంత్రణ అధికారాలు ఉంటాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన కేంద్రం బసంతపూర్ (చెరుకు) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ కె. రాహుల్ విశ్వకర్మ, తెలంగాణ మంజీర రైతు సమైక్య టి. పృథ్వీరాజ్, తెలంగాణ రైతు రక్షణ సమితి కే. రాఘవేందర్ రెడ్డి, సీడ్ సర్టిఫికేషన్ విభాగం ఫస్ట్ అండ్ డైరెక్టర్ ఎం. శివప్రసాద్, హార్టికల్చర్ అధికారి టీస్ స్పందన, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం విశిష్టత అనే అంశంపై వ్యాసరచన పోటీలు

హుస్నాబాద్ నవంబర్. తెలంగాణ పత్రిక. 23

హుస్నాబాద్ నియోజకవర్గ J.A.Cసమాజంలో నెలకొని ఉన్న అనేక సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పిస్తూనే సమాజాన్ని ముఖ్యంగా కుటుంబాన్ని యువత జీవితాలను నాశనం చేసే దిశలో డ్రగ్స్ మహమ్మారి వేగంగా వ్యాప్తి చెందుతున్న క్రమంలో డ్రగ్స్ కు దూరంగా ఉండాలని జీవితాలను కాపాడుకోవాలని డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రను హుస్నాబాద్ నియోజకవర్గ ంలోని అనేక గ్రామాలను ఏడు మండలాలను లో నిర్వహించినది. ఆన్లైన్ గేమ్స్ కి దూరంగా ఉండాలని పిలుపునిచ్చినాము. చదువుకోవాలని జ్ఞానాన్ని పెంచుకోవాలని బుద్ధుడు, మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, అంబేద్కర్ మండల్ వంటి మహనీయులు చరిత్రను అధ్యయనం చేయాలని గ్రామాలలో యాత్ర నిర్వహించినాము అదేవిధంగా భారతదేశంలో



ప్రజాస్వామ్యం రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని ప్రజలకు అవగాహన కల్పించే క్రమంలో సదస్సును నిర్వహించినాము అదే క్రమంలో ఈరోజు అనగా 22. 11 .2025 శనివారం రోజున ఏడు మండలాల లో భారత రాజ్యాంగం విశిష్టత అనే అంశంపై వ్యాసరచన పోటీలను ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించినాము భారత రాజ్యాంగం వర్ధిల్లాలని జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గము కోరుకుంటూ పరిడవిల్లే విధంగా ఉండాలని సదస్సులను నిర్వహించబోతున్నాము .దీనికి యువత ,మహిళలు, కార్మికులు, రైతాంగం మద్దతు ఇవ్వాలని కోరుకుంటున్నాము. ఈ వ్యాసరచన పోటీలలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో కేజీబీవీ హుస్నాబాద్, అక్కన్నపేట, హుస్నాబాద్ బాలికల మైనారిటీ, ప్రభుత్వ బాలుర, బాలికల, జిల్లెలగడ్డ సాంఘిక సంక్షేమ, హుస్నాబాద్ మోడల్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు , హుస్నాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్,ప్రతినిధులు ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, కోడూరి శ్రీదేవి, ఉపన్యాసకులు అస్మా సహీన్, స్వాతి, అంజలి, వెంకన్న, అశోక్, నిర్మల దేవి, వెంకయ్య,సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల ప్రాథమిక పాఠశాల యందు సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో, బీర్సాముండా 150 వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పార్నంది రామయ్య హాజరై మాట్లాడుతూ.. భారతీయ ఆదివాసి స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు, ఇతడు ముండ గిరిజన జాతికి చెందినవాడు. 19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్ జార?ండ్ ఆటవిక



ప్రాంతంలో బ్రిటిష్ కాలంలో గిరిజన మిలీనేరియన్ ఉద్యమానికి సారాధ్యం వహించాడు. 22 ఏళ్ళ వయసులో 1897లోనే బ్రిటిషర్లపై యుద్ధం ప్రకటించారు. తద్వారా భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచి పోయాడు. ఇతని గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు మోకాళ్ళ వెంకన్న, ఉపాధ్యాయులు గుండగాని కృష్ణమూర్తి, పోచలయ్య, అరుణశ్రీ, జయ శ్రీ, విజయ, పద్మ ,యమున, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలకి కోటి చీరల పంపిణీ చేసిన డీఆర్డీఓ,పీడీ కిషన్

భీమారం, నవంబర్ 22, తెలంగాణ పత్రిక:

భీమారం మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం రోజున డీఆర్డీఓ,పీడీ కిషన్ కోటి మంది కోటి చీరల పంపిణి కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ... భీమారం మండలం లోని ప్రతి ఒక మహిళా గ్రూప్ సభ్యులకు చీరలను పంపిణీ చేస్తాము, అర్హులైన ప్రతి మహిళ కు చీరలను ఐకేపీ అధికారులు గ్రామాలలో పంపిణీ చేస్తారు. తెలంగాణ లో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారిణి సురేఖ , ఎంపీడీఓ మధుసూదన్, డిప్యూటీ తహసిల్దార్ అంజమ్మ , ఐకేపీ ఏపీఎం గడ్డం శ్రీనివాస్ , సీసీ లు ధర్మయ్య , రాజ్యలక్ష్మీ, గ్రామ సంఘాల వివోఏ లు , మహిళలు ,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్ కార్యాలయం ముట్టడి విరమణ

వాంకిడి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక):-

కుమ్రం భీం జిల్లాలోని వాంకిడి మండల తహశీల్దార్ కార్యాలయాన్ని శనివారం ముట్టడించాలనే నిర్ణయాన్ని విరమిస్తున్నామని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు కోవ విజయ్ కుమార్ తెలిపారు. ఆదివాసి రైతుల భూములను స్థానిక రెవెన్యూ అధికారులు అనవసరంగా దాఖా తొలగించి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరపడంతో నిరసనగా ముట్టడి కార్యక్రమాన్ని ప్రకటించినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో తుడుందెబ్బ నాయకులు, భూ బాధితులతో కలిసి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి సంబంధిత భూసంబంధిత పత్రాలను




సమర్పించినట్లు తెలిపారు. తరతరాలుగా సాగుచేసుకుంటూ వచ్చిన ఆదివాసి రైతుల భూములను స్వాధీనం చేసుకోవడం అన్యాయమని తమ వాదనను అధికారులు సమక్షంలో వెల్లడించినట్లు చెప్పారు. దీనిపై స్పందించిన ఆర్డీవో, మండల రెవెన్యూ అధికారులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని కోవ విజయ్ కుమార్ వెల్లడించారు. వారి హామీ నేపథ్యంలో నేటి ముట్టడి కార్యక్రమాన్ని విరమిస్తున్నట్లు ప్రకటించారు. అయితే భవిష్యత్తులో మళ్లీ ఆదివాసి రైతుల భూములపై బెదదలు తెస్తే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అమాయక ఆదివాసులపై అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి పెందోర్ మారుతీ, కొలం సంఘం జిల్లా అధ్యక్షులు ఆత్రం జలపతి రావు, వాంకిడి మండల తుడుందెబ్బ ఉపాధ్యక్షులు మడావి బందు, భూ బాధితులు, స్థానిక గ్రామస్థులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది..ప్రణవ్..

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం.
- రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ.
- గతంలో కంటే మెరుగ్గా ఇందిరమ్మ చీరల పంపిణీ..
- ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కేటీఆర్ కు భయం పట్టుకుంది.
- కౌశిక్ రెడ్డే పెద్ద లంగ,ఎమ్మెల్సీ గా విప్ గా హుజూరాబాద్ అభివృద్ధికి ఏం నిధులు తీసుకొచ్చావో చర్చకు సిద్ధమా?
- సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం,అందుకే సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ.
- మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం హిందుత్వమా?.బండికి సూటి ప్రశ్న వేసిన ప్రణవ్?

హుజురాబాద్ నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక తీర్పు తెలంగాణ పల్లెల్లో మరోసారి రాబోతుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం నాడు హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గతానికంటే భిన్నంగా ఈసారి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం మొదలు పెట్టామని దాంట్లో భాగంగా 18ఏళ్ళు నిండిన ఆడబిడ్డలందరికీ ఇందిరా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరలు పంపిణీ చేస్తున్నామని,వాటిని తీసుకున్న మహిళలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఇలాంటి నాణ్యమైన చీరలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినట్టుగా బడ్జెట్ కి అనుగుణంగా నిధులు ఒక్కో రంగానికి కేటాయిస్తున్నామని దాంట్లో భాగంగానే శుక్రవారం నాడు సన్నవడ్లు పండించిన రైతులకి బోనస్ కోసం 200 కోట్ల నిధులు విడుదల చేశామని ఇది రైతు ప్రభుత్వం అని మరోసారి రుజువైందని అన్నారు.దాంతోపాటు మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్ ధరపై సబ్సిడీ కోసం 60కోట్ల నిధులు,ముస్లిం సోదరుల అభివృద్ధి కోసం 220 కోట్ల నిధులు మంజూరు చేశామని మొత్తంగా 480 కోట్ల నిధులు మంజూరు చేశామని అన్నారు.

**కౌశిక్ రెడ్డే పెద్ద లంగ,అందుకే హుజూరాబాద్ పరువు తీస్తున్నాడు.ఎమ్మెల్సీ గా విప్ గా హుజూరాబాద్ అభివృద్ధికి ఏం చేశావో చర్చకు సిద్ధమా?**





కౌశిక్ రెడ్డి మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని నోటికి వచ్చినట్టు మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.కేసీఆర్ ఇంట్లోకెళ్లి,కౌశిక్ రెడ్డి ఇంట్లోకెళ్లి చెక్కులు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కళ్యాణ లక్ష్మి చెక్కులు పంచే క్రమంలో ప్రోటోకాల్ గురించి నీతులు చెప్పే కౌశిక్ రెడ్డి,సీఎం రేవంత్ రెడ్డి బొమ్మ లేకుండా పంచడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు? సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే ఫోటో పెట్టడానికి కూడా వెనుకడుగు వేస్తున్నాడని అన్నారు.మాట్లాడితే కేసులు పెడుతున్నారని చెప్పే కౌశిక్ రెడ్డి తనపై ఉన్న కేసులు ఏ రకంగా పెట్టారో ఆలోచించుకోవాలని,అధికారులను బెదిరించడం,మీడియా వారిని కొట్టడం,గవర్నర్ ని తిట్టడం,పోలీస్ స్టేషన్ పై బాంబులేస్తా అని బెదిరించడం,ఇసుక వ్యాపారులను బెదిరించడం,క్వారీ వ్యాపారిని బెదిరించడం ఇలాంటి చర్యల వల్ల పోలీసులు చట్టప్రకారంగా కేసులు చేస్తున్నారని అన్నారు.హుజూరాబాద్ ఎమ్మెల్యే అంటే ఛీ కౌశిక్ రెడ్డా మీ ఎమ్మెల్యే అనే స్థాయికి తీసుకువచ్చావని జనం అనుకుంటున్నారని అన్నారు.ఇకనైన ప్రజలకు సేవ చేయాలని కోరారు.

**లొట్టపీసు కేసులో కేటీఆర్ కు ఎందుకంత భయం..**

కేసుల విచారణ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మేకపోతు గంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారని పైకి కేసులంటే భయం లేదు అని చెప్తూనే లోలోపల తెగ హైరానా పడుతున్నారని,ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో ప్రభుత్వ అనుమతి లేకుండా క్యాబినెట్ నిర్ణయం లేకుండా సొంతంగా 50 కోట్ల పైచిలుకు ధనాన్ని పంపడం చట్టవిరుద్ధం కాదా అని ప్రశ్నించారు.ఇదే కేసులో కేటీఆర్ విచారణకు హాజరైనప్పుడు లొట్టపీస్ అని అభివర్ణించాడని ఇప్పుడు గవర్నర్ కేసుకు అనుమతిస్తే ఎందుకు భయపడుతున్నారని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు స్కీముల పేరిట అతిపెద్ద స్కాములు చేశారని వాటి స్కాములు ఒక్కొక్కటిగా బయటపడుతుంటే ఇప్పుడు భయపడుతున్నారని అన్నారు.

**బండి,ఈటెల అభివృద్ధికి సహకరించండి..ప్రణవ్..**

బీజేపీ నాయకులు బండి సంజయ్,ఈటెల రాజేందర్ ఒకరినొకరు మాట్లాడుకోవడం కాదని హుజూరాబాద్ అభివృద్ధికి సహకరించాలని ప్రణవ్ కోరారు.రైతుల విషయంలో బీజేపీ మొసలి కన్నీరు కారుస్తున్నారని చిత్తశుద్ధి ఉన్న పార్టీగా బోనస్ ఇచ్చామని అన్నారు.ఇద్దరు ఎంపీలుగా ఉండి హుజూరాబాద్ అభివృద్ధికి ఏం చేశారో తెలుపాలని,మతం పేరు చెప్పి రాజకీయాలు చేయడం కాదని దేవుడంటే అందరికి భక్తి అని అన్నారు.బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వర్గం,సుమారు 100 మంది ఎంపీలు మద్దతు పలుకగా ఇక్కడున్న 8 మంది బీజేపీ ఎంపీలు మాత్రం సహకరించట్లేదని అన్నారు.ఇది బీజేపీ పార్టీకి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు.

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం,ప్రజా ఆశీర్వాదం కాంగ్రెస్ వైపు ఉంది..ప్రణవ్..**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూరాబాద్ పల్లెల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు.గ్రామాల్లో ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు,సన్న బియ్యం,రేషన్ కార్డులు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్,9 వేల కోట్ల రైతు భరోసా,ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు,అభివృద్ధి పథకాలు ప్రజా ఆశీర్వాదం పొందాయి అన్నారు.గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకున్న మహిళల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని ఇది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందని అన్నారు.కార్యకర్తలందరూ సమష్టిగా పనిచేసి హుజూరాబాద్ నుండి అధిక సర్పంచ్ స్థానాలు గెలిచేలా కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.

# రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

-బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

సూర్యాపేట బ్యూరో, (తెలంగాణ పత్రిక): నవంబర్ 22

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం స్థానిక ఎన్నికల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బిసి సంఘ సమావేశంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ పాల్గొని అన్నారు బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలకు వెళ్తామని మాట ఇచ్చి నేడు మాట తప్పుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీలు తిరగబడే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు బీసీలకు చిన్న చిన్న పదవిలోనే ఎంత ద్రోహం చేస్తున్నారో ప్రజలందరూ గమనిస్తున్నారు బీసీలను కేవలం



రాజకీయ పార్టీలు ఓటు పరంగానే వాడుకుంటున్నాయి తప్ప బీసీలకు న్యాయంగా దక్కవలసినటువంటి రిజర్వేషన్లు సాధనకు ఏ రాజకీయ పార్టీ కూడా పూర్తిస్థాయిలో మద్దతుగా ఉండకపోవడం తో ఏ రాజకీయ పార్టీకి కూడా బీసీలపై ప్రేమ విశ్వాసం లేదని స్పష్టంగా తెలుస్తుందని ఆయన అన్నారు అగ్రవర్ణాలలో ఎంత మంది పేదలు ఉన్నారో కనీసం లెక్కలు చేయకుండా 10శాతం రిజర్వేషన్ లు కల్పించారే బీసీలు జనాభాలో అత్యధికంగా 60 శాతం జనాభా ఉన్న కూడా రిజర్వేషన్ విషయంలో మాత్రం బీసీలను అణచివేస్తూనే ఉన్నారు కాబట్టి ప్రభుత్వంపై తిరగబడే సమయం ఆసన్నమైంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించకుండా ఎన్నికలు నిర్వహిస్తే మాత్రం తెలంగాణ రాష్ట్రం లో బీసీలు చేసే పోరాటానికి పూర్తి బాధ్యత ప్రభుత్వమే వహించాల్సి వస్తుంది అని ఆయన హెచ్చరించారు ఇకనైనా మోసపూరిత హామీలు మానేసి బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి లేకపోతే తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క ఎమ్మెల్యే ని కూడా రోడ్లపై తిరగనివ్వమని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పగిడి జీడయ్య యాదవ్,పోలగాని వెంకటేష్ గౌడ్,జక్క నాగేశ్వరరావు,ఎర్రబెల్లి గంగాధర్, నరసింహ,శంకర్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాల కోసం స్వియరక్షన జాగ్రత్తలు తప్పనిసరి

-ప్రజల భద్రతకై పోలీసు తపన
-ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరాలి
-క్రాసింగ్ ల వద్ద రోడ్డు దాటడంలో స్థానిక ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
-సూర్యాపేట జిల్లా నరసింహ ఎస్పీ

రేపటి జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక నవంబర్ 22

రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుంది, దీనిలో భాగంగా రాత్రింబవళ్లు పెట్రోలింగ్ నిర్వహిస్తూ పటిష్టంగా తనిఖీలు నిర్వహిస్తుంది, రోడ్డు ప్రమాద స్థలాలను పరిశీలిస్తూ నివారణ చర్యలు తీసుకోవడం, గ్రామీణ రోడ్డు భద్రత కమిటీల ఏర్పాటు చేయడం లాంటి చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారి 65 కొత్త వ్యవసాయ మార్కెట్ రోడ్





జంక్షన్ ను పరిశీలించారు. వాహనాల యొక్క వేగం, ప్రజల రాకపోకలు, రోడ్డు క్రాసింగ్, ఇంజనీరింగ్ లోపాలు, లైటింగ్ ఏర్పాట్లు, బారికేడ్ ల ఏర్పాటు మొదలగు అంశాలను పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా పోలీస్ నిరంతరం ప్రజల రక్షణలో కృషి చేస్తుంది, ప్రజాభద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తపనతో ముందుకు వెళ్తున్నామని సూచించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద స్థానిక ప్రజలు ఎక్కువగా ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. రోడ్డు ప్రమాద స్థలాల వద్ద స్థానిక ప్రజలు జాగ్రత్తగా ఉంటూ రోడ్లు దాటాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ రహదారులపై వాహన నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని వేగ నియంత్రణతో వాహనాలు నడపాలని, రోడ్ల వెంట ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేయద్దు అని తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా 43 రోడ్డు ప్రమాద నివారణ కమిటీలను ఏర్పాటు చేశామని, రోడ్డు భద్రత పట్ల ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రయాణ సమయంలో ముందు జాగ్రత్తలే శ్రీరామరక్ష, ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం చేరాలని కోరారు.

# ఘనంగా కర్ణగంటి మంజులక్క జన్మదిన వేడుకలు



హుస్నాబాద్ నవంబర్ . తెలంగాణ పత్రిక.22

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు,మంజులక్క యువసేన సభ్యులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. రాబోయే రోజుల్లో ఉన్నత పదవిలో మంజులక్క ఉండాలని ఆకాంక్షించారు. ఎలాంటి పదవులు లేకపోయినా హుస్నాబాద్ నియోజకవర్గంలో ఆపదలో ఉన్న పేదవారికి ఆపన్న హస్తంగా అండగా ఉంటూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు.. భగవంతుడి ఆశీస్సులతో మంజులక్క రానున్న రోజుల్లో పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో సాంస్కృతిక కార్యక్రమాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 22 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం రస రాగ తరంగిణి నాట్య గురువులు ఉమా మహేశ్వరి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో రంగ పూజ, మూషికవాహన, దశావతరాలు, వినాయక శబ్దం, శంభో మహాదేవ, భావములోన, సూర్యాష్టకం వసంత జతిస్వరం పుష్పాంజలి తందనానా భళా తందనాన నీలమేఘ శరీర మంగళం అంశాలను నిత్య నోవికా పర్ణిక తన్విత సంయుత సాత్విక పూజిత దేవసేన లోహిత శ్రీనిధి అభిజ్ఞ యుక్తి మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు కథక్ నృత్య గురువు అంజుబాబు కూచిపూడి గురువు రమణి సిద్ధి అంబికా దేవి పేరిణి కళాకారులూ రవి తేజ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

# ఎమ్మెల్యే జారే చేతుల మీదగా చీరల పంపిణీ

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 22



ఈరోజు దమ్మపేట లోని ఎంపీడీవో కార్యాలయం నందు ఇందిరా మహిళాశక్తి కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘ సభ్యులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఆడపడుచులకు సారే గా రేవంతన్న కానుక గా ఈనెల 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందించే కార్యక్రమం కొత్తగూడెం జిల్లాలోనే ప్రధమంగా అశ్వరావుపేట నియోజకవర్గనీ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ చేతుల మీదుగా చీరల పంపిణీ జరిగింది ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

# సమయానికి అప్పులు తీర్చలేక వ్యక్తి ఆత్మహత్య

నార్సింగి నవంబర్ 22 తెలంగాణ పత్రిక



మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో చేసిన అప్పులను సమయానికి తీర్చలేక పోయాను అన్న వ్యధ తో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నార్సింగి పట్టణ నివాసి ఎర్గముల మధు (40) తండ్రి కిషన్, కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.మధు కు భార్య,ఇద్దరు కొడుకులు,ఒక కూతురు ఉన్నారు.గత 3 నెలల క్రితం ఇంటి మరమ్మతు, వ్యవసాయ పనుల కోసం తెలిసిన వారి వద్ద అప్పు తీసుకుని అనుకున్న సమయానికి తిరిగి చెల్లించ లేకపోయాడు.ఇదే విషయమై మధు బాధపడుతూ ఉంటే భార్య శ్యామల పిల్లలు సముదాయించారు.ఇదిలా ఉండగా శుక్రవారం మధు భార్య, పిల్లలు వడ్లు కాంటా వేయడానికి వెళ్లగా మధు ఇంటికి వెళ్లి వస్తాను అని వారితో చెప్పి సాయంత్రం 6 గం లకు వెళ్ళాడు. అనంతరం 7 గం ప్రాంతంలో శ్యామల, చిన్న కొడుకు ఇంటికి వెళ్లి చూడగా మధు వంట గది దూలానికి తాడుతో ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు.చుట్టు పక్కల వారి సహాయంతో కిందకి దించి పరిశీలించగా మధు అప్పటికే మృతి చెందాడు. కులస్థుల సహాయంతో మృతదేహాన్ని రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి కి తరలించారు.మృతుని భార్య శ్యామల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



## లబ్ధిదారుకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,22 (తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా నార్సింగి మండలం శేరిపల్లి గ్రామానికి చెందిన కోవూరి గంగలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్లో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు.ఆరోగ్యశ్రీ కింద సీఎం సహాయ నిధికి ఆర్జీ చేసుకోగా మంజూరైన 30,000=00 రు.ల విలువైన సీఎం సహాయ నిధి చెక్కును మెదక్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ సమక్షంలో పార్టీ నాయకులు లబ్దీదారు గంగలక్ష్మికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీరాం భరత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గజవెల్లి లక్ష్మినర్సింలు సందిగారి నర్సింలు గౌడ్ జమాల్పురి అశోక్ నాగులగారి మహేష్ గౌడ్ యూత్ కాంగ్రెస్ నాయకులు సందిగారి బాలకృష్ణ చింతల భాస్కర్ ఉన్నారు.

## కొత్తపల్లిలో రాబోయే ఎన్నికలపై గ్రామస్తులకు అవగాహన సదస్సు

-ఏసిపి శ్రీనివాస్ రావు సీఐ క్రిష్ణ ఆధ్వర్యంలో....



కోటగిరి తెలంగాణ పత్రిక నవంబర్ 22.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రాబోయే స్థానిక ఎన్నికల దృశ్య కొత్తపల్లి అడ్కస్ పల్లి బస్వాపూర్ కల్లూర్ గ్రామాలను బోధన్ ఎసిపి శ్రీనివాసరావు రుద్రూర్ సిఐ క్రిష్ణ సందర్శించి గ్రామస్తులకు ఎన్నికలపై అవగాహన సదస్సును నిర్వహించారు. సందర్శించిన గ్రామాల వివరాలను తెలుసుకున్నాన్నారు. గ్రామంలోని వివిధ పార్టీల నాయకులతో గ్రామస్తులతో పలు విషయాలను చర్చించి ఎన్నికల్లో ఓటు వేసే విధానంపై పలు సూచనలు చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో గ్రామాలలో ఎన్నికలను జరుపుకోవాలని సూచించారు. ఓటర్లు ఓటు వేసే ముందు ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్ రావు రుద్రూర్ సిఐ కృష్ణ కోటగిరి ఎస్సై సునీల్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ మల్కయ్య పోలీస్ సిబ్బంది స్థానిక నాయకులు కోటగిరి సుదర్శన్ పులిచెర్ల అశోక్ రెడ్డి ఎస్. కే. ఖాజా పోలెం రెడ్డి నాగిరెడ్డి సురేష్ సాయిలు నాగరాజు లింగం అర్జున్ సంతోష్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అగ్రికల్చర్ ఏవో అబ్దుల్ మాలిక్ పుట్టినరోజు వేడుకలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 22. (తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టి వెంకటేశ్వర్లు. తదానంతరం శాలువాతో సత్కరించారు. ఆయనతో పాటు మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, నరేష్ లు ఉన్నారు.

## మన బడి మన బాధ్యత సర్కార్ బడిని కాపాడుకుందాం

భీమారం తెలంగాణ పత్రిక నవంబర్ 22



భీమారం గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి సురేందర్ రెడ్డి, బద్ధం వినయ్ రెడ్డి లు ప్రాథమిక పాఠశాలలో మొదలై ఉన్నత చదువులు చదివిన ఉద్యోగాలు రాక ఉపాధి లేక కాండంతరాలు ధాటి గల్ఫ్ దేశాలకు వెళ్లిన కన్నతల్లి లాంటి ఊరును విద్యాబుద్ధులు నేర్పిన స్కూల్ ను మార్వకుండా ప్రభుత్వ పాఠశాల లో కొన్ని సమస్యలు ఉన్నాయని తెలుసుకొని వెంటనే స్పందించి తాము చిన్ననాడు చదువుకున్న ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు దాదాపు 20.000 రూపాయలను వెచ్చించి అభివృద్ధి లో భాగమయ్యారు భవిష్యత్తులో కూడా ప్రభుత్వ పాఠశాల కొరకు విద్యార్థుల అవసరలకొరకు సేవలు అందించడం లో ముందుంటామని వారు అన్నరు భీమారం కాగా పెద్దిరెడ్డి సురేందర్ రెడ్డి బద్ధం వినయ్ రెడ్డి లను పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు భీమారం గ్రామభివృద్ధి కమిటీ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో ఎమ్మెల్యే జారె

-మహిళల గౌరవం - అభివృద్ధి లక్ష్యంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం

-అన్నపురెడ్డి పల్లి రైతు వేదికలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

అశ్వరావుపేట ఆర్ సి, నవంబర్ 22, తెలంగాణ పత్రిక.





దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో రాష్ట్ర ప్రభుత్వ ఇందిర మహిళా శక్తి కార్యక్రమం లో భాగంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. దమ్మపేట ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు స్వయంగా చీరలను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, “మహిళల ఆర్థిక స్థితి బలోపేతం కావాలి, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలి అనేదే కాంగ్రెస్ ప్రభుత్వ అసలు ఉద్దేశ్యం. మహిళల గౌరవాన్ని ప్రతిబింబించే భావంతోనే ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాం” అని పేర్కొన్నారు. తదనంతరం అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో కలిసి మహిళలకు చీరలను అందజేశారు. గ్రామీణ మహిళల ఆర్థిక పురోగతికి ప్రభుత్వం అందిస్తున్న సహాయ కార్యక్రమాలను ఆయన వివరంగా వివరించారు.

# కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలు

-సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

-మరిపెడలో 28,29 తేదీల్లో జిల్లా మహాసభ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 22. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):




మహబూబాబాద్ జిల్లా, కార్మిక హక్కుల పరిరక్షణ, కనీస వేతనాల సాధనే లక్ష్యంగా సీఐటీయూ ఆధ్వర్యంలో, రాజీలేని పోరాటాలు నిర్వహించినట్టు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. శనివారం గూడూరు మండల కేంద్రంలో ఎండి మొయినుద్దీన్, పగిడిపాల తిరుపతమ్మ అధ్యక్ష వర్గంగా, సీఐటీయూ గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల ఉమ్మడి జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆయన పాల్గొని ఎండి. మొహీనుద్దీన్ ప్రసంగించారు. కార్మికుల యొక్క సమస్యలు పరిష్కరించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మికులు త్యాగాలు చేసి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 గంటల విధానాన్ని తెచ్చి కార్మికులను బానిసలుగా మార్చేందుకు కుట్రలో భాగంగానే నూతన లేబర్ పాలసీ ప్రకటించిందని విమర్శించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా తెచ్చి, కార్మిక హక్కులను హరించి వేయుటకు నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు. కార్మికులకు సమ్మె చేసే హక్కు లేకుండా చేయటం, కార్మికులను బానిసల్లాగా మార్చి, పెట్టుబడిదారులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందని తెలిపారు. లేబర్ కోడ్ ల అమలు కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దుకై, కనీస వేతనాల సాధనకై కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనునిత్యం కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఐటీయూ జిల్లా 4వ మహా సభలు ఈనెల నవంబర్ 28, 29 తేదీల్లో మరిపెడలో జరుగనున్నాయని తెలిపారు. మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**సీఐటీయూ మండల కమిటీల ఎన్నిక**

అనంతరం 17 మందితో సీఐటీయూ గూడూరు మండల కమిటీని, 15 మందితో కొత్తగూడ, గంగారం మండలాల ఉమ్మడి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గూడూరు మండల కన్వీనర్ గా నానబాల పురుషోత్తం, కొత్తగూడ, గంగారం మండలాల ఉమ్మడి కన్వీనర్ గా పగడిపాల తిరుపతమ్మ లను సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ ప్రకటించారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా కోశాధికారి సమ్మెట రాజమౌళి, జిల్లా సహాయ కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం, జిల్లా నాయకులు ఎండీ. మొయినుద్దీన్, శ్రీశైలం, వెంకటయ్య, సమ్మయ్య, మంగమ్మ, మంజుల, రమణ, కవిత, రేణుక, స్వరూప, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుంది ఎమ్మెల్యే జారె

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 22



దమ్మపేట మండలం మొండివర్రె కాలనీ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు పూర్తి కాబడిన ఇండ్లు పునాది దశలో ఉన్న ఇండ్లను పరిశీలించి పునాది దశలో ఉన్న ఇండ్ల నిర్మాణానికి త్వరలోనే పరిష్కారం చూపించనున్నట్లు పేర్కొన్నారు అనంతరం శ్రీరామపురం లింగాలపల్లి జమేదార్ బంజర మందలపల్లి గ్రామపంచాయతీల పరిధిలో పలు గ్రామాలలో ఇటీవల 47 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుందని తెలియజేశారు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళలా భావించి ప్రతి గ్రామాన్ని రాబోయే మూడు సంవత్సరాలలో ఏ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దటమే తన కర్తవ్యం అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి మహిళా అధ్యక్షురాలు మచ్చల పార్వతి ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రభుత్వ అధికారులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం స్థానిక ఎన్నికల్లో ఎస్సీలకు అన్యాయం చేసింది

-కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం

-షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు,,బొమ్మెర శ్రీనివాస్

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఎస్సీ కులాల జనాభా దామాషా ఆధారంగా స్థానిక రిజర్వేషన్ అమలు చేయాలని అన్నారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ కొత్తగూడెం సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల కార్యాలయం నుండి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు.కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించాలని తలపెట్టినందున ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో 2018 న నూతన పంచాయతీ రాజ్ చట్టం ద్వారా ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు స్థానిక రిజర్వేషన్ అమలు చేయకుండా తీరని అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిసరించి ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు న్యాయం చేయాలని కోరారు.,తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు జనాభా దామాషా ఆధారంగా ఎస్సీ కులాలకు ప్రతి మండలంలో ఎంపీటీసీలు,జడ్పిటిసిలు, జనాభా దామాషా ఆధారంగా ఎస్సీ కులాలకు స్థానిక ప్రాతినిధ్యం ఉండేదని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఏజెన్సీ ప్రాంతం పేరుతో స్థానిక ఎస్సీలకు స్థానిక ఎన్నికల్లో జనరల్ లో కలిపి బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షలాదిమంది ఎస్సీ కులాల తరఫున ప్రాతినిధ్యం లేకుండా అన్యాయం చేసి అవమానించిందని విమర్శించారు.ఈ సమావేశంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ గోద రమేష్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సిలుములు గోపి కిరణ్,మ్యాచెస్, ప్రవీణ్ కుమార్,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ మహిళా శక్తి చీరలు పంపిణీ

-కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పల సాంబశివరెడ్డి

హుజురాబాద్ నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)




మహిళా సోదరీమణులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పల సాంబశివరెడ్డి అన్నారు శనివారం రోజున జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను మహిళా సోదరీమణులకు మడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అందజేశారు ఈ సందర్భంగా చీరలు తీసుకున్న మహిళా సోదరీమణులు ఇంత మంచి చీరలు అందజేసిన తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి అంజిరెడ్డి, ఇందిరా క్రాంతి పథకం సిఏలు బోనగాని ప్రియాంక, పరమేశ్వరి, మడిపల్లి గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రామిడి సూర్యతేజారెడ్డి, మహిళా సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనవాసాలలో వైన్స్ వద్దని దోమకొండ మహిళల తీవ్ర ఆగ్రహం

**-డబ్బులు తీసుకుని మద్యం వ్యాపారులకు అనుకూలంగా అధికారులు**

**-వైన్స్ రద్దు చేసే వరకు ఊరుకునేది లేదు**

కామారెడ్డి, నవంబర్ 22, ( తెలంగాణ పత్రిక్క ప్రతినిధి)

పాత తాలూకా కేంద్రమైన కామారెడ్డి జిల్లా దోమకొండలో జనావాసాల మధ్య వైన్స్ దుకాణం నెలకొల్పవద్దని మహిళలు పట్టణ ప్రజలు అన్ని వర్గాల ప్రజలు కోరుతున్న ప్రభుత్వ అధికారులు మద్యం వ్యాపారుల వద్ద డబ్బులు తీసుకొని వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దోమకొండ కు కేటాయించిన వైన్స్ దుకాణాలను జనావాసాల నుండి దూరంగా నెలకొల్పే వరకు ఊరుకునేది లేదని పోరాటం చేస్తామని దోమకొండ మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజలు హెచ్చరిస్తున్నారు. గత వారం రోజులుగా దోమకొండ యువత మహిళలు పట్టణ ప్రజలు జనావాసాల మధ్య వైన్స్ వద్దని కోరుతున్న ఎక్సైజ్ అధికారులు ఇతర శాఖల అధికారులు మద్యం వ్యాపారుల వద్ద డబ్బులు తీసుకొని ప్రజలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని





దోమకొండ మహిళలు యువత ఆరోపించారు. ఎక్సైజ్ సీఐ దోమకొండ పోలీస్ గ్రామపంచాయతీ రెవెన్యూ అధికారులకు జనావాసాల మధ్య వైన్స్ ఏర్పాటు చేయవద్దని వినతి పత్రాలు సమర్పిస్తున్నారు. కామారెడ్డి ప్రజావాణిలో కూడా దోమకొండలో జనావాసాల మధ్య వయసు దుకాణాలకు వద్దని వినతి పత్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డికి కూడా జనావాసాల మధ్య వైన్స్ వద్దని విన్నవించారు. ఎక్సైజ్ అధికారులు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజాభిస్తానికి వ్యతిరేకంగా వైన్స్ దుకాణలు ఏర్పాటు చేయడానికి డబ్బులు మద్యం వ్యాపారులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని దోమకొండ మహిళలు యువత అన్ని వర్గాల ప్రజలు కోరుతున్నారు. జనావాసాల మధ్య కాకుండా పట్టణానికి దూరంగా వైన్స్ ను ఏర్పాటు చేసే వరకు పోరాటం చేస్తామని మహిళలు యువత భీష్మించుకున్నారు. ఎంతవరకైనా పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నారు. రిక్వెస్ట్ బస్టాప్ ఉండడం జనావాసాలలో మహిళలు స్కూల్ పిల్లలు వెళుతున్న మార్గంలో మద్యం దుకాణాలతో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అధికారులు మద్య వ్యాపారుల వద్ద డబ్బులు తీసుకుని ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని దోమకొండ మహిళలు ఆరోపించారు. పట్టణం బయట జనావాసులకు దూరంగా దోమకొండ వైన్స్ ఏర్పాటు చేయాలని ముక్తకంఠంతో మహిళలు యువత ప్రజలు కోరుతున్నారు. వైన్స్ ను రద్దు చేసే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# శ్రమదోపిడీని చట్టబద్ధం చేసే 4 లేబర్ కోడ్స్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలి : సిఐటియు

**-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి. పాండురంగారెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 22 తెలంగాణ పత్రిక

కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా 4 లేబర్ కోడ్స్‌ను అమలు చేయడం అత్యంత దుర్మార్గ చర్యగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, శాండ్విక్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. పాండురంగారెడ్డి తీవ్రంగా విమర్శించారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలోని శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్ అమలుకు వ్యతిరేకంగా శనివారం నిర్వహించిన నిరసన ప్రదర్శనలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ 2019-20లో దేశం



కరోనా విపత్తుతో పోరాడుతున్న సమయంలోనే మోదీ ప్రభుత్వం దొడ్డిదారిన ఈ లేబర్ కోడ్స్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదించుకుందని చెప్పారు. కార్మిక వర్గం ఈ కోడ్స్‌కు వ్యతిరేకంగా అదే కాలంలో మొత్తం 9 దేశవ్యాప్త సమ్మెలు చేసి తమ నిరసనను స్పష్టం చేసిందని గుర్తు చేశారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వీటి అమలకు నోటిఫికేషన్ జారీ చేయడం అత్యంత దుర్మార్గమని ఆయన వ్యాఖ్యానించారు. కొత్త లేబర్ కోడ్స్ పూర్తిగా యాజమాన్యాలు, పెట్టుబడిదారులకే లాభం చేకూర్చే విధంగా ఉండి, కార్మిక వర్గ హక్కులను దోపిడీ చేసేలా రూపొందించబడ్డాయని అన్నారు. కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నందున ఈ నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు ఎం. మనోహర్, ఎ. వీరారావు, సదాశివరెడ్డి, సత్తిబాబు, కమిటీ సభ్యులు మరియు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# దోమకొండ ఐకెపి ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ

కామారెడ్డి ,నవంబర్ 22, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండల మహిళ సమాఖ్య ఐకెపి ఆధ్వర్యంలో శనివారం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఐకెపి ఏపిఎం శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ అంజలి శ్రీనివాస్ మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ " ఇందిరమ్మ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుంది. మహిళల సంక్షేమతో పాటు ఆర్థిక ఉన్నత



కలిగించే కార్యక్రమంలో చేపట్టడం ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తూ రాజకీయాల్లోని మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించడం కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని, తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారే పెట్టి గౌరవించాలన్న తపనతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేయాలన్న నిర్ణయం సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. దోమకొండలో 807సంఘాలు, 8420 సభ్యులకు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఐరన్ నరసయ్య డైరెక్టర్ గోపాల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్స్ సభ్యులు షమ్మీ, ఆడేపు శంకర్ రెడ్డి, సీసీలు శ్రీనివాస్ కృష్ణా రామకృష్ణ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రామంతపూర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

**-కార్పొరేటర్ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 22 తెలంగాణ పత్రిక

రామంతపూర్ డివిజన్‌లో మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ సహాయ సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం చేయడం జరిగింది వీటిలో ముఖ్యంగా ఇంద్రనగర్ కమిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణం - రిపేర్లకు రూ. 35 లక్షలు ఇంద్రనగర్ వి ఎం హెచ్ స్కూల్ లేన్ సీసీ రోడ్ నిర్మాణానికి రూ12.50 లక్షలు ఆర్టీసీ కాలనీ సీసీ రోడ్ల నిర్మాణానికి రూ 35 లక్షలు బాలకృష్ణ నగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్ పనులకు రూ. 55



లక్షలు ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరుపుతూ మల్కాజ్గిరి నియోజకవర్గానికి అదనపు నిధులు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని ప్రతి ప్రాజెక్టును ప్రణాళికాబద్ధంగా కార్పొరేటర్ల తో కలిసి పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ, డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న ఎంపీ కి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి జీఎం సంతోష్ కుమార్ జిహెచ్ఎంసి డీఈ నాగమణి ఏఈ మౌనిక స్థానిక ప్రజలు, బీజేపీ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి

**-ఏ ఐ సి టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు జబ్బర్ నాయక్**

కామారెడ్డి, నవంబర్ 22, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన కార్మిక చట్టాలు కార్మికుల కడుపు కొట్టే విధంగా ఉన్నందున వాటిక రద్దు చేయాలని శనివారంకామారెడ్డి జిల్లా ఏఐసి టి యు కమిటీ ఉపాధ్యక్షులు జబ్బర్ నాయక్ డిమాండ్ చేశారు ఈ మేరకు జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది ప్రభుత్వం విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేస్తామని అన్నారు. సందర్భంగా జబ్బర్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా



ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలను హక్కులను సాధించుకుంటే బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కార్మిక హక్కులను కాలరాస్తూ 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి నిన్నటి నుండి కోడ్స్ ను అమలు చేయాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది కార్మికులకు బిజెపి ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తూ కార్పొరేట్ శక్తులకు యజమానులకు పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలను తిరుగదూడుతూ యావత్ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా తయారు చేసే విధంగా బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసిందన్నారు ఇకనుండి కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేయకుండా అణచివేసే ధోరణి చేస్తుంది కార్మిక హక్కులను కాల రాస్తే కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈసదానందం రమేష్ కార్యక్రమంలో స్వర్ధిలు సదానందం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిష్టంపేట గ్రామం లో ఇందిరమ్మ చీరల పంపిణి ప్రారంభం




చందుర్తి , నవంబర్ 22 ,తెలంగాణ పత్రిక.

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో శనివారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం ప్రారంభం అయ్యింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,దతెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారతకు ప్రాధాన్యం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక పథకం 'ఇందిరమ్మ చీరలు' పంపిణీ కార్యక్రమం. మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ దగ్గర.. ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళు లర్పించిన తర్వాత ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు కోటి మంది మహిళా స్వయం సహాయక సంఘాల (SHG) సభ్యులకు ఉచితంగా నాణ్యమైన చేనేత చీరలు పంపిణీ చేయడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ సెక్రటరీ గొర్రె పర్శరాములు,రుద్రంగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరీం,కిష్టంపేట-బండపల్లి మాజీ ఎంపిటిసి మొకనపల్లి దేవరాజు,మాజీ ఉప సర్పంచ్ కొమురయ్య, నాయకులు అంబిరీ ప్రభాకర్, మ్యాదరి లచ్చయ్య,భైరగోని గోపి,పోతుగంటి రఘుపతి, బాణాల లక్ష్మా రెడ్డి, కోమటి రెడ్డి నాగిరెడ్డి,చిగుర్ల లచ్చయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజీవ్ పార్కులో అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ నవంబర్ 22 తెలంగాణ పత్రిక

మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్కులో జరుగుతున్న అభివృద్ధి పనులను సంబంధిత అధికారులతో కలిసి పర్యటించి గ్రీనరీ ఏర్పాటు పనులను పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు వీలైనంత త్వరలో పార్కుల నిర్మాణాలను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడకుండా నాణ్యమైన నిర్మాణాలను చేపట్టి పదికాలాల పాటు ప్రజలకు



ఉపయోగపడేలా చర్యలు చేసుకున్నామని అన్నారు ఇటీవలే ఈ పార్కులో పాడైనటువంటి జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని చెట్ల చుట్టు కూడా ఉన్నటువంటి కొమ్మలు తొలగించి శుభ్రం చేయడం జరిగిందని పూర్తి పచ్చదనం కళ్ళకు కనువిందుగా ఉండేలా చర్యలు చేపట్టామని పార్కును పూర్తిగా అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అన్ని సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ హార్టికల్చర్ అశోక్, సాయి కుమార్, పూస రమేష్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే జిఎంఆర్



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 22 తెలంగాణ పత్రిక

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన పటాన్చెరు విద్యార్థులను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అభినందించారు. పటాన్చెరు మండలం నందిగామ గ్రామానికి చెందిన వీరారెడ్డి కుమారుడు పట్లోళ్ల ఆర్యన్ రెడ్డి, తీర్థ అనే విద్యార్థులు ఇటీవల వికారాబాద్ లో జరిగిన అండర్ 14 రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ సెలక్షన్స్ లో పాల్గొని ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శనివారం సాయంత్రం పటాన్చెరు శాసన సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు సిఐ వినాయక్ రెడ్డి, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజం



# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

-మెదక్ జిల్లా లో మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు

-కార్మిక, గనుల శాఖ మంత్రి , మెదక్ ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి




నర్సాపూర్ ప్రతినిధి. నవంబర్ 22తెలంగాణ దినపత్రిక

నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రంలో సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ నందు శనివారం పండుగ వాతావరణం లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో కార్మిక గనులల శాఖ,మెదక్ ఇన్చార్జి మాత్యులు వివేక్ వెంకటస్వామి, నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లాలో 1,27,000 కుటుంబాలకు ఉచిత కరెంటు ఇచ్చామని లక్ష 26 వేల కుటుంబాలకు 500 గ్యాస్ కనెక్షన్ అందించామని , 900 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టామని దానికి 57 వేల కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ అయినట్లు చెప్పారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా 100 కోట్ల రూపాయల సబ్సిడీని మహిళల ప్రయాణం ద్వారా ఆర్టీసీ కి అందించామన్నారు. 21 కోట్ల వడ్డీలేని రుణాల అందించామని,రాష్ట్రంలో సమర్థవంతంగా 6 గ్యారంటీ అమలైతున్నాయని తెలిపారు. ఒకప్పుడు మహిళలు బ్యాంకులకు వెళ్లాలన్న ఇబ్బంది పడే వారిని, కానీ ఇప్పుడు మహిళా సంఘాలు పెద్ద ఎత్తున ఏర్పాటై ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు మంజూరు చేస్తుండడంతో ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. మహిళలు వివిధ వృత్తులు, వ్యాపారాలకు సంబంధించి ప్రావీణ్యం పొందేలా మెదక్ త్వరలోనే మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుచేస్తున్లు పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వారికి ఉచిత బస్సు ప్రయాణ అమలులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళుతున్నట్లు చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహిళా సంఘాల సభ్యులందరూ వివిధ సమావేశాలు నిర్వహించుకున్న సందర్భాల్లో ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న చీరలను ధరించాలని సూచించారు. మహిళా సంఘాల సభ్యులకే కాక తెల్ల రేషన్ కార్డు కలిగి, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు కూడా ఈ చీరలను అందజేయడం జరుగుతుందన్నారు. నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చెక్కుల కోసం కోసం చాలామంది మహిళలు ఎదురు చూస్తున్నారని, ప్రతినెల మంత్రిగారు నియోజకవర్గంలో వచ్చి ఇస్తే ఇంకా సంతోషంగా ఉంటుందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం వర్షానికి నానిపోయి నల్లగా మారిందని నల్లగా మారిన ధాన్యాన్ని కొని డబ్బులు రైతుల ఖాతాలో వెయ్యాలన్నారు. సన్నాళ్లకు బోనస్ ఇవ్వాలని, కొంతమంది రైస్ మిల్లర్లు దొడ్డి ధాన్యం కొంటలేరని, పంట నష్టం జరిగిన చోట ఎకరానికి 25 వేల రూపాయలు ఇవ్వాలని, నర్సాపూర్ నియోజకవర్గానికి సాగు జలాల కోసం సింగూరు నీరు అందించాలని, గ్రామాల్లో తండాల్లో ఇటీవల కృష్ణ వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని వాటిని మరమ్మతులు చేయించాలని మనం మంత్రి విన్నవించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తుండడంతో ఆయా గ్రూపులకు బ్యాంకుల ద్వారా లక్షల వరకు కూడా వడ్డీ లేని రుణాలు అందిస్తుండడం గర్వకారణం అన్నారు. ఈ రుణాలతో ఆయా సంఘాల సభ్యులు వివిధ వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగడం సంతోషకరమన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ బాధ్యతలు మహిళా సంఘాలకు అప్పగించడంతో అక్కడ కూడా వారు సంపాదించుకునే అవకాశం కలిగిందన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించే కుటుంబాలకు ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పించడం, గ్యాస్ సబ్సిడీ చెల్లిస్తుండడం, ఉచిత బస్సు సౌకర్యం వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడంతో జిల్లాలో వీటి నిర్మాణం వేగవంతం చేసినట్లు చెప్పారు.ఒక్క గుడిసెలేని గ్రామాలే లక్ష్యంగా ప్రభుత్వం పేదలందరికీ పక్కా గృహాలు నిర్మిస్తోందన్నారు. అనంతరం ఎమ్మెల్యే , కలెక్టర్ తో కలసి పలువురు మహిళలకు ఇందిరమ్మ చీరలను, కళ్యాణ లక్ష్మి చెక్కులను, షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి, ఫ్యాక్స్ చేర్మెన్లు, ఆర్డీవో మైపాల్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీనివాసరావు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, తహసిల్దారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




# గౌరవెల్లి ప్రాజెక్ట్ లీగల్ సమస్య క్లియర్ :మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ నవంబర్ . తెలంగాణ పత్రిక.22

జలసౌధ లో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో గౌరవెల్లి ప్రాజెక్ట్ పై సమీక్షా సమావేశం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంత రైతాంగానికి శాశ్వతంగా ఉపయోగపడే గౌరవెల్లి ప్రాజెక్ట్ కి సంబంధించి లీగల్ సమస్యను ఇటీవల సుప్రీం కోర్టు పరిష్కరించింది గౌరవెల్లి ప్రాజెక్ట్ లో నీళ్ళు నింపడానికి,కాలువలు తవ్వడానికి భూసేకరణకు సంబంధించి అవసరమైన నిధులు ఇవ్వడానికి ముఖ్యమంత్రి ,ఉప ముఖ్యమంత్రి ,ఇరిగేషన్ మంత్రి అంగీకరించారు.పనులు వేగవంతం చేయడం తో పాటు లీగల్ సమస్యలు పరిష్కారం అయినప్పటికీ 55 ఎకరాల పునరావాసం కి సంబంధించిన



సమస్య ఉంది వారిని తీసుకొచ్చి ఇరిగేషన్ మంత్రి కి కల్పించడం జరిగింది.వారి సమస్య పరిష్కారం చేయడానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు.గౌరవెల్లి కి సంబంధించిన అన్ని అడ్డంకులు తొలగుతున్నాయి.. వీలైనంత త్వరగా ఈ పనులన్నీ పూర్తి చేస్తూ కాలువలకు సంబంధించి భూసేకరణ లో రైతుల మద్దతు అభ్యర్థిస్తున్న..తద్వారా బండ్ కంప్లీట్ అయింది కాలువలు తీసినట్లయితే గ్రామగ్రామాన గౌరవెల్లి నుండి గోదావరి నీళ్లు వచ్చే అవకాశం ఉంది స్థానికంగా ప్రజలు సహకరించాలని కోరుతున్న ప్రభుత్వం పరంగా అన్ని అంశాలు వెంటవెంటనే పరిష్కారం చేసుకునే దిశలో నా కార్యాచరణ కొనసాగుతుంది. లక్ష ఎకరాలకు పైన ఆయకట్టు ఉన్న ఎత్తైన పీఠభూమి లో ఉన్న గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసే బాధ్యత నాది వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసినప్పటికీ 10 సంవత్సరాలుగా కేసీఆర్ కుర్చీ వేసుకొని కడతామని చెప్పిన ప్రాజెక్ట్ కూడా ఇదే..పూర్తికాకున్న ఎవరిని నిందించకుండా ఇచ్చిన మాట ప్రకారం ఈ ప్రాంత రైతాంగానికి నీళ్ళు ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుంది.

# దొంగ నోట్ల ముఠా సభ్యునిపై పీడి యాక్టు నమోదు

-తరచూ నేరాలకు పాల్పడుతున్న వారికి పీడీ యాక్ట్ తప్పదు

-జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర

కామారెడ్డి , నవంబర్ 22 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని వైన్స్‌లో రెండు నకిలీ ?500 నోట్లు వినియోగించిన ఘటనపై మేకల అఖిల్ చేసిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన జిల్లా పోలీసులు తెలంగాణ, వెస్ట్ బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రల్లో ప్రత్యేక ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 8 మంది నిందితులను గత నెల 11న నాడు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. ప్రధాన నిందితుడు కరెన్సీ కాట్ని ఏ లఖన్ కుమార్ దుబే (33) మధ్యప్రదేశ్ రాష్ట్రం, ఇట్టి నిందితునిపై కామారెడ్డి , కోల్‌కతాలో కూడా కేసులు నమోదు అయినవనీ




ప్రస్తుతం ఇతను నిజామాబాద్ సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నాడనీ జిల్లా కలెక్టర్, కామారెడ్డి జారీ చేసినపిడి యాక్ట్ ఉత్తర్వులను, కామారెడ్డి టౌన్ సీఐ నరహరి, హెడ్ కానిస్టేబుల్ వి.ఎల్. నర్సింలు జైలులో ఉన్న నిందితునికి అధికారికంగా అందజేశారు. ఈ నిందితుడు ఫేక్ కరెన్సీ చలామణి ద్వారా ప్రజల్లో భయం, అనిశ్చితిని సృష్టిస్తూ, సమాజ అశాంతి నెలకొల్పుతున్న నేపథ్యంలో, తిరిగి శాంతి, భద్రతను పునరుద్ధరించాలనే ఉద్దేశ్యంతో పీడీ యాక్ట్‌ను అమలు చేయడం జరిగిందనీ ఈ చట్టం ప్రకారం నిందితుడు ఒక సంవత్సరం వరకు నిర్బంధంలో ఉండే అవకాశం ఉందన్నారు.అమాయక ప్రజలను మోసం చేసి, నేరస్తులు మన దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా అక్రమంగా డబ్బులు సంపాదించేలా తరచూ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవు. సమాజంలో అస్థిరత, భయం సృష్టించే వారిని నిర్బంధించేందుకు పిడి యాక్ట్‌ను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. నేరాలు మానుకుని బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని విజ్ఞప్తి చేశారు. నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడంలో పోలీసు శాఖ ఎలాంటి వెనుకంజ వేయదని స్పష్టం చేశారు.

# గాంధీ బాలవిహార్ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 22 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ సండే మార్కెట్ వద్ద ఉన్న గాంధీ బలవిహార్ పార్క్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ఈరోజు పర్యటించారు. సుమారు 3.50 కోట్ల వ్యయంతో జరుగుతున్న పనులను అన్ని విభాగాల జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి పార్క్‌ను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకురావడమే



లక్ష్యమని కార్పొరేటర్ తెలిపారు. వచ్చే నెలలో మంత్రులు, మేయర్, ఎమ్మెల్యేల సమక్షంలో గాంధీ బాలవిహార్ పార్క్‌ను ప్రారంభించేందుకు సిద్ధం చేస్తున్న నేపథ్యంలో, సంబంధిత విభాగాలు నిర్ణీత సమయానికి పనులు ముగించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఇంజనీరింగ్ డిఈ కృష్ణవేణి, ఎలక్ట్రికల్ ఏఈ లిఖిత, ఎస్.ఎస్. కేశవులు, సిఎం మల్లేష్, శ్రీనివాస్ రాజు, గారెల శ్రీశైలం, బైకాన్ నవీన్ యాదవ్, మాధవ రెడ్డి, కలీమ్, చారి, చాకలి నరసింహ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ హెచ్ ఓ లు ప్రతి గ్రామాన్ని సందర్శించాలి

-సోషల్ మీడియాలో అసత్య ప్రచారంపై నిఘా పెట్టాలి

-స్థానిక ఎన్నికలపై పకడ్బందీ నిఘా ఉంచాలి

కామారెడ్డి , నవంబర్ 22,( తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలోనిపోలీస్ స్టేషన్ల లో ఎస్ హెచ్ ఓలు ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామ సమస్యలపై అవగాహన పెంచుకోవాలని విలేజ్ పోలీస్ ఆఫీసర్లను అప్రమత్తంగా ఉంచి సత్వర సమాచారం సేకరించాలని కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం రాజేష్ చంద్ర సూచించారు. పెండింగ్ లో ఉన్న కేసుల గురించి డిఎస్పి, సిఐ, ఎస్ఐలను అడిగి కేసు ఫైల్స్ ను పరిశీలించారు. ప్రతి కేసులో నాణ్యమైన ధర్యాప్తు చేసి, బాధితులకు అండగా నిలవాలన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారుల నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలనీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రోజూ గ్రామాలను సందర్శించి, రోడ్డు భద్రత, సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ గ్రేవ్ కేసుల్లో ఎస్ ఓ పి ప్రకారం నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరపాలని తద్వారా బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తుతో పాటు విచారణ



త్వరితగతిన పూర్తి చేయాలని, లాంగ్-పెండింగ్ కేసుల చేధనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించాలని ఎస్పి అదికారులకు సూచించారు. చిన్న ఘటనకైనా సమాచారం వచ్చే విధంగా గ్రామస్థులతో బలమైన సంబంధాలు ఏర్పాటు చేసుకొనేలా సిబ్బందికి తరచూ తెలియజేయాలి. రౌడీ షీటర్స్, సస్పెక్ట్ ల కదలిక పై నిఘా ఉంచి, తరుచూ చెక్ చేయాలని అన్నారు. బ్లూకోల్ట్స్ నైట్ పెట్రోలింగ్ సిబ్బంది పాపిలోన్ డివైస్ లను వినియోగిస్తూ అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్స్ సేకరించాలన్నారు. విమెన్ సేఫ్టీ, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి ప్రజలకు నిరంతరం అవగాహన కలిపిస్తూ వారిని చైతన్య పరచలాని అన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మద్యం సేవించి వాహనాలను రాష్‌గా నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు, శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం తగదు అని స్పష్టం చేశారు. డయల్ 100 ద్వారా కాల్ వచ్చిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలవాలని డీజీపీ నిన్న జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పోలీసులు పార్థీ గ్యాంగులను పట్టుకోవడంలో చూపిన చురుకుదనాన్ని ప్రత్యేకంగా అభినందించారని ఎస్పీ తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా, ఫ్రీ - ఫెయిర్ ఎన్నికల నిర్వహణే లక్ష్యం. ప్రతి పోలీస్ అధికారి గ్రామాల పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి. చెడు ప్రవర్తన గల వారిపై బైండోవర్ చర్యలు తీసుకోవాలి. పోలీసులు ప్రజలతో మమేకమై సమాచారం సేకరించి, ఎన్నికల వాతావరణాన్ని భద్రంగా ఉంచాల్సిన అవసరం ఉంది అని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ఐపీఎస్, డీఎస్పీలు శ్రీనివాసరావు, విట్టల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మదూసుధన్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మురళి, పిసిఆర్ ఇన్స్పెక్టర్ నరేష్, సిసియస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
ఆదివారం,
నవంబర్ 23 2025
కరీంనగర్



## కార్యకర్తలకు కష్టమొస్తే కదిలివచ్చిన నాయకత్వం: బాధితులకు భరోసానిచ్చిన భూక్యా జాన్సన్ నాయక్

-కలమడుగులో విషాదంలో ఉన్న కుటుంబాలకు ఆత్మీయ పరామర్శ

-అనారోగ్యంతో ఉన్న మాజీ సర్పంచ్‌కు ధైర్యం చెప్పిన ఖానాపూర్ నియోజకవర్గ బాధ్యులు





తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 22:

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గ్రామంలో రాజకీయాల్లో పదవుల కంటే మానవీయ సంబంధాలే గొప్పవని చాటుతూ, కష్టకాలంలో ఉన్న తమ పార్టీ శ్రేణులకు అండగా నిలిచారు ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ బాధ్యులు భూక్యా జాన్సన్ నాయక్. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గ్రామంలో శనివారం ఆయన పర్యటించి, పలు బాధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించారు.

**తీరని లోటుకు సానుభూతి:**

కలమడుగు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు జక్కుల శ్రీను గారి మాతృమూర్తి ఇటీవల కాలధర్మం చెందారు. అలాగే, గ్రామానికి చెందిన యాదగిరి రాయమల్లు గారు కూడా ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ విషాద వార్తలు తెలుసుకున్న జాన్సన్ నాయక్, స్వయంగా వారి నివాసాలకు వెళ్లారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారి బాధను పంచుకున్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు, వారి కుటుంబాలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు.

**ఆరోగ్యంపై ఆరా – మాజీ సర్పంచ్‌కు పరామర్శ:**

అనంతరం, గుండె సంబంధిత శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కలమడుగు గ్రామ మాజీ సర్పంచ్ జాడి శంకర్ గారి నివాసానికి జాన్సన్ నాయక్ వెళ్లారు. ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని ప్రజాసేవలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనలో జాన్సన్ నాయక్ వెంట బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయకుడు తమ ఇంటికి వచ్చి పరామర్శించడం పట్ల బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలియజేశాయి.

# వేములవాడ లో బీజేపి జిల్లా అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

-భీమన్న ఆలయంలో ప్రత్యేక పూజలు, పండ్ల పంపిణీ





వేములవాడ, నవంబర్,22, తెలంగాణ పత్రిక.

రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి 55వ జన్మదినం సందర్భంగా వేములవాడ పట్టణ బీజేపి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ బీజేపి నాయకులు ముందుగా వేములవాడలోని భీమన్న ఆలయంలో గోపి పేరున ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఆ తర్వాత సిరిసిల్లలోని పార్టీ కార్యాలయంలో రెడ్డబోయిన గోపిని కలిసి, వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లా కాషాయ దళపతి అయిన రెడ్డబోయిన గోపికి రాజన్న, భీమన్న ఆశీస్సులతో మరింత శక్తి చేకూరాలని, పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు దక్కాలని" ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, కట్కం శ్రీనివాస్, మెరుగు లక్ష్మణ్, జవాజి శేఖర్, బచ్చు వంశీ కృష్ణ, గుంటి కనకయ్య, రేగుల శ్రీకాంత్, వాస మల్లేశం, యాదవ్ నరసయ్య తదితర పట్టణ బీజేపి నాయకులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ లో వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా మహా పాదయాత్ర

-పాల్గొన్న కేంద్ర మంత్రికిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్ర రావు





సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 22:

ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న యూనిటీ మార్చ్ ను విజయవంతం చేయాలని మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు భరత్ గౌడ్ అన్నారు.నిజాంఅధీనంలో ఉన్న హైద్రాబాద్ కు స్వాంతంత్రం తెచ్చిన ఘనత వల్లభాయ్ పటేల్ కు ఉందన్నారు.అఖండ్ భారత్ గురించి పటేల్ ఆలోచన చేసే వారన్నారు.. సీతాఫల్ మండి శివాజీ విగ్రహం నుండి చిలకల గూడ విగ్రహం వరకు సుమారు 10000 మంది తో మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు భరత్ గౌడ్ తెలిపారు..ఈ మహా ర్యాలీకి ముఖ్య అతిథులుగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు పాల్గొంటారని భరత్ గౌడ్ తెలియజేశారు. విజన్ 2047 కోసం పనిచేయాలని పిలుపునిస్తూ,ఆత్మ నిర్భర భారత్ కోసం మోడీ అహర్నిశలు శ్రమిస్తూ పని చేస్తున్నారని భరత్ గౌడ్ తెలియజేస్తూ,స్వదేశీ వస్తు వాడకంలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు.. మోడీ కలలుకంటున్న వికసిత భారత్ దేశ ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు.. ఈ సమావేశం మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు భరత్ గౌడ్, సికింద్రాబాద్ బిజెపి మహంకాళి జిల్లా జనరల్ సెక్రెటరీ మేకల సారంగపాణి,కుష్బూ గుప్త,కే.నాగేశ్వర్ రెడ్డి,రాజశేఖర్,శ్యాంసుందర్, సీనియర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

### సింగరేణి సంస్థ సత్తుపల్లి హాస్పిటల్ ను ఏ,గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేయాలని మెయిన్ హాస్పిటల్స్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ తో మాట్లాడిన

-ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్,ఎండి రజాక్



కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 22 (తెలంగాణ పత్రిక )

ఉమ్మడి ఖమ్మం జిల్లా, సింగరేణి సంస్థ సత్తుపల్లి హాస్పిటల్ ను ఏ గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేయాలని కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ శ్రీ కిరణ్ రాజ్ ను కలిసి సత్తుపల్లి ఉత్పత్తి ఉత్పాదకతలో ముందు వరుసలో ఉన్నందున 1100 మంది ఉద్యోగులు, 2500 మంది కాంట్రాక్ట్ కార్మికులు మరియు వారి కుటుంబ సభ్యులు ఓసి ప్రభావిత ప్రాంతాల 12 గ్రామాలు వారికి సంబంధించిన ఆరోగ్య అవసరాలు ఉన్నందున సత్తుపల్లి ఏరియాలో ఉన్న హాస్పిటల్ ను ఏ,గ్రేడ్ గా అప్ గ్రేడ్ చేస్తూ హాస్పిటల్ నందు మౌలికవసతులతో పాటు, ఎక్విప్మెంట్ మరియు మెడికల్ పరికరాలు, డాక్టర్లను మరియు మెడికల్ సిబ్బందిని త్వరతిగతిన ఏర్పాటు చేయాలని ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా సీఎంఓ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది, వారు దీనికి స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది, అలాగే ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారమే విధంగా చూస్తామని రజాక్ తెలియజేశారు.

# ఫుట్‌పాత్ వ్యాపారస్తులకు రుణాలు ఇవ్వాలని డిమాండ్

-తైబజార్ కాంట్రాక్టర్ మున్సిపల్ రేటుకు మించి వసూలు చేస్తున్నారని విమర్శలు

-సిపిఎం పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి. నాగేశ్వరరావు



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 22 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపాలిటీలో ఫుట్‌పాత్ వ్యాపారస్తుల సమస్యలను పరిష్కరించాలని, వారికి ప్రభుత్వ రుణాలు అందుబాటులోకి తేవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శి బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఇస్నాపూర్‌లో ఫుట్‌పాత్ వ్యాపారస్తుల సంఖ్య సుమారు 400 కుటుంబాలు ఉన్నాయని, వారు దశాబ్దాలుగా చిన్నపాటి వ్యాపారాలపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈ వ్యాపారాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వం రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే తైబజార్ కాంట్రాక్టర్ మున్సిపల్ నిర్ణయించిన రేటులకు మించి డబ్బులు వసూలు చేస్తోన్న విషయాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివారం మార్కెట్లో ఒక్కో వ్యాపారస్తు నుంచి 150-200 రూపాయలు వసూలు చేయడం వల్ల వారికి భారీ భారమైందని పేర్కొన్నారు. వ్యాపారస్తులు రోజు మొత్తం పనిచేయాల్సి రావడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని, అందుకోసం మూత్రశాలలు నిర్మించాలని, ఫుట్‌పాత్ వ్యాపారస్తులపై కాంట్రాక్టర్ల దౌర్జన్యాన్ని అరికట్టాలని, వారికి గుర్తింపు కార్డులు, లైసెన్సులు జారీ చేసి మున్సిపాలిటీ రక్షణ కల్పించాలని నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నల్లగండ్ల రాజు, నారాయణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యంతో చదవాలి పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్



ఓదెల నవంబర్ 22(తెలంగాణ పత్రిక)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొలనూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాఠశాల విద్యార్థినీ- విద్యార్థులకు అవగాహన సదస్సు కార్యక్రమం పోత్కపల్లి పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈసందర్భంగా ఎస్సై ది కొండ రమేష్ మాట్లాడుతూ చదువు చెప్పిన గురువులకు కన్న తల్లిదండ్రులకు మనం పుట్టి పెరిగిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని,విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేద నకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండని అమ్మాయిలకు వివాహం చేస్తే దాని బాల్యవివాహం అంటారు. అలాంటి వాటిని ప్రభుత్వం నిషేధించింది ఎక్కడైనా బాలవివాహము జరుగుతున్నట్టుగా తెలిస్తే పోలీస్ లకి తెలపాలి. విద్యార్థులు అవసరం మేరకు మాత్రమే మొబైల్ ఫోన్ ని వాడాలి. విద్యార్థులు క్రమశిక్షణ,మంచి ప్రవర్తన కలిగి ఉండాలి. ఉపాధ్యాయులతో తోటి విద్యార్థులతో క్రమశిక్షణతో మంచిగా ఉండాలి. లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ లక్ష్యాన్ని సాధించే దిశలో మంచి ప్రయత్నం చేయాలి. భవిష్యత్తు ప్రణాళికతో చదువుకోవాలి. విద్యార్థులకు ఉపాధ్యాయులు భవిష్యత్తు బాటలాగా ఉంటారు కాబట్టి ఉపాధ్యాయులు మందలించిన అది విద్యార్థులకు మంచి విద్యను బోధించడానికి అని గుర్తించాలి. ప్రతి విద్యార్థి భవిష్యత్తులో సమాజంలో మంచి పౌరుడిగా ఉండడానికి కృషి చేయాలి. విద్యార్థులు క్రమశిక్షణతో మంచిగా చదువుకోవాలని చదువుతో పాటు సమానంగా క్రీడల్లో పాల్గొనాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్ చేయరాదు హెల్మెట్ ధరించే డ్రైవింగ్ చేయాలి. గంజాయి, మత్తు పదార్థాలకు గుట్కాల మద్యపానియాల అలవాట్లకు దూరంగా ఉండాలి అమ్మాయిలు మహిళలు పట్ల గౌరవం కలిగి ఉండాలి. ఈవ్ టీజింగ్ రాగింగ్ వంటి వాటి జోలికి వెళ్ళకూడదు తల్లిదండ్రులను గురువులను ఉపాధ్యాయులను గౌరవించాలి ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకొని మంచిగా చదువుతూ ముందుకు సాగాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్.ఏసుదాసు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ‘వందేమాతరం’తో మార్మోగిన ఖానాపూర్

– 150 ఏళ్ల పండుగ సందర్భంగా సామూహిక గేయాలాపన

– హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్



తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 22:

ఖానాపూర్ పట్టణ కేంద్రం శనివారం ‘వందేమాతరం’ నినాదాలతో మార్మోగింది. భారత జాతీయ గేయం వందేమాతరం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించిన సామూహిక గేయాలాపనలో విద్యార్థులు, బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ మాట్లాడుతూ, బంకించంద్ర చటర్జీ అందించిన ఈ అద్భుత గీతం స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరిగా నిలిచిందన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ఉత్సవాలు అభినందనీయమన్నారు. పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సంధ్యారాణి, రాష్ట్ర నాయకులు ఆకుల శ్రీనివాస్, జిల్లా నాయకులు నల్ల రవీందర్ రెడ్డి, మాదిరే శ్రీను, మండల అధ్యక్షులు పుప్పాల ఉపేందర్, పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్, నాయకులు జి.కిషన్ రెడ్డి, పడిగేల అశోక్, పోల్సాని అనీల్ రావు, కొండవేణి రమేష్, జెట్టి సురేందర్, దాసరి శ్రీను, రాపెల్లి రవీందర్, ఎనగందుల నారాయణ, బొప్పరపు సత్యవతి, మేకల నరసయ్య, అడిదెల మహేష్, పుప్పాల పవన్, బత్తుల నారాయణ, కాలేరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

-కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి



కోదాడ : నవంబర్ 22 (తెలంగాణ పత్రిక)

జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ డిఎస్పీ శ్రీధర్ రెడ్డి, కోదాడ రూరల్ సిఐ ప్రతాప్ లింగం ఆధ్వర్యంలో కోదాడ రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి కోదాడ మండల కేంద్రం లోని ద్వారకుంట నెమలిపురి గురుకుల బాలుర పాఠశాల మరియు కళాశాలలో ట్రాఫిక్ రూల్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, షీ టీమ్స్ పైన పోలీసు కళాభృందంతో విద్యార్థులకు, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గోపాల్ రెడ్డి మాట్లాడుతూ. జిల్లా ఎస్పీ ఆదేశానుసారం షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై, రోడ్డు ప్రమాదాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ వివరాలు ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వాలని విద్యార్థులు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి. మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ శ్రీరామ్, ఏఎస్సై మల్లయ్య, హెడ్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్ శ్రీనివాసరావు, రామ్ నరసయ్య, కళాబృందం ఇంచార్జి యల్లయ్య,సభ్యులు గోపయ్య, చారి, సత్యం,చారి,కృష్ణ,నాగార్జున, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతన్నలకు సాగునీరందించడమే మా లక్ష్యం ఎమ్మెల్యే



ఓదెల నవంబర్ 22(తెలంగాణ పత్రిక)

ఓదెల మండలం మడక గ్రామంలో 42 ఆర్ కెనాల్ నుండి పోత్కపల్లి పరిసర ప్రాంతాలకు సాగు నీరందించడానికి వెసులుబాటు కల్పిస్తూ పోత్కపల్లి గ్రామ ఊర చెరువులోకి సాగునీరు వెళ్ళడానికి రైతుల సహకారంతో పొలంలో నుండి కాల్వతీసే పనులు రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించిన చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని రైతన్నలకు సాగునీరందించడమే మా లక్ష్యం అని అన్నారు. గత ప్రభుత్వం రైతన్నలకు సాగు నీరందించకుండా ఇబ్బందులకు గురి చేసిందని అదేవిధంగా ఎంతో కష్టంతో ఆరుగాలం పండించిన పంటను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలకు రైతన్నలు వెళ్తే అక్కడ కూడా తరుగు పేరిట వడ్ల కటింగ్ పెట్టీ రైతుల నడ్డి విరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక వడ్ల కటింగ్ లేకుండా చేసి రైతన్నలకు అండగా నిలిచామని గుర్తు చేశారు. కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం అని మన ప్రజా ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. రైతుకు సాగునీరందించే విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. కాలువ తీత పనులకు సహకరిస్తున్న రైతులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల మహేందర్ అంకం రమేష్ తో పాటు వంగ శ్రీనివాస్ యాదవ్ రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ కార్మిక వర్గానికి చీకటి (దినం) రోజు

-బి. మల్లేష్, తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ) జిల్లా ఉపాధ్యక్షులు.

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 22.బోధన్ పట్టణం :

మన దేశంలో కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు మరెన్నో త్యాగాలతో సాధించుకున్న 29 చట్టాల స్థానంలో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ (స్మృతు) లను ఈరోజు నుండి అమలు చేస్తామని ప్రకటించిందని అందుకే ఈరోజు దేశ కార్మిక వర్గానికి బ్లాక్ డే (చీకటి దినం) అని బి.మల్లేష్ మండిపడ్డారు .శనివారం రోజు నిజామాబాద్ జిల్లా మండల్ పాడ్ గ్రామంలో బీడీ కార్మికుల తో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1990 లోనే నూతన పారిశ్రామిక విధానాలను తెచ్చి నప్పటికీ వాటిని అమలు చేయుటకు నాటి పాలకులు సాహసించ లేదని కానీ నేటి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బడా కార్పొరేట్లకు దేశ కార్మికుల శ్రమను మరింత దోచుకొనుటకే ఈ సంస్కరణలు ఉపయోగపడతాయని మండిపడ్డారు. దేశంలో ఒక మహిళ అర్ధరాత్రి ఒంటరిగా వెళ్లగలిగి నప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం అని మహాత్మా



గాంధీ చెప్పారని, కానీ నేడు మనదేశంలో పట్టపగలే మహిళలకు రక్షణ లేని పరిస్థితులలో ఉన్నామని ఇటువంటి పరిస్థితులలో మహిళలతో రాత్రి షిఫ్టులలో పని చేయుటకు చట్టాల సవరణ చేయడం సరికాదన్నారు. కంపెనీలలో పనిచేసే కార్మికులను ఎప్పుడైనా తొలగించే అధికారాన్ని యజమానులకు కట్టబెట్టే చట్టాలు కార్మికులకు పని భద్రత చట్టాలు ఎలా అవుతాయని ప్రశ్నించారు. కార్మికులకు కనీస వేతనాలు సంవత్సరాల తరబడి అమలు చేయడం లేదని కానీ నేడు ఈ చట్టాల సవరణ మూలంగా



కనీస వేతనాలు తప్పనిసరి అని చెప్పడం విడ్డూరమని అందుకే ఇవి కార్మిక వర్గానికి నష్ట కరమని వీటిని వెంటనే ఉపసంహరించుకోవాలని బి మల్లేష్ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జే. సవిత,డి. ప్రమీల, డి. సుగుణ, జే. అర్చన, ఎస్. పోసాని, ఎస్. వసంత, జె.లాస్య, డి.కవిత, పి. లతా, వి. లహరి, జె.మాధవి, బి. అనిత, పి. లక్ష్మి, పీ. కళావతి, ఎల్. పద్మ, జి. కళావతి, వి. స్వాతి, ఎస్. స్వప్న, కె. అనసూయ, జె.లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతకు వరప్రదాయిని అయినచెక్ డ్యామ్ పేల్చివేత ఇసుక మాఫియా దారుణం



ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 22తెలంగాణ పత్రిక

గత బిఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు 23 కోట్లతో 2021 నుండి 2023 వరకు నిర్మాణం పూర్తి చేశారు ఇందులో మొత్తం 25 ప్యానెల్ నిర్మాణం చేశారు ఇప్పుడు ప్రస్తుతానికి మూడు ప్యానల్ పూర్తిగా ధ్వంసం చేసిన ఇసుక మాఫియా గత ప్రభుత్వం రైతులకు నీటి కొరత లేకుండా చూడాలని రైతుల కళ్ళల్లో ఆనందం నింపాలని రైతులు చిరులు పండించి చింత లేకుండా బతకాలని ఉద్దేశంతో 23 కోట్లతో చెక్ డ్యామ్ నిర్మాణం చేసింది ఎప్పటికీ నిండుకుండలా ఉన్న చెక్ డ్యాం తెల్లారే సరికి ఎడారిగా మారిపోయింది అది సూచి అన్నదాతకు కన్నీరు ఆగటం లేదంటే ఇది ఎంతటి దుర్చర్యో అర్థమవుతుంది ఏకంగ చెక్ డ్యాం నీ కూల్చివేసి ప్రభుత్వానికి ఒక సవాలు వేసినట్టు అనిపిస్తుంది మరి దీని వెనుక ఉద్దేశపూర్వకమైన విషయాలు ఏముంటాయి అని అనుకోవచ్చు! దాదాపు చుట్టుపక్కల 7. వేల ఎకరాలకు నీరు అందించే చెక్ డ్యామ్ ఎందుకు కూల్చివేసినట్టు ఇసుక మాఫియా నా ! లేకుంటే వేరే ఏదైనా కారణాలు ఉన్నాయా! తేల్చాల్సి ఉంది ఈ చెక్ డ్యాము ను కూల్చి వేసిన తీరును చూస్తుంటే నాలుగు మండలాల అధికారులను పరుగులు పెట్టించారు ఓదెల కాల్వ శ్రీరాంపూర్ జమ్మికుంట ఇల్లంతకుంట మండలాల అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని. పరిశీలించారు ముఖ్యంగా ఈ సమస్య జెటిలంగానే మారింది ఎందుకంటే నాలుగు మండలాల పరిధిలో కి. వచ్చే విధంగా గురి చూసి పేల్చివేసిన దుండగులు. ఇంత ప్రొఫెషనల్ గా ఈ డ్యామును కూల్చివేశారంటే దీని వెనుక ఎంత బలమైన శక్తి ఉందో తేలాల్సి ఉంది డ్యాము ను కూల్చి నాలుగు మండలాల అధికారులను పరుగులు పెట్టించిన దుండగులు ఎంతటి ప్రొఫెషనల్ కిల్లర్ ఐ ఉంటారు అని అర్థమవుతుంది దీని వెనుక ఎంత బలమైన వ్యక్తులు ఉన్నారో దీన్నిబట్టి అర్థమవుతుంది దీనిపై చర్యలు తీసుకుంటారా దుండగులను పట్టుకొని శిక్షిస్తారా అనేది ప్రశ్నార్థకమే ఎందుకంటే నాలుగు మండలాల అధికారులు ఎవరికి వారే యమునా తీరం అన్నట్టు వేవరిస్తే మాత్రం ఈ యవ్వారం నీరు కరిచే ప్రమాదం ఉంది.దీంతోటి చుట్టుపక్కల



రైతులకు భారీ ప్రమాదం జరిగే అవకాశం ఉంది ఇప్పుడిప్పుడే రైతన్న పుష్కలమైన నీటి వసతులతో మంచి పంటలు పండిస్తూ ఆనందంగా గడుపుతున్న సమయంలో ఇలాంటి దుర్చర్య జరగడం బాధాకరం అందుకని అధికారులు చర్యలు తీసుకుంటారా మామ అని వదిలి పెడతారా తేరాల్సి ఉంది ఏది ఏమైనా రైతుల పట్ల వరప్రదాయిని అయిన డ్యాము పేల్చివేసి రైతులను కన్నీటి పర్వతం చేసిన ఈ దుర్మార్గులను రైతుల కన్నీటి గోస తప్పకుండా తాకుతదని రైతులు శాపనార్థాలు పెడతా ఉన్నారు పీల్చివేసిన చెక్ డ్యామ్ ను నాలుగు మండలాల అధికారులు పరిశీలిస్తున్నారు ఏ మండల పరిధికి వస్తుందో తెలవక తలలు పట్టుకుంటున్నారు వెంటనే నాలుగు మండలాల సర్వేలను పిలిపించి హద్దులు నిర్ణయించే పనులు నిమగ్నమైన అధికారులు ఆ హద్దులు తేలిన తర్వాతనే దానిపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉందని పలువురు అధికారులు చెబుతున్నారు ఈ దృశ్చర్య కేవలం ఇసుక మాఫియా ద్వారానే జరిగిందని బలమైన వాదనలు వినిపిస్తున్నాయి ఇసుక అక్రమ రవాణా కోసం చెక్ డ్యామ్ పేల్చివేయడం దుర్మార్గమైన చర్యని 23 కోట్లతో ఇటీవల నిర్మించిన డ్యామ్ మూడు ఫ్యానులకు నష్టం వాటిల్లిందని దాదాపు మూడు కోట్ల నష్టం జరిగిందని అధికారులు వెల్లడించారు ఎన్నో తుపానులు విపరీతమైనటువంటి వర్షాలు కురిసి ఎల్ఎండి గేట్లు పూర్తిగా ఎత్తేసి నీటిని కిందికి వెళ్లినప్పుడు కూడా ఇది చెక్కుచెదరని డ్యాముగా ఉందని అంతటి నీటి తాకిడికి తట్టుకున్న డ్యామ్ ఇప్పుడు కేవలం నిలువ ఉన్న నీటితో ఇలా జరగడం ఏమిటో అని ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు.

డ్యాములు నీరంతా వృధాగా దివకు ప్రవహిస్తుందని వాగు నుంచి అక్రమంగా తరలించేందుకే దుండగులు ఈ చర్య పాల్పడి ఉంటారని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు రైతుల ప్రయోజనాల కోసం నిర్మించిన ప్రభుత్వం ఆస్తిని కొందరు స్వార్థం కోసం ధ్వంసం చేయడం పై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

ఇసుక అక్రమార్కుల దుశ్చర్య

-ప్రభుత్వ ఆస్తికి కోట్లాది రూపాయల నష్టం

ఉగ్ర చర్యగా పరిగణించిన అధికారులు



గుంపుల గ్రామం వద్ద నిర్మించిన ఒక కీలకమైన చెక్ డ్యామ్‌ను ఇసుక అక్రమ రవాణా మాఫియా సభ్యులు పేల్చివేయడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది.తమ అక్రమ వ్యాపారానికి అడ్డుగా ఉందన్న ఏకైక కారణంతో, సుమారు రూ,23 కోట్లకు పైగా ప్రభుత్వ వ్యయంతో,మానేరు వాగుపై నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును లక్ష్యంగా చేసుకుని ఈ దారుణానికి ఒడిగట్టారు.ఈ అమానుష ఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది. చెక్ డ్యామ్ వద్ద నీరు నిల్వ ఉండడం వల్ల,వాగు నుంచి ఇసుక అక్రమ తవ్వకం మరియు రవాణాకు ఆటంకం ఏర్పడుతోందని భావించిన ఇసుక మాఫియా,ఏకంగా బాంబులను ఉపయోగించి ఈ నిర్మాణాన్ని పేల్చివేశారు. ఈ పెను దాడిలో డ్యామ్‌కు చెందిన మూడు కీలక ప్యానెల్స్ పూర్తిగా ధ్వంసమయ్యాయి. నీటిపారుదల శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం,ధ్వంసమైన ఈ మూడు ప్యానెల్స్ విలువ సుమారు రూ.3 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేశారు. ప్రజాధనంతో రైతులకు సాగు నీటి ప్రయోజనం కోసం నిర్మించిన ఒక ముఖ్యమైన ప్రాజెక్టును వ్యక్తిగత లాభాల కోసం ఇలా పేల్చివేయడం ప్రభుత్వ ఆస్తులపై జరిగిన ఉగ్ర చర్యగానే భావించాలని స్థానిక ప్రజలు,అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దాడికి గురైన ఈ చెక్ డ్యామ్ నిర్మాణ పనులు ఇటీవలే దాదాపుగా పూర్తయ్యాయి.అధికారులు ప్రాజెక్టును ప్రారంభోత్సవం చేయడానికి ఏర్పాట్లు చేస్తున్న తరుణంలోనే ఇసుక అక్రమార్కులు ఈ దారుణానికి పాల్పడ్డారు.ఈ ఘటన ఇసుక మాఫియా యొక్క తెగింపు మరియు చట్ట వ్యతిరేక కార్యకలాపాల తీవ్రతను తెలియజేస్తోంది. సమాచారం అందిన వెంటనే, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో పాటు పెద్దపల్లి జిల్లా పోలీసు ఉన్నతాధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు.పేలుడు జరిగిన తీరు,నష్టం అంచనా మరియు ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిని గుర్తించడానికి నిపుణులతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామని,ఎంతటివారున్నా ఉపేక్షించేది లేదని అధికారులు ప్రకటించారు.